PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 193 | విజయవాడ, ఆదివారం 18 ఫిబ్రవరి 2024 | 8+8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 18 February 2024 | Rs



నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్తున్న జిఎస్‌ఎల్‌వి

'జిఎస్‌ఎల్‌వి-ఎఫ్ 14' విజయవంతం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరోమారు సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్‌ఎల్‌వి-ఎఫ్ 14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3 డిఎస్ ఉపగ్రహాన్ని శనివారం విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువ దూరం దీర్ఘ వృత్తాకార కక్ష్యలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూ కేంద్రాల నుంచి నియంత్రించి నిర్ణీత కక్ష్యకు ఇస్రో శాస్త్రవేత్తలు చేర్చారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1,123 నిమిషాలకు ఇన్‌శాట్ 3 డిఎస్ కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. 2,275 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం కనీసం పదేళ్ల పాటు సమాచార సేవలందించనుంది. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయినా ప్రస్తుతం ఇన్‌శాట్ 3 డిఎస్ పేరుతో కొత్త డిజైన్లో శాటిలైట్‌ను రూపొందించి శాస్త్రవేత్తలు విజయం సాధించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్-ఎల్‌వి) సిరీస్‌లో ఇప్పటికీ 15 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. రెండు వేల కిలోలకు పైగా ఉపగ్రహాలను సులువుగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని విఫలమయ్యాయి. ప్రస్తుతం పదోసారి స్వదేశీ పరిజ్ఞానంతో కీలకమైన క్రయోజనిక్ ఇంజనను రూపొందించి 16వ జిఎస్‌ఎల్‌వి ప్రయోగాన్ని విజయవంతం చేశారు. ఈ రాకెట్ తొలి దశలో ఘన ఇంధనం, రెండో దశలో ద్రవ ఇంధనం, మూడో దశలో క్రయోజనిక్ ఇంధనం వాడడం విశేషం. ఈ రాకెట్‌తో ఒకే ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియోట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి చేర్చారు.



అన్మోల్, అస్మిత సంచలనం

- సెమీస్‌లో జపాన్‌పై 3-2తో గెలుపు
- ఫైనల్లో థాయ్‌లాండ్‌తో ఢీ

లోపలి పేజీలో..

మరో స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలి

- బిజెపిని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి
- 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం' సదస్సులో వక్తల పిలుపు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

మరో స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలని, బిజెపిని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం - బిజెపిని, దానికి మద్దతిస్తున్న పార్టీలను ఓడిద్దాం' అనే అంశంపై ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె.విజయకుమార్ అధ్యక్షతన కర్నూలు లలితకళా సమితిలో శనివారం ఈ సదస్సు జరిగింది. సదస్సులో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందన్నారు. రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదని చెప్పారు. ప్రజల పక్షాన ప్రశ్నించే వాళ్లు పార్లమెంట్‌లో లేకుంటే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఎన్నికలలో రైతుల, కార్మికుల, ప్రజల



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ, వేదికపై రాజ్యాంగ విశ్లేషకులు ఫైజల్ ఖాన్, వడ్డే శోభనాద్రీశ్వరరావు, గఫూర్, రామకృష్ణ, చలసాని శ్రీనివాస్ తదితరులు

పక్షాన నిలిచే వారిని ఎన్నుకోవాలని కోరారు. రైతులకు అండగా వామపక్షాలు ఉన్నాయని, రైతులకు అండగా నిలిచే ప్రతి ఒక్కరు కలిస్తే రెండో స్వాతంత్ర పోరాటంలో గెలుస్తామని, న్యాయాన్ని సాధించుకోగలమని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల తరువాత కూడా దేశంలో పేదలు పేదలుగానే ఉన్నారని, కార్మికులకు సరైన వేతనం దక్కడం లేదని, యువతకు ఉద్యోగాలు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా బిజెపి సర్కారు ప్రజలతో ఆడుకుంటోందన్నారు. రాజ్యాంగాన్ని విస్మరించి పాలన సాగిస్తోందని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా ఆయనకు భారతరత్న ఇస్తే ఏమి లాభమని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు, అదానీ, అంబానీలకు మధ్య సమానత్వం ఉందా? అన్నదానికి ప్రధానమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఆలోచన, చర్చ లేకుండా నూతన విద్యా విధానాన్ని తెచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌పరం చేసేందుకు పూనుకున్నారని, అందుకోసం కార్పొరేట్ పన్నును తగ్గిస్తూ చట్టాన్ని సవరించారని చెప్పారు. ఇప్పుడు మళ్లీ రైతులు ఢిల్లీ వద్ద ఆందోళన చేస్తుంటే, వారిపై తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు మిగతా 2లో

అణచివేతకు పాల్పడుతున్న మోడీ సర్కార్ : ప్రశాంత్ భూషణ్

సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ దేశంలో రైతుల, కార్మికుల, మైనార్టీల ఆందోళనలు సాగుతున్నాయని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు మూడు నల్ల చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా రైతులు ఏడాది పాటు ఆందోళన సాగించడంతో ఆ చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హామీలను అమలు చేయాలని రైతులు ఢిల్లీకి వెళ్తుంటే, రోడ్లను బంద్ చేసి అనేక విధాలుగా దాడులకు పాల్పడుతోందన్నారు. ఆందోళన సాగిస్తున్న వారిపై, ప్రతిపక్షాలపై కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా అణచివేత ధోరణులు అవలంభిస్తోందని తెలిపారు.



ఎన్నికల సంఘాన్ని కూడా కేంద్రం తన అధీనంలో ఉంచుకుందని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా ఉండే వాళ్లపై ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా బెదిరింపులకు పాల్పడుతోందని, బిజెపిలో చేరే వారిని వదిలిపెడుతోందని తెలిపారు.



పంజాబ్‌లోని బటిండాలో రైలు రోకో నిర్వహిస్తున్న రైతులు

పంజాబ్‌లో బిజెపి నేతల ఇళ్ల ముట్టడి

- ఐదోరోజూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు
- పెల్లెట్ గన్స్‌తో చూపు కోల్పోయిన పలువురు అన్నదాతలు
- 70 యూట్యూబ్ చానళ్లపై కేంద్రం నిషేధం
- నేడు నాలుగో రౌండ్ చర్చలు
- గుండెపోటుతో రైతు మృతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పంటలకు సి2 ప్లస్ 50 శాతంతో కూడిన కనీస మద్దతు ధర హామీతో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న ఉద్యమం ఐదోరోజూ ఉధృతంగా కొనసాగింది. పంజాబ్‌లో బిజెపి నేతల ఇళ్ల వద్ద రైతులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్, బిజెపి నేతలు సునీల్ జక్కర్, కేవల్ ధిల్లాన్ నేతల ఇళ్ల వద్ద రైతులు శనివారం ఆందోళన నిర్వహించారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వీరు ముగ్గురూ 2020-21లో రైతు పోరాటానికి మద్దతిచ్చారు.

పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభు, ఖానౌరీ తదితర ప్రాంతాల్లో అన్నదాతల ఉద్యమం కొనసాగుతోంది. శంభు సరిహద్దు ప్రాంతానికి శనివారం భారీగా రైతులు చేరుకున్నారు. ఎంఎస్‌పి అమలు చేయాలని, తమ డిమాండ్లను ఆమోదించాలని పెద్దపెట్టున నినదించారు. ఐదు రోజులుగా ఆందోళనల్లో పాల్గొంటున్న రైతు జ్ఞానిసింగ్ (63) గుండెపోటుతో శుక్రవారం మరణించారు. గత కొన్ని రోజులుగా టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్‌తో పోలీసులు విరుచుకుపడుతున్నారు. పెల్లెట్ గన్స్ ప్రయోగంతో పలువురు రైతులు చూపు కోల్పోయారు. చాలామంది రైతులకు శరీరమంతా గాయాలయ్యాయి. ఉగ్రవాదులపై విరుచుకుపడుతున్న తరహాలో తమపై కేంద్రం బలప్రయోగం చేస్తోందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శంభు సరిహద్దు వద్ద ఆదివారం రైతులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఆందోళనలో పాల్గొననున్నారు. రైతు పోరాటం నేపథ్యంలో విధించిన ఆంక్షలు మిగతా 7లో

సచివాలయ వాలంటీర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని, రాజకీయ ప్రయోజనాలకు వారిని పావులుగా ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ వ్యవస్థ నిష్పక్షపాతంగా పని చేయాలని కోరారు. గ్రామ వలంటీర్లకు ఎన్నికల విధుల్లో ప్రధాన బాధ్యతలు అప్పగించరాదని ఎన్నికల కమిషన్ చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి 'మీరే నా భావి లీడర్లు' అని సన్మాస సభలో వ్యాఖ్యానించడం అనుచితమని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. నిజంగా వాలంటీర్లపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు చేశారు. గ్రామ వలంటీర్లతో రాష్ట్ర ప్రభుత్వం నానా చాకిరీ చేయించుకుంటోందని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులతో వారంతా దినదినగండంగా గడుపుతున్నారని తెలిపారు. వారికి నామమాత్రమైన వేతనాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందన్నారు. వాలంటీర్లను సన్మానాల పేరుతో వంచనకు గురిచేయరాదని, రాజకీయ ప్రయోజనానికి వాడుకోకుండా జీతాలు పెంచి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని శ్రీనివాసరావు కోరారు.

కనీస మద్దతు ధరకు కేంద్రం కొర్రీలు

- రూ.17 లక్షల కోట్ల భారమంటూ తప్పుడు ప్రచారం
- వాస్తవ ఖర్చు రూ.50 వేల కోట్లేనంటున్న నిపుణులు
- అన్నదాతకు కేంద్రం బడ్జెటరీ మద్దతు కరువు

లోపలి పేజీలో..

గుల్జార్‌కు జ్ఞానపీఠ్

- రామభద్రాచార్యకు కూడా



న్యూఢిల్లీ : ప్రముఖ ఉర్దూ కవి, సినీ రచయిత గుల్జార్, సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య 58వ జ్ఞానపీఠ్ పురస్కారాలకు ఎంపిక య్యారు. ఈ మేరకు జ్ఞానపీఠ ఎంపిక కమిటీ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. సంస్కృత, ఉర్దూ భాషలలో ప్రముఖ సాహితీవేత్తలకు 2023 సంవత్సరానికి గాను పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించామని, అందులో భాగంగానే రామభద్రాచార్య, గుల్జార్‌లను ఎంపిక చేశామని కమిటీ పేర్కొంది. గోవా రచయిత దామోదర్ మౌజో 2022లో జ్ఞానపీఠ అవార్డు అందుకున్నారు. ప్రముఖ ఉర్దూ కవుల్లో ఒకరైన గుల్జార్ హిందీ సినిమాలకు రచయితగా మంచి పేరు సంపాదించారు. 2002లో సాహిత్య అకాడమీ అవార్డు, 2013లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, 2004లో పద్మభూషణ్ గుల్జార్‌కు లభించాయి. ఐదు జాతీయ చలనచిత్ర అవార్డులు సైతం అందుకున్నారు. జ్ఞానపీఠ్‌కు ఎంపికైన రామభద్రాచార్య చిత్రకూట్‌లోని తులసి పీఠం వ్యవస్థాపకుడు. వంద కంటే ఎక్కువ పుస్తకాలను రచించారు.

గంజాయా..బంగారమా.?

- మీ బిడ్డలకు ఏ భవిష్యత్తు కావాలో తేల్చుకోండి
- అధికారంలోకి వస్తే అందుబాటులో అన్ని బ్రాండ్ల మద్యం
- 'రా... కదలిరా' సభలో చంద్రబాబు



ఇంకొల్లు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి- ఇంకొల్లు, బాపట్ల జిల్లా

వైసిపి పాలనలో రాష్ట్రం గంజాయి మయంగా మారుతోందని తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు విమర్శించారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో శనివారం జరిగిన 'రా... కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ' మీ బిడ్డలకు బంగారు భవిష్యత్తు కావాలా ... గంజాయి భవిష్యత్తు కావాలా? ' అని సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ఆయన ప్రశ్నించారు. బిడ్డలకు ఎటువంటి భవిష్యత్తు కావాలో తల్లితండ్రులు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. మద్యం గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో చీప్‌లిక్కర్ మాత్రమే దొరుకుతోందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. 'అన్ని బ్రాండులను అందుబాటులో ఉంచుతాం. నాణ్యమైన మద్యాన్ని తెస్తాం. ఆర్థికభారం తగ్గిస్తాం' అని చెప్పారు. జగన్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించారు. ప్రజల్లో జగన్ పాలనపై కసి కనిపిస్తోందని, ఆయనను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 52 రోజుల్లో రాష్టంలో టిడిపి, జనసేన సునామీ రానుందని పేర్కొన్నారు. జగన్ ముందు కాళ్లు పట్టుకుంటారని, ఆ తర్వాత కాళ్లు లాగేస్తారని, తన అవసరం కోసం ఏదైనా చేస్తారని అన్నారు. వైసిపి పాలనలో కరెంట్ ఛార్జీలు, ఆర్‌టిసి బస్సు ఛార్జీలు పెరిగాయన్నారు. ప్రజలపై వేసిన అదనపు పన్నుల వల్ల రాష్ట్రంలోని ఒక్కొక్క కుటుంబంపై రూ.7 లక్షల భారం పడిందని వివరించారు. రాష్ట్రంలో బాగుపడింది జగన్ ఒక్కరేనని అన్నారు. అభివృద్ధి పనులతోనే సంక్షేమం సాధ్యమని చెప్పారు. తాను పని చేసేది తెలుగుజాతి కోసమని, ప్రజల కోసమని అన్నారు. వైసిపి వారు చొక్కాలు మడత పెడితే తాము కుర్చీలు మడత పెడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో తమ సభలను అడ్డుకుంటున్నారని, ఆనాడు తాను అడ్డుకొని ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవారా? అని ప్రశ్నించారు. రాజకీయాల మిగతా 7లో



విశాఖలో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రిజర్వ్‌బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటుచేయనున్నారు. దీనిపై రిజర్వ్‌బ్యాంకు నుంచి రాష్ట్రానికి లేఖ అందింది. కార్యాలయం కోసం తమకు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ఒక భవనాన్ని సమకూర్చాలని ఆర్‌బిఐ రాష్ట్ర ఆర్థికశాఖకు విజ్ఞప్తి చేసింది. ఆ నగరంలో ఉన్న భవనాల్లో అనుకూలంగా ఉన్న ఒకదానిని తమకు ఐదేళ్ల కాలానికి లీజు విధానంలో కేటాయించాలని కోరింది. కనీసం 30 నుంచి 35 వేల జదరపు అడుగుల విస్తీర్ణం ఉండి, తాగునీరు, విద్యుత్, రెండు లిఫ్ట్‌లు, పార్కింగ్ వంటి కనీస సౌకర్యాలు ఉన్న భవనాన్ని సమకూర్చాలని ఆర్‌బిఐ కోరింది. ఇదే విషయాన్ని విశాఖ జిల్లా కలెక్టర్‌కు తెలియచేస్తూ ఆర్థికశాఖ లేఖ రాసింది.

తమిళనాడులో ఘోరం

- బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు
- తొమ్మిది మంది మృతి
- పలువురికి గాయాలు
- ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు



చెన్నై : తమిళనాడులో ఘోరం జరిగింది. విరుధునగర్ జిల్లాలోని ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ తీవ్రతతో పేలుడు చోటు చేసుకుంది.. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఫ్యాక్టరీలోని కెమికల్ మిక్సింగ్ రూమ్‌లో ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని పోలీసులు తెలిపారు. వెంబకొట్టయ్ ప్రాంతంలో ఉన్న ఈ ఫ్యాక్టరీలో పేలుడు తీవ్రత అధికంగా ఉన్నదనీ, దీని ధాటికి ఫ్యాక్టరీతో పాటు దగ్గరలోని నాలుగు భవనాలు కూలిపోయాయని స్థానికులు చెప్పారు. ఈ ఫ్యాక్టరీ యజమాని పేరు విజయ్ అని, భారీ పేలుడుతో మంటలు ఎగిసి పడ్డాయని స్థానికులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసులు, ఫైర్ విభాగం ప్రమాద స్థలానికి చేరుకుంది. గాయాల పాలైనవారిని దగ్గరలోని ఆస్పత్రిలో చేర్పించారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారనీ, తీవ్ర గాయాల పాలైన ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు.

తమిళనాడులోని బాణాసంచా ఫ్యాక్టరీల్లో పేలుళ్లు స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గతంలోనూ పలు ఫ్యాక్టరీల్లో ఇలాంటి పేలుళ్లే జరిగి ప్రాణ, ధన నష్టానికి దారి తీశాయి. గతేడాది రాష్ట్రంలోని క్రిష్ణగిరిలో గల ఒక ఫ్యాక్టరీలో పేలుడు జరిగి ఎనిమిది మంది చనిపోయారు. ఫ్యాక్టరీలో పేలుళ్లపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలనీ, ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

కర్నూలులో ర్యాగింగ్‌కు విద్యార్థి బలి


ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు నగర శివారులోని ఎస్‌ఆర్ జూనియర్ కాలేజీలో ర్యాగింగ్‌కు విద్యార్థి బలయ్యాడు. ఈ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న ఉయ్యాలవాడకు చెందిన ఇర్ఫాన్ బాష కళాశాల హాస్టల్‌లోని తన గదిలో శనివారం రాత్రి ఉరివేసుకున్నాడు. తోటి విద్యార్థులు గమనించి కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చి హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఇర్ఫాన్ బాష మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు, తల్లిదండ్రులు హాస్టల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళనకు దిగారు. ర్యాగింగ్ వల్లే ఇర్ఫాన్ బాష ఆత్మహత్య చేసుకున్నాడంటూ, యాజమాన్యం పట్టించుకోకపోవడమే దీనికి కారణమంటూ మెయిన్ రోడ్డులో ధర్నా చేశారు. యాజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యార్థి నిండు జీవితం బలైందని, కాలేజీకి పూర్తి స్థాయిలో అనుమతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇర్ఫాన్ బాష కుటుంబానికి న్యాయం చేయాలని, కాలేజీ గుర్తింపు రద్దు చేసి సీజ్ చేయాలని, విద్యార్థి మృతికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రిన్సిపల్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

విశ్వాస పరీక్షలో కేజ్రీవాల్ సర్కార్ విజయం

62 మంది ఆప్ ఎమ్మెల్యేల్లో 54 మంది హాజరు

న్యూఢిల్లీ : అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో మరోసారి విజయం సాధించింది. ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని సిఎం కేజ్రీవాల్ శుక్రవారం ప్రవేశపెట్టారు. కేజ్రీవాల్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను కోరడం ఇది రెండోసారి. 70 మంది సభ్యుల అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి 62 మంది, బిజెపికి ఎనిమిదిమంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సిఎంతో సహా 54 మంది ఆప్ ఎమ్మెల్యేలు హాజరై తీర్మానానికి మద్దతు తెలిపారు. దీంతో ఈ తీర్మానం ఆమోదం పొందింది. ప్రతిపక్ష బిజెపికి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు సస్పెన్షన్‌లో ఉన్నారు. తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా కేజ్రీవాల్ సభలో మాట్లాడుతూ సభలో లేనివారిలో కొందరు జైలులో, ఇద్దరు అనారోగ్యంగా, మరో ఇద్దరు ప్రయాణంలో ఉన్నారని తెలిపారు. 'ఆపరేషన్ లోటస్' సఫలం కాలేదని మరోసారి నిరూపించటమే తీర్మానం ఉద్దేశమని సిఎం చెప్పారు. 21 మంది ఆప్ ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు అంగీకరించారని, మరికొంతమంది బిజెపితో టచ్‌లో ఉన్నారని తమ పార్టీ ఎమ్మెల్యేలకు చెబుతున్నారని తెలిపారు. రూ.25 కోట్లు చొప్పున ఇస్తామని చెబుతున్నారని, తాము



తీర్మానం అనంతరం సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్

తిరస్కరించామని తమ పార్టీ ఎమ్మెల్యేలు చెప్పారని కేజ్రీవాల్ అన్నారు. తమ పార్టీలో ఏడుగురితోనే సంప్రదించారని, మిగిలిన వారితో మాట్లాడలేదని చెప్పారు. తమ పార్టీ ఎమ్మెల్యేలెవరూ ఫిరాయించడం లేదని, ఆప్‌తోనే స్థిరంగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, ఢిల్లీ అసెంబ్లీని బిజెపి రద్దు చేస్తుందని ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. బిజెపికి అతి పెద్ద సవాల్‌గా ఆప్ ఉండటం వల్లే తమ పార్టీపై అన్ని వైపుల నుంచి దాడి జరుగుతోందని అన్నారు. తనను అరెస్టు చేయాలని బిజెపి భావిస్తోందని చెప్పారు.

షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా బిఎల్‌ఓల సస్పెన్షన్లు తగదు

- విఆర్‌ఓల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్‌లిస్టుల్లో జరుగుతున్న చిన్న చిన్న పొరపాట్లు, ఫిర్యాదులపై షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా కలెక్టర్లు నేరుగా బిఎల్‌ఓలను సస్పెండ్ చేస్తుండటాన్ని రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఖండించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా స్థాయి అధికారులు పునరాలోచించి సస్పెన్షన్‌కు గురైన చిరుద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకంటే ముందుగానే బిఎల్‌ఓ విధులు నిర్వహిస్తున్న వారికి గౌరవభృతికి సంబంధించిన బడ్జెట్‌ను కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పిల్లలకు రక్షణ కవచం పోక్సో చట్టం

- మజ్జి బబిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత అన్నారు. రాష్ట్ర న్యాయాధికార సేవా సంస్థ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్-సిఆర్ఎఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ హోటల్‌లో రెండు రోజులు జరిగే రాష్ట్ర స్థాయి కన్సల్టేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, స్మార్ట్ ఫోన్ల మితిమీరిన వినియోగం ముక్కుపచ్చలారని చిన్నారుల బాల్యాన్ని ఛిద్రం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, ఇంటెలిజెన్స్ ఎస్‌పి శ్రీరామమోహన్, ఎపిఎస్‌ఎల్‌ఎస్‌ఎ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు హెచ్ అమరలింగేశ్వరరావు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్ తంబి, ఎసిపి డాక్టర్ స్రవంతి రాయ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ జి.ప్రమీలారాణి, పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వక్ఫ్ బోర్డుకు అడ్‌హాక్ కమిటీ నియామకం

ప్రజాశక్తి - అమరావతి

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకి రాష్ట్ర హైకోర్టు ముగ్గురితో కూడిన అడ్‌హాక్ కమిటీని నియమించింది. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి మహ్మద్ ఇంతియాజ్, రిటైర్డు ఐఎఎస్ అధికారి పి. ఉషా కుమారి, ఐపిఎస్ అధికారి ఆరిఫ్ హఫీజ్‌లతో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. పరిపాలనా వ్యవహారాల పర్యవేక్షణ చేయాలని ,అయితే విధానపరమైన నిర్ణయాలు తీసుకోడానికి వీల్లేదని చెప్పింది. బోర్డుకు చెందిన ఆస్తుల లీజును 11 నెలలకు మించి పొడిగించకూడదని చెప్పింది. బోర్డు వ్యవహారాలను అవినీతి ఆరోపణలు లేని వారికి అప్పగించాలంటూ సయ్యద్‌సఫీ అహ్మద్ ఖాద్రీ, మీర్ హుస్సేన్ దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన జస్టిస్ ఎస్.జయసూర్య పైవిధంగా తీర్పు చెప్పారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎన్నికను హైకోర్టు గతంలో నిలిపివేసిందని, దీంతో బోర్డు వ్యవహారాల పర్యవేక్షణ ఇబ్బందిగా ఉందనే పిటిషనర్ వాదనను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించింది.

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తోన్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగ విశ్లేషకులు ఫైజల్ ఖాన్ మాట్లాడుతూ అందరితో కలిసి నడుస్తున్నామని మోడీ చెబుతున్నారని, కానీ అందరినీ విడదీస్తున్నారని వివరించారు. ఓటు ద్వారా బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాలని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కో-కన్వీనర్ విజయరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, జై భారత్ పార్టీ అధ్యక్షులు జెడి.లక్ష్మీనారాయణ, ఎస్‌సి, ఎస్‌టి లాయర్స్ ఫోరం అధ్యక్షులు జయరాజ్, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే

చలో విజయవాడ

రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు • బకాయిలు, ఒపిఎస్ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయల ఆందోళన

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేపట్టారు. 12వ పిఆర్‌సి అమలు చేయాలని, డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిపిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే 27న చలో విజయవాడ చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గుంటూరు తాలూకా కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నానుద్దేశించి ఎపి జెఎసి రాష్ట్ర చైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దిగరాకపోతే గత బిఆర్‌టిఎస్ రోడ్డు ఉద్యమాన్ని మరిపించేలా ఫిబ్రవరి 27న ఛలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సానుకూల ధోరణితో ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి రమణ మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సాలూరులో ర్యాలీ నిర్వహించారు. నెల్లూరులోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమానుద్దేశించి రాష్ట్ర జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ కెవి శివారెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులుగా తాము ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని, ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఏలూరులో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడే ధర్నా చేపట్టారు. ఒంగోలు కలెక్టరేట్, రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు ధర్నా చేశారు. ధవళేశ్వరంలో ఇరిగేషన్ ఉద్యోగులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాటన్ బ్యారేజీ ముఖద్వారం వద్ద ధర్నా చేశారు. కాకినాడలో బైకు ర్యాలీ చేపట్టి, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం, కొత్తపేట తహశీల్దార్ కార్యాలయాల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

విశాఖ కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎన్‌జిఒ హోమ్ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. భీమిలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఎన్‌జిఒ హోమ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ధర్నా నిర్వహించారు. అనంతపురంలో ఎన్‌జిఒ హోం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ప్రదర్శన చేశారు. సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిరసన ర్యాలీ చేపట్టి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట, బద్వేలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట, అన్నమయ్య జిల్లా పీలేరు, రైల్వేకోడూరు, లక్కిరెడ్డిపల్లె తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు తెలిపారు.



కాకినాడలో నిరసన తెలుపుతున్న ఎపిఎన్‌జిఒలు

ఎడెక్స్ ఒప్పందం రద్దు చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉన్నత విద్యలో ఆన్‌లైన్ కోర్సులు అందించేందుకు ఎడెక్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రైవేట్ సంస్థల జోక్యం, ఆన్‌లైన్ కోర్సుల విధానం తీసుకురావడం వల్ల ప్రభుత్వ విద్యారంగానికి నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య లక్షకు పడిపోయిందని, నాలుగేళ్ల డిగ్రీ కోర్సు విధానం డ్రాపవట్లను పెంచుతుందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిగ్రీ కళాశాలలు స్థాపించి అధ్యాపకులను నియమించి విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కానీ ఆన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థ ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. టెక్నాలజీ ఎప్పటికీ టీచర్‌కు ప్రత్యామ్నాయం కాదని యునెస్కో నివేదిక వెల్లడించిందని గుర్తుచేశారు. కరోనా సమయంలోనే ఆన్‌లైన్ కోర్సుల వల్ల విద్యార్థికి చదువు దూరమయిందని తెలిపారు. ప్రభుత్వ విద్యను నీరుగార్చి భవిష్యత్తులో పూర్తిగా విద్యను ఆన్‌లైన్ విధానంలో తీసుకొచ్చేందుకే ప్రైవేట్ సంస్థలను ప్రోత్సాహిస్తున్నారని విమర్శించారు. వందల కోట్లు ఖర్చు చేసి బైజూస్‌తో చేసుకున్న ఒప్పందం వల్ల విద్యార్థులకు కొత్తగా ఒరిగిందేమీ లేదని తెలిపారు. ఎడెక్స్ కంపెనీకి కోట్లు కట్టపెట్టేందుకే ఈ ఒప్పందం అని విమర్శించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధికోసమేనని పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ కోర్సుల విధానం ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : ఎస్‌టి కమిషన్ ఛైర్మన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేతో శనివారం ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు చర్చించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనలో తన దృష్టికి వచ్చిన సమస్యలను ప్రధాన కార్యదర్శికి వివరించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఏకలవ్య, గురుకులాల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ అవకాశాలవల్ల తమను తొలగిస్తారేమోనన్న ఆందోళన వారిలో నెలకొందనే విషయంపై చర్చించారు. గురుకులాల్లో పదోన్నతులు, రెగ్యులరైజేషన్ వినతులు, బొర్రా, అరకుల్లో పర్యాటక రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల విజ్ఞాపనలు, బొర్రా పంచాయతీకి టూరిజం శాఖ నుంచి రావాల్సిన వాటా నిధులు రాకపోవడం, ప్రైవేట్ సంస్థల ద్వారా అడ్వెంచర్ పార్కుల ఏర్పాటుతో పర్యావరణానికి స్థానిక గిరిజనులకు వారి హక్కులకు కలుగుతున్ననష్టంపై వరి ఆందోళన, అటవీ హక్కుల అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి.

జగన్ పాలనకు చరమగీతం పాడదాం

- శంఖారావం సభల్లో నారా లోకేష్

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతోందని, త్వరలోనే ఆ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. విశాఖ జిల్లాలోని వేపగుంట, తగరపువలసలో, విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో శనివారం జరిగిన శంఖారావం సభల్లో ఆయన ప్రసంగించారు. జగన్ నవరత్నాల పేరిట నవమోసాలు చేశారని విమర్శించారు. ఎన్నికలకు ముందు అమ్మఒడి పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి లబ్ధి అందుతుందని చెప్పి గెలిచాక మాటమార్చారన్నారు. 45 ఏళ్ల నిండిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని నమ్మించి మోసం చేశారని దుయ్యబట్టారు. బిసిలకు సంక్షేమ పథకాల రద్దుతోపాటు పది శాతం రిజర్వేషన్లను రద్దు చేశారని, 27 వేల మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపాడని విమర్శించారు. సంపూర్ణ మద్యపానం నిషేధిస్తామని నమ్మబలికి అధికారం దక్కించుకున్నాక నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని తెలిపారు. వైసిపి పాలనంతా భూకబ్జాల మయమైందన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులను ఆక్రమించుకుని రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని ఆ పార్టీ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. రౌడీయిజం, దౌర్జన్యాలతో రాష్ట్రం అతలాకుతలమైందని విమర్శించారు. జగన్ పాలనతో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని తెలిపారు. పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని, తాడి గ్రామం తరలింపు, వేపగుంట రైతుల వుడా భూ సమస్య, సబ్బవరం-షీలానగర్ ఆరు లైన్ల రహదారి హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తప్పుడు పద్ధతులకు పాల్పడుతున్న, నిబంధనలను అతిక్రమిస్తున్న అధికారులందరి పేర్లు రెడ్‌బుక్‌లో రాస్తున్నామని, అధికారంలోకి వచ్చిన వెంటనే వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



శంఖారావం సభలో మాట్లాడుతున్న లోకేష్


తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో వికలాంగ ఉపాధ్యాయునికి నోటీసులు అందిస్తున్న పోలీసు

'ఓట్ ఫర్ ఒపిఎస్'పై కొనసాగుతున్న నిర్బంధం

- ఉద్యోగ, ఉపాధ్యాయులకు నోటీసులు

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడలో ఆదివారం జరగబోయే 'ఓట్ ఫర్ ఒపిఎస్' ధర్నాను అడ్డుకోవడానికి ప్రభుత్వం నిర్బంధాన్ని కొనసాగిస్తోంది. ధర్నాకు వెళ్లవద్దంటూ పలు జిల్లాల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు శనివారం పోలీసులు నోటీసులు అందజేశారు. కార్యాలయాలు, ఇళ్లకు వెళ్లి నోటీసులు అందించారు. పలువురిని గృహనిర్బంధం చేశారు. అల్లూరి జిల్లా పాడేరులో ఎపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ఈశ్వరరావును పోలీసులు గృహనిర్బంధం చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నీలకంఠంకు నోటీసు అందజేశారు. డుంబ్రిగుడ పోలీసు స్టేషన్‌కు యుటిఎఫ్ నాయకులను పిలిచి నోటీసులు ఇచ్చారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణకు పాఠశాలకు వెళ్లి పోలీసులు నోటీసు అందించారు. శ్రీకాకుళంలో ఎపిసిపిఎస్ఇఎ జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డి సూరిబాబుకు, కోనసీమ జిల్లా మండపేటలో యుటిఎఫ్ నాయకుల పట్టా రవివర్మ, టి.నారాయణ రావు, జె.రాజశేఖర్, వై.నాగరాజుకు నోటీసులు అందించారు. తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడిలో ఒపిఎస్ సాధన సమితి జిల్లా అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావును, ఎన్‌టిఆర్ జిల్లాలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి.సూర్యనారాయణను ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో యుటిఎఫ్ నాయకులు శివ నాగేశ్వరరావును అరెస్టు చేశారు.

స్కూల్‌గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్రానికి రెండో స్థానం

- ఆరు పతకాలు సాధించిన బాలికలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ అండర్-17 బాలికల వెయిట్ లిఫ్టింగ్‌లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో రెండు బంగారు, మూడు రజత, ఒక కాంస్య పతకాలను సాధించినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి జి భానుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాట్నాలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో 49 కేజీల విభాగంలో రాజమండ్రిలోని రెయిన్‌బో హైస్కూల్‌కు చెందిన హేమశ్రీ, 59 కేజీల విభాగంలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల శ్రీచక్ర జూనియర్ కళాశాల విద్యార్థిని సుస్మిత బంగారు పతకాలు సాధించారని వెల్లడించారు. 45కేజీల విభాగంలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థిని చెందిన రెడ్డి భవాని, 55 కేజీల విభాగంలో రాజమండ్రిలోని రెయిన్‌బో హైస్కూల్ విద్యార్థిని కారంగి తరణి, 76 కేజీల విభాగంలో గుంటూరు జిల్లా నందివెలుగు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని బిట్ర రోచిష్మతి రజత పతకాలు సాధించారని వివరించారు.

81కేజీల విభాగంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూర్ కెజిబివి విద్యార్థిని గుత్తుల మదు చందన కాంస్యపతకం సాధించారని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్, సమగ్ర శిక్ష ఎస్పిడి బి శ్రీనివాసరావు, పాఠశాల విద్య డైరెక్టర్ పి పార్వతి పతకాలు సాధించిన క్రీడాకారులను, టీం కోచ్‌గా వ్యవహరించిన నందివెలుగు జెడ్‌పి హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ కొల్లిపర నాగశిరీషను అభినందించారని తెలిపారు.

బిజెపితో ఒరిగిందేమీ లేదు

- సిపిఐ నేత నారాయణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామంటూ కేంద్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, వాస్తవానికి బిజెపి ప్రభుత్వం వల్ల దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. కేవలం అంబానీ, అదానీలకు ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. శనివారం నాడిక్కడ ఏపి, తెలంగాణ భవన్ వద్ద నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నామన్నారు. మోడీ మళ్ళీ గెలిస్తే రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తారని, సెక్యులరిజం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు లొంగని కేజ్రీవాల్ లాంటి నాయకులను సిబిఐ, ఈడి సంస్థలను ప్రయోగించి హింసిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రధారులుగా వైసిపి, బిఆర్ఎస్ నేతలున్నా, వాళ్లు ఎవ్వరూ జైలుకు వెళ్లడం లేదన్నారు. దీనికి బిజెపికి వంత పాడుతుండటమే కారణమన్నారు.

ఇస్రోకు అభినందనలు

ప్రజాశక్తి - అమరావతిబ్యూరో

జిఎస్‌ఎల్‌విఎఫ్-14ను విజయవంతంగా ప్రయోగించి ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా చేర్చినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతున్నట్లు సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

'ఉక్కు' పోరాటాన్ని ఉధృతం చేస్తాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాలను చిన్న చూపు చూడొద్దని, ముమ్ముందు ఈ పోరాటాలను మరింత ఉధృతం చేయనున్నామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు ఎం రాజశేఖర్, డి.ఆదినారాయణ తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1101వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనక్కు తగ్గకుంటే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్మికులను ఇబ్బందులు పెట్టిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కార్మిక ఐక్యతతో ప్లాంట్‌ను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు చిత్రాడ సన్యాసిరావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, గోవింద, వెంకటరావు, రాజు, నాయుడు, అప్పారావు, గంగవరం గోపి పాల్గొన్నారు.

జిఒ 3 ప్రకారం ఏజెన్సీలో డిఎస్‌సి పోస్టులు భర్తీ చేయాలి

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

ప్రజాశక్తి - అరకులోయ రూరల్ (అల్లూరి జిల్లా)

షెడ్యూల్ ప్రాంతాల్లో జిఒ 3 ప్రకారం డిఎస్‌సి పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని ఆదివాసీ గిరిజన భవనంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 3 అమలు చేయకుండా 2024 డిఎస్‌సిలో ఆదివాసీలకు దగా చేసిందని మండిపడ్డారు. గిరిజనేతరులకు ఏజెన్సీ పోస్టుల్లో అవకాశం కల్పించడాన్ని ఖండించారు. పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల పరిధిలో పోస్టులు మొత్తం 153 ఉండగా అందులో ఆదివాసీలకు దక్కేది తొమ్మిది పోస్టులు మాత్రమేనని, గిరిజనేతరులు పొందేది 144 పోస్టులని తెలిపారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంతాల్లో మొత్తం పోస్టులు 280కిగాను ఆదివాసీలకు దక్కేది కేవలం 12, గిరిజనేతరులకు 268 పోస్టులు దక్కుతున్నాయని తెలిపారు. మన్యం పార్వతీపురం జిల్లాలో పది పోస్టులకు మించి ఆదివాసీలకు దక్కడం లేదన్నారు. గిరిజనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సిలో పాడేరు ఏజెన్సీలో పని చేస్తున్న 186 గిరిజన సిఆర్‌టి పోస్టులను మాయం చేస్తూ అయా పోస్టుల్లో గిరిజనేతరులకు ప్రభుత్వం అవకాశం కల్పించడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 191 గిరిజన గురుకులాల్లో 517 పోస్టులను నోటిఫై చేశారని, అందులో అవుట్ సోర్సింగ్ టీచర్ పోస్టులను మాయం చేస్తూ గిరిజనేతరులకు అవకాశం కల్పించడం సరికాదన్నారు. గతంలో జిఒ 3 వల్ల ఆదివాసీలకు వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలైందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో గిరిజన సంక్షేమ శాఖలో జారీ చేసిన పోస్టులు 506 ఉంటే ఆదివాసీలకు దక్కేది కేవలం 30 మాత్రమేనని చెప్పారు. ఈ విషయాలను గుర్తెరిగి ఆదివాసీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, మండల నాయకులు కిల్లో జగన్నాథం పాల్గొన్నారు.

రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రూల్‌ఆఫ్‌లా లేదని టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆసరా, సిద్ధం అంటూ ట్రాఫిక్ జామ్ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టేలా అనుమతులు ఎలా ఇస్తారని శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. వైసిపి రాప్తాడులో చేపట్టిన సభకు జాతీయ రహదారి పక్కన అనుమతి ఎలా ఇస్తారన్నారు. సభకు వారం రోజుల ముందు నుంచే ఆ రహదారిపై ఆంక్షలు విధించడం దేనికి సంకేతమని పేర్కొన్నారు. రైతులు తమ ఉత్పత్తులను బెంగుళూరు, హైదరాబాద్ మార్కెట్లకు తరలించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. తమ పార్టీ సభలకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వని అధికారులు ఈ సభలకు ఎందుకు ఇస్తారని ప్రశ్నించారు.

కడప పార్లమెంట్ అధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి

టిడిపి కడప పార్లమెంట్ అధ్యక్షులుగా రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిని నియమిస్తున్నట్లు అచ్చెన్నాయుడు మరో ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎం లింగారెడ్డిని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నియమించిన్నట్లు వెల్లడించారు.

నీటి కాలుష్య నివారణకు చర్యలు

- గుంటూరు మేయర్ మనోహర్ నాయుడు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని నగర పాలక సంస్థ అందిస్తుందని ఇతర అనారోగ్య కారణాల వల్ల మరణించిన వాటికి తాగునీటి కలుషితంతో ముడిపెట్టవద్దని మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. తాగునీరు కలుషితమై ఒక మహిళ చనిపోయిన మరుక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం ఎక్కడా ఈ సమస్య లేదని తెలిపారు. శుక్రవారం ఉదయం గుంటూరులో ఇక్బాల్ అనే వ్యక్తి మృతికి తాగునీరు కలుషితం కాదన్నారు. ఆయనకు ఊపిరితిత్తుల సమస్య ఉందని వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను చూపారు. ఏయే ప్రాంతాల్లో వాంతులు, విరోచనాలు చేసుకున్న కేసులు ఎక్కువగా వచ్చాయో.. ఆయా ప్రాంతాల్లో తక్షణమే అన్ని చర్యలు తీసుకుని పరిశుభ్రమైన నీటిని సరఫరా చేశామని తెలిపారు. రోజుకు వెయ్యికిపైగా క్లోరిన్ పరీక్షలు చేస్తున్నామన్నారు. నగరంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌లలో తాగు నీరు నాణ్యతపై పరీక్షలు నిర్వహించాలని ఫుడ్ కంట్రోల్ డిపార్టుమెంటుకు లేఖ రాస్తానని తెలిపారు.



అవార్డును అందుకుంటున్న విజయసాయి రెడ్డి

విజయసాయిరెడ్డికి సంసద్ మహారత్న ప్రదానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైసిపి రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి సంసద్ మహారత్న (పార్లమెంటరీ మహారత్న) అవార్డును అందుకున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన పార్లమెంటేరియన్లకు ప్రతి ఏటా ఇచ్చే సంసద్ రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం నాడిక్కడ మహారాష్ట్ర సధన్ లో జరిగింది. రవాణా, పర్యాటక సంస్కృతిక పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ హోదాలో ప్రతిష్టాత్మకమైన సంసద్ మహా రత్న అవార్డును విజయసాయి రెడ్డి అందుకున్నారు. పార్లమెంటరీ స్థాయీ సంఘం మాజీ చైర్మన్ టిజి వెంకటేష్ కూడా ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలకు తెలంగాణ గవర్నర్ తమిళ్ సై, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా, జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాన్స్ రాజ్ అహిర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అవార్డులను అందజేశారు. 17వ లోక్‌సభ కాలంలో టూరిజం, రవాణా, సాంస్కృతిక శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు గాను ఈ అవార్డు విజయసాయి రెడ్డి అందుకున్నారు. సంసద్ రత్న, సంసద్ మహారత్న, సంసద్ ఉత్కృష్ట మహారత్న అవార్డులను పార్లమెంటు సభ్యులు అధిర్ రంజన్ చౌదరి, భర్తహరి మెహతాబ్, సుప్రియా సులే, శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే, హీనా గవిట్, జయంత్ సిన్హా గద్ది గౌడ, సుధీర్ గుప్తా, అమోల్ రాంసింగ్ కొల్హే, రాజ్ శర్మ అందుకున్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని కోకో ఒవేన్ విభాగంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించి ఆస్తి నష్టం వాటిల్లింది. నాప్తలీన్ ఆంత్రాసిన్ ఫ్రాక్షనల్ క్రిస్టలైజేషన్ వేస్ట్ మెటీరియల్‌కు నిప్పు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పు రవ్వలు ఎగిసిపడి నాప్తలిన్ దగ్ధమైంది. విభాగంలోని ఉద్యోగులు ఇచ్చిన సమాచారం మేరకు సిఐఎస్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే విలువైన యంత్రాలు, విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. కాగా, ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హానీ కరగలేదని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ప్రకటన విడుదల చేసింది.

యాజమాన్య నిర్లక్ష్యమే కారణం : స్టీల్ సిఐటియు

ఈ అగ్ని ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన ఆయిల్ ఉన్న ప్రదేశంలో వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. దీనిలో యాజమాన్య నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. విలువైన పరికరాలు, సామగ్రి కాలిపోవడం వల్ల ఉత్పత్తి పునఃప్రారంభించడానికి చాలా సమయం పడుతుందని తెలిపారు. ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకుని, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

శ్రీశైలంలో ఇద్దరు ఆత్మహత్య

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం వసతి సముదాయం గౌరీ సదనంలో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు.. హైదరాబాదుకు చెందిన మల్లేష్, హరిత ఈ నెల 13న గౌరీ సదనంలో 137వ గదిని తీసుకున్నారు. అయితే ఆ గది నుంచి దుర్వాసన వస్తుందని పక్కగదిలోని వారు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో, పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. గదిలో ఇద్దరు ఉరేసుకుని మృతి చెంది ఉన్నారు. మృతుల వయస్సు 28 సంవత్సరాలు ఉంటుందని, మృతికి గల కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రసాదరావు తెలిపారు.



జెవివి రాష్ట్ర సైన్స్ కళాయాత్ర ముగింపుకార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి



మూఢనమ్మకాలపై కళా ప్రదర్శనను నిర్వహిస్తున్న జెవివి బృందం

శాస్త్రీయ భారత దేశాన్ని నిర్మించుకుందాం

- ఎస్‌కెయు రిజిస్ట్రార్ ఎంవి.లక్ష్మయ్య
- అనంతలో ముగిసిన

జెవివి రాష్ట్ర సైన్స్ కళాయాత్ర

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమాజంలో మూఢనమ్మకాలు పారదోలి.. చైతన్యం, విజ్ఞానవంతమైన శాస్త్రీయ భారతదేశాన్ని నిర్మించుకుందామని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎంవి.లక్ష్మయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల ఐదున శ్రీకాకుళంలో ప్రారంభించిన జెవివి రాష్ట్ర స్థాయి సైన్స్ కళాయాత్రలు శనివారం అనంతపురంలో ఘనంగా ముగిశాయి. అనంతపురం జిల్లా కేంద్రంలోని కెఎస్ఎన్ డిగ్రీ మహిళా కళాశాలలో జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ ప్రసూన అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ కళాప్రదర్శనలకు ఎస్‌కెయు రిజిస్ట్రార్ ఎంవి.లక్ష్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి జెవివి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో విజ్ఞానం కంటే అజ్ఞానమే ఎక్కువ ప్రభావం చూపుతోందని, అందుకే నేటి విద్యార్థులు విజ్ఞానవంతులై స్వచ్ఛమైన శాస్త్రీయ సమాజాన్ని నిర్మించుకోవడంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఐఎంఎ జిల్లా కార్యదర్శి డాక్టర్ అభిషేక్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం జెవివి బృందం ప్రదర్శించిన సైన్స్ కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా విద్యాభ్యాసం ప్రాముఖ్యత, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రశ్నించేతత్వం ప్రదర్శన, పర్యావరణ పరిరక్షణ, మహిమలు, మంత్రాలు లేవంటూ ఇచ్చిన ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, జెవివి రాష్ట్ర స్థాయి సైన్స్ కళాజాతా కన్వీనర్ త్రిమూర్తులు, మాజీ కార్యదర్శి, మురళీధర్, కెఎస్ఎన్ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, మానవత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ పోరాటాలకు మార్గదర్శి

'మా బీల.. మా నేల.. మా బతుకు' పుస్తకావిష్కరణ సభలో వై కృష్ణమూర్తి

ప్రజాశక్తి- సోంపేట (శ్రీకాకుళం జిల్లా)

సోంపేటలో జరిగిన బీల చిత్తడి భూముల పరిరక్షణ పోరాటం భవిష్యత్ పర్యావరణ పరిరక్షణ ప్రజా పోరాటాలకు మార్గదర్శి అని పర్యావరణ పరిరక్షణ పోరాట సంఘం నాయకులు డాక్టర్ వై.కృష్ణమూర్తి అన్నారు. 'మా బీల.. మా నేల.. మా బతుకు' పుస్తకాన్ని శ్రీకాకుళం జిల్లా సోంపేటలో శనివారం జరిగిన సభలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పరిమిత సమాచారంతోనే రాసిన ఈ పుస్తకం భవిష్యత్తు పోరాటాలకు ఉత్తేజం ఇస్తుందన్నారు. జిఒ నంబరు 1107 రద్దుతో థర్మల్ ప్లాంట్ ప్రమాదం పోయినా, జిఒ నంబరు 329తో బీల భూములకు పర్యావరణ విధ్వంసకర పరిశ్రమల ప్రమాదం పొంచే ఉందని తెలిపారు. 329 జిఒ రద్దుకూ తిరిగి ఉద్యమించడానికి సన్నద్ధం కావాలని కోరారు. పుస్తక రచయిత, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ మాట్లాడుతూ పోరాటాలకు ప్రజలను ఐక్య పర్చడం, అన్ని తరగతుల ప్రజలను భాగస్వాములను చేయడం, చట్టపరమైన అన్ని అవకాశాలనూ వినియోగించుకోవడం, నిజాయితీగా, పారదర్శకంగా నాయకత్వం సమయోచిత నిర్ణయాలు చేయడం వంటి పాఠాలు సోంపేట పోరాటం నేర్పుతోందని తెలిపారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోనారి మోహనరావు, సిఐటియు నాయకులు సంగారు లక్ష్మీనారాయణ, సోంపేట పోరాట నాయకులు థర్మల్ వ్యతిరేక పోరాటం, పాలకుల వైఖరుల, పుస్తకం ప్రాముఖ్యతపై వివరించారు. పోలాకి థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట నాయకులు ఆర్.సురేష్‌బాబు మాట్లాడుతూ తమ పోరాటానికి సోంపేట పోరాటం ప్రేరణ ఇచ్చిందని తెలిపారు. డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్.దిలీప్ వందన సమర్పణ చేశారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ నాయకులు బార్ల సుందరరావు, వర్తక సంఘం నాయకులు వడ్డే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వై కృష్ణమూర్తి, అజశర్మ తదితరులు

సమస్యలు పరిష్కరించకపోతే 20వ తేది తర్వాత సమ్మె

- సిఎంకు ఎపి విఆర్ఎల సంఘం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ రెవిన్యూ సహాయకులకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఈనెల 20వ తేది తర్వాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మెకు వెళ్తామని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం హెచ్చరించింది. ఈ మేరకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.అంజి, కె.ఉమామహేశ్వరరావు వినతి పత్రాన్ని శనివారం మెయిల్ ద్వారా పంపారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేల్, 2018నుంచి రికవరీ చేసిన డిఎ బకాయిలు తిరిగి చెల్లించడం, నామినీలను విఆర్ఎలుగా గుర్తించడం, అర్హులైన వారికి ప్రమోషన్స్ లాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసును ఈనెల 7న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవిన్యూ)కు , సిసిఎల్ఎకు సమ్మె నోటీసు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రతిపక్షనేతగా సిఎం ఉన్న సమయంలో తాము చేస్తున్న ధర్నా శిబిరంలోకి వచ్చి విఆర్ఎల జీతం రూ.15వేలకు పెంచుతామంటూ ఇచ్చిన హామీని గుర్తు చేశారు.



కబ్జాకు గురైన స్థలం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, బాధితులు

తిరుచానూరులో వైసిపి భూకబ్జా

- సిపిఎం ఆందోళన
- టిడిపి, జనసేన మద్దతు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా తిరుచానూరు గ్రామపంచాయతీ సరస్వతినగర్‌లోని సర్వే నంబరు 260లో పెరుమాళ్ అనే వ్యక్తికి చెందిన 220 అంకణాల స్థలాన్ని వైసిపి ఎంపిటిసి సభ్యులు నరేష్, వారి అనుచరులు కబ్జా చేశారు. దీంతో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆ స్థలంలో ఆందోళన చేపట్టారు. దీనికి టిడిపి, జనసేన కార్యకర్తలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కందారపు మురళి మాట్లాడుతూ.. తిరుచానూరులో అక్రమాలు పెచ్చుమీరుతున్నాయని, ఆఖరుకు ప్రయివేటు భూముల్లో సైతం కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తిరుచానూరులో జరుగుతున్న అక్రమాలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన తనయుడు మోహిత్‌రెడ్డి సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో వారి మద్దతుతో ఇవన్నీ జరుగుతున్నట్టుగా తాము భావించాల్సి వస్తుందని అన్నారు. బాధితులు ఎస్‌పి కార్యాలయంలో, ఎఎస్‌పికి, తిరుచానూరు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదని వివరించారు. రెవెన్యూ అధికారులు సైతం ఈ సమస్యను పట్టించుకోకపోవడాన్ని తప్పుపట్టారు. సమస్య తీవ్రతను గమనించి తాము నేరుగా కబ్జా జరుగుతున్న ప్రాంతానికి వచ్చామని తెలిపారు. తిరుచానూరులో అక్రమ కట్టడాలను వ్యతిరేకిస్తూ, వైసిపి భూ కబ్జాలను నిరసిస్తూ 26న రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నాను చేపట్టనున్నట్టు తెలిపారు. సిపిఎం ఆందోళనపై స్పందించిన తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ వెంకట సుబ్బయ్య ఘటనాస్థలికి చేరుకుని ఇరుపక్షాలతో మాట్లాడి కట్టడాలను ఆపి వేస్తున్నామని ప్రకటించారు. దీంతో, వారు ఆందోళనను విరమించారు.



బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

22న విశాఖలో ఐద్వా బహిరంగ సభ

- పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు విశాఖపట్నంలో ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగుతున్న నేపథ్యంలో 22న మధ్యాహ్నం 2 గంటలకు సరస్వతి పార్కు నుంచి ప్రదర్శన, అనంతరం సెంట్రల్ పార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్టు సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి తెలిపారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం జగదాంబ దరి సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు.



డోలు కొట్టి బాలోత్సవాన్ని ప్రారంభిస్తున్న లావు రత్తయ్య, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

నూతన ఆలోచనతో ఉన్నత శిఖరాలకు..!

- గుంటూరు బాలోత్సవం ప్రారంభ సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ఆలోచనలు చేసే వారే నేటి ఆధునిక సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పలువురు వక్తలు అన్నారు. రెండు రోజులపాటు జరిగే గుంటూరు జిల్లా బాలోత్సవం శనివారం గుంటూరు హిందూ కాలేజి ప్రాంగణంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. బాలోత్సవం నిర్వహణ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సభలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొని డోలు వాయించి బాలోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి పాశ్చాత్య దేశాలలో మాదిరిగా ప్రతి పాఠాన్ని ఒక ప్రాజెక్టులాగా మలచి, బోధించాలని సూచించారు. చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఏటా బాలోత్సవం నిర్వహిస్తున్న జెవివిని అభినందించారు. సభలో హిందూ కాలేజి సెక్రెటరీ చెరువు రామకృష్ణమూర్తి, అభ్యాస్ అకాడమీ సిఇఒ డాక్టర్ బి.ఫణిపవన్ శాస్త్రి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు ఎన్.తిరుపతయ్య, బాలోత్సవం ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్, కన్వీనర్లు డాక్టర్ యం.బోసుబాబు, కెవిఎస్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో వివిధ రకాల సాంస్కృతిక, విద్యా అంశాల్లో పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంతర్జాతీయంగా చేనేతకు గుర్తింపు : బ్రాహ్మణి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆధునిక సాంకేతికతో అంతర్జాతీయంగా చేనేత పరిశ్రమకు గుర్తింపు తీసుకురావడమే నారా లోకేష్ లక్ష్యమని హెరిటేజ్ ఫుడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఆటోనగర్లో ఎపి ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులు, రోటరీ క్లబ్, టాటా తన్నీర సహకారంతో నిర్మించిన వీవర్ శాలను ఆమె శనివారం ప్రారంభించి ప్రసంగించారు. చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, గత పది సంవత్సరాల క్రితం 13,000 మగ్గాలు ఉంటే, నేడు 3 వేలకు తగ్గాయని అన్నారు. ఈ పరిశ్రమలో పని చేస్తున్న చేనేత కార్మికుల ఆదాయం, ఆరోగ్యం మెరుగుపరచటానికి లోకేష్ నిరంతరం ఆలోచిస్తూ ఉంటారని చెప్పారు. మంగళగిరిలో తయారు చేసే స్వర్ణాభరణాలకు మంచి గుర్తింపు ఉందన్నారు. చేనేత కార్మికుల కష్టాలు, స్వర్ణభరణాలు తయారు చేసే కార్మికుల కష్టాలను తీర్చేందుకే కృషి చేస్తామన్నారు. ఆధునిక సాంకేతికతో ఇక్కడ తయారుచేసిన వస్త్రాలకు, స్వర్ణ భరణాలకు అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేయడానికి టాటా వారు అంగీకారం తెలియజేశారని తెలిపారు. చేనేత కార్మికుల పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు నెలల్లో మంచి రోజులు వస్తాయని తెలిపారు. అనంతరం మంగళగిరిలో శ్రీ శక్తి పథకంలో కుట్టుమిషన్లకు శిక్షణ పొందుతున్న కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో వేముల రవికుమార్, తన్నీర గ్రూపు సిఇఒ అంబుజ నారాయణ, తన్నేరు బిజినెస్ డైరెక్టర్ బిపి పాల్, డాక్టర్ రమణారెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధి శ్యామ్, టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



వీవర్ శాలను ప్రారంభిస్తున్న నారా బ్రాహ్మణి

తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి : వరుసగా రెండు వారాలు పెరిగిన విదేశీ మారకం నిల్వలు.. ఒక్క సారిగా పడిపోయాయి. ఫిబ్రవరి 9తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 5.24 బిలియన్ డాలర్లు తరిగిపోయి 617.23 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. అంతక్రితం వారంలో రిజర్వులు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురి కావడంతో ఫారెక్స్ రిజర్వులు తగ్గడానికి కారణమని ఆర్‌బిఐ తెలిపింది.

సాగునీరు అందించండి

- కౌలు రైతుల ధర్నా

ప్రజాశక్తి - సామర్లకోట(కాకినాడ)

సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే సాగునీరు అందించాలని కోరుతూ కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వికె.రాయపురంలోని కౌలు రైతులు శనివారం గ్రామంలోని లాకుల వద్ద నిరసన తెలిపారు. అనంతరం వికె.రాయపురం-కాకినాడ రోడ్డులో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు కౌలు రైతులు మాట్లాడుతూ... అప్పులు చేసి ఎకరాకు రూ.30 వేల వరకూ పెట్టుబడులు పెట్టామన్నారు. పికె రాయపురం కాల్వ పరిధిలో వికె.రాయపురం, బోయినపూడి, అచ్యుతాపురం, రామేశ్వరం గ్రామాల్లో సుమారు 2400 ఎకరాలకు సాగునీటి ఎద్దడి తలెత్తిందని తెలిపారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా వ్యవసాయ శాఖ అధికారులు గాని, ఇరిగేషన్ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఎఇ నాగేశ్వరరావు, ఎస్ఐ మౌనిక ఘటనా ప్రాంతానికి చేరుకుని కౌలు రైతులతో మాట్లాడారు. నీటి వినియోగం అధికంగా ఉన్నందున ఇబ్బంది ఏర్పడిందని, సమస్యను ఎస్ఇ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. దీంతో, వారు ఆందోళన విరమించారు.

పిల్లల కోసం ఎల్ఐసి కొత్త ప్లాన్

- అమృత్‌బాల్ ఆవిష్కరణ
- ఐదేళ్లు కడితే చాలు
- సింగిల్ ప్రీమియంతోనూ అవకాశం

న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) పిల్లల కోసం కొత్త ప్లాన్‌ను విడుదల చేసింది. అమృత్‌బాల్ పేరిట ఆవిష్కరించిన ఈ ప్లాన్‌లో ఐదేళ్లు ప్రీమియం చెల్లిస్తే చాలు. లేదా సింగిల్ ప్రీమియంతోనూ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. పిల్లల చదువుల కోసం దీర్ఘ కాలంలో మదుపు చేయాలనుకునే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఎల్ఐసి తెలిపింది. ఇదో నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అని పేర్కొంది. ఫిబ్రవరి 17 నుంచి దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. అమృత్‌బాల్ పథకాన్ని ఎల్ఐసి ఛైర్‌పర్సన్ సిద్దార్థ మొహంతి, ఆర్థిక సేవల మంత్రిత్వ శాఖ సెక్రటరీ వివేక్ జోషి ఆవిష్కరించారు.

పిల్లల ఉన్నత చదువులను దృష్టిలో పెట్టుకునే తల్లిదండ్రుల కోసం ఈ ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు ఎల్ఐసి పేర్కొంది. ఐదేళ్ల పాటు ప్రీమియం చెల్లిస్తే చాలని, లేదా ఒకేసారి చెల్లించే ఆప్షన్ కూడా ఉందని వెల్లడించింది. ఏడాదికి వెయ్యికి రూ.80 ఆకర్షణీయమైన గ్యారెంటీడ్ అడిషన్ అందించనుంది. ప్రీమియం కాల వ్యవధిలో బీమా హామీ ఇచ్చింది. పిల్లల ఉన్నత చదువుల కోసం ఎక్కువ మొత్తం అవసరమయ్యే 18-25 ఏళ్ల వయసు మధ్య పాలసీ మెచ్యూర్ అవుతుంది. దీంతో చిన్నారుల ఉన్నత చదువులకు అవసరమయ్యే నిధిని సమకూర్చుకోవడానికి వీలు పడుతుంది. ఈ పాలసీని 30 రోజుల నుంచి గరిష్ఠ వయో పరిమితి 13 ఏళ్లు కలిగిన పిల్లల పేరుతో తీసుకోవడానికి వీలుంది. మెచ్యూరిటీ కనిష్ఠ వయసు 18 ఏళ్లుగా నిర్ణయించగా.. గరిష్ఠ వయస్సు 25 ఏళ్లుగా ప్రకటించింది. పాలసీ టర్మ్ కనీసం 10 ఏళ్లు ఉండగా.. గరిష్ఠంగా 25 ఏళ్లు ఎంచుకోవడానికి వీలుంది. ఈ పాలసీ కింద రుణ సదుపాయం కూడా కల్పిస్తుంది. నెలవారీ, మూడు నెలలకోసారి, ఆరు మాసాలు, ఏడాదికోసారి చొప్పున ప్రీమియం చెల్లింపు ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు.

ఎస్‌బిఐ నాలుగు కొత్త శాఖల ప్రారంభం

- కృషి హోమ్ అనాథాశ్రమానికి సాయం

ప్రజాశక్తి - హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్ బిజినెస్ అండ్ అపరేషన్స్) వినయ్ ఎం టోన్సె హైదరాబాద్ సర్కిల్‌ను సందర్శించారు. నాలుగు కొత్త శాఖలు, ఒక్క ఆర్ఎసిపిసిను వర్చ్యువల్‌గా ఆయన ప్రారంభించారు. అదే విధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కోటిలోని స్థానిక హెడ్ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మెడ్చల్ జిల్లాలోని గౌడవెల్లి గ్రామంలోని కృషి హోమ్ అనాథాశ్రమానికి టాటా వింగర్ స్కూల్ బస్, ఓపెన్ జిమ్ పరికరాలను అందజేశారు. ఈ అనాథాశ్రమాన్ని అసోసియేషన్ సాయికొరియన్ (అల్యూమిని ఆఫ్ సైనిక్ స్కూల్ కొరుకొండ) నిర్వహిస్తోంది. ఆ సంస్థ ప్రెసిడెంట్ భాస్కర్ రావుకు వాహన తాళం చెవులను అందజేశారు. అనంతరం ఎండి టోన్సే జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. బలహీన వర్గాలకు సాయం చేయడంలో ఎస్‌బిఐ చాలా బాధ్యతగా వ్యహరిస్తుందన్నారు. హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. పేద, అనాథ విద్యార్థులకు అసోసియేషన్ సాయికొరియన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. విద్యా, ఆటలు ఇతర అభివృద్ధికి మద్దతు చేయడం గొప్ప విషయమన్నారు. మొత్తం సిఎస్ఆర్ నిధుల్లో తాము 30 శాతం వైద్యానికి కేటాయిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐకి భాస్కర రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఉన్నతాధికారులు సహదేవన్ రాధా క్రిష్ణన్, మంజూ శర్మ, దేబాశిష్ మిత్రా, స్వామినాథన్, విద్యా రాజా, మనోజ్ కక్కర్ సహ ఇతర డిప్యూటీ మేనేజర్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





గెలాక్సీ ఎ34 5జిపై రూ.3000 తగ్గింపు

గుర్‌గావ్ : సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎ34 5జి స్మార్ట్‌ఫోన్‌పై భారీ క్యాష్ బ్యాక్‌ను అందిస్తున్నట్లు ప్రకటించింది. రూ.3,000 తక్షణ క్యాష్‌బ్యాక్‌ను ఇవ్వడంతో పాటుగా దీని ధరను రూ.24,499గా నిర్ణయించినట్లు తెలిపింది. ఈ ఫోన్ సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్ మరియు నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్‌షిప్ ఫీచర్‌లతో ప్రీమియం అనుభవాన్ని అందిస్తుందని పేర్కొంది. 8జిబి, 128 జిబి వేరియంట్ అసలు ధర రూ.27,499గా పేర్కొంది. 48ఎంపి ఒఐఎస్ ప్రైమరీ లెన్స్, 8ఎంపి అల్ట్రా-వైడ్ లెన్స్, 5ఎంపి మాక్రో లెన్స్‌తో దీన్ని ఆవిష్కరించింది.

విట్-ఎపిలో అంతర్జాతీయ న్యాయ సదస్సు

విజయవాడ : విట్-ఎపి యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ లా (విఎస్-ఎల్), విట్ ఎపి యూనివర్శిటీ, బిర్మింఘమ్ స్కూల్ ఆఫ్ లా సంయుక్తంగా 'కంపరేటివ్ లా'పై అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేశాయి. దీనికి బెంగళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజీ ఆఫ్ లా స్పాన్సర్‌గా వ్యవహరించింది. 'ఏ స్టోరీ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ కన్వర్జెన్సెస్, డైవెర్జెన్సెస్, లిమినల్ స్పేసెస్' టైటిల్‌తో దీన్ని నిర్వహించారు.

ఫిబ్రవరి 15న ప్రారంభమైన ఈ సదస్సు.. 17తో ముగిసింది. అంతర్జాతీయ వాణిజ్య వివాదాల్లో అవకాశాలు, సవాళ్ల నేపథ్యంలో టెక్నలాజీ, ఎఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విట్-ఎపి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఎస్‌వి కోటా రెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముడిగంటి, డీన్ బెనర్జీ చక్కా, రామయ్య కాలేజీ ఆఫ్ లా ప్రిన్సిపల్ ఉమా మహేష్ సత్యనారాయణ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రవీంద్ర భట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 120 పరిశోధన పత్రాలను స్వీకరించగా.. 80 పత్రాలను ప్రవేశపెట్టారు.



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రవీంద్ర భట్

సంపాదకీయం

జర్నలిస్ట్

'సిరికింజెప్పడు, శంఖుచక్రయుగముం జేదోయి సంధింప డే/ పరివారంబును' అనేది గజేంద్రమోక్షంలో ఒక శ్లోకం. విష్ణువు గజేంద్రుని కాపాడే తొందరలో తన ప్రియసఖియైన లక్ష్మీదేవికి కూడా జెప్పక, శంఖ చక్ర గదాది ఆయుధములను జేపట్టక, పరివారంబును పిలువక, తన వాహనమైన గరుడునిపై గూడ నధిరోహింపక, జారిన జుట్టును గమనింపక, వేడుకలో లక్ష్మీదేవి కొంగుతో ముడివేసిన యామె పైటకొంగును కూడ గమనింపక తొందరపాటుతో యీడ్చుచునే బయలుదేరెనని ఆ శ్లోకం సారాంశం. వాస్తవానికి విష్ణువు అలా వెళ్ళాడో లేదో మనకు తెలియదు గానీ... ఏదైనా ఒక సంఘటన జరిగిందని తెలిసిన మరుక్షణం... ఆగమేఘాల మీద ఆ సంఘటనా స్థలికి చేరేవాడు జర్నలిస్టు. కలం పట్టిన సైనికుడు జర్నలిస్ట్. కలం పట్టినా, కెమెరా పట్టినా బాధితుల పక్షాన నిలుస్తాడు, అక్షరాలను తూటాల్లా పేల్చుతాడు. విధి నిర్వహణలో తన ప్రాణాలను సైతం ఫణంగా పెడతాడు. విత్తును మొలకెత్తించడానికి రైతు ఎంత శ్రమ పడతాడో... ఒక వార్తను ప్రపంచానికి తెలియజెప్పడానికి జర్నలిస్టూ అంతే శ్రమపడతాడు. ఒక్కోసారి సర్వశక్తులూ ఒడ్డి పోరాడతాడు. రైతుది బ్రతుకు పోరాటమైతే, జర్నలిస్టుది మంచిని బ్రతికించాలనే ఆరాటం.

గత మూడు దశాబ్దాలుగా జర్నలిజం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో ఒకటిగా మారిందని ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ పేర్కొంది. ఈ కాలంలో విధి నిర్వహణలో 1600 మంది జర్నలిస్టులు మరణించారని యునెస్కో నివేదిక వెల్లడించింది. అంతర్జాతీయ చట్టం, ఇతర ఒప్పందాల ప్రకారం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను పూర్తిగా విచారించి బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడంలో దేశాలు వైఫల్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కనుకనే జర్నలిస్టులపై దాడులను యుద్ధ నేరాల కింద పరిగణించాల్సిందేనని ఐరాస స్పష్టం చేసింది. నేడు జర్నలిస్టుల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతున్నాయి. గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 120 మంది జర్నలిస్టులు హత్యగావించబడ్డారని అంతర్జాతీయ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఐఎఫ్‌జె) వెల్లడించింది. గ్లోబల్ మీడియా వాచ్‌డాగ్ 'కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సిపిజె)' సమాచారం ప్రకారం... దశాబ్ద కాలంలో 2023 జర్నలిస్టులకు ఘోరమైన సంవత్సరం. ఈ ఏడాదిలో 99 మంది జర్నలిస్టులు చనిపోయారు. ఇందులో 77 మంది గాజాపై ఇజ్రాయిల్ నరమేధాన్ని రిపోర్టింగ్ చేస్తున్న సమయంలోనే ప్రాణాలు కోల్పోవటం గమనార్హం. తాజా లెక్కల ప్రకారం ఇజ్రాయిల్-గాజా యుద్ధంలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 88కు పెరిగిందని సిపిజె తన ప్రాథమిక దర్యాప్తులో వెల్లడించింది. ఇజ్రాయిల్ సైన్యం డజన్ల కొద్ది జర్నలిస్టులను ఉద్దేశపూర్వకంగానే చంపిందన్నది నిజమైతే అది 'యుద్ధ నేరం'గా పరిగణించబడుతుంది.

గాజాపై ఇజ్రాయిల్ దాడిలాంటిదే... భారతదేశంలోనూ మైనారిటీలు, జర్నలిస్టులు, మేధావులపై నిరంకుశ దాడి జరుగుతోంది. మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం వందలాది జర్నలిస్టులపై దేశద్రోహం, ఉపా చట్టం కేసులు పెట్టింది. 'న్యూస్ క్లిక్ పోర్టల్'పై కేసులు నమోదు చేయించింది. అందులో పనిచేసే జర్నలిస్టులపై దేశద్రోహం కేసులు పెట్టించింది. పెగాసస్ స్పైవేర్‌తో 40 మంది జర్నలిస్టులపై కేంద్రం పెట్టిన నిఘా కూడా బయటపడింది. అనేకమందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనేకమంది మహిళా జర్నలిస్టులపైనా, వారి కుటుంబ సభ్యులపైనా, వారి ఇళ్లపైనా భౌతిక దాడులు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో భారతదేశం 2020లో 180 దేశాలలో 142వ స్థానంలో ఉంటే, 2023లో అది 161వ స్థానానికి దిగజారింది. ఇదీ మోడీ ప్రభుత్వంలో మీడియాకు దక్కిన గౌరవం. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్థంభమైన మీడియాను ఎంతగా నరుకుతున్నారో కేంద్ర ప్రభుత్వ వైఖరిని చూస్తేనే అర్థమవుతుంది. 'యుద్ధరంగంలో నిలబడి/ కవిత్వం రాయడం గొప్ప ఆనందాన్నిస్తుంది' అంటాడో కవి. నిరంకుశత్వం పెరిగేకొద్దీ జర్నలిస్టు కలం, కెమెరా కూడా తన వాడి పెంచుతుందే తప్ప... వెనక్కి తగ్గదు.

మహనీయుల మాట



సంపద పెరుగుతున్నా,
పేదల కష్టాలు
ఏమాత్రం తగ్గడం లేదంటే...
ఈ సామాజిక వ్యవస్థ
ఎక్కడో కుళ్లిపోతున్నదన్నమాటే.
- కార్ల్ మార్క్స్

Karl Marx

మోడీ మోతకు మరోవైపు నిజాలేంటి?

ప్రస్తుతం



అసలు ఉద్యోగాల భర్తీ అనే ప్రక్రియనే నిరవధికంగా నిలిపేశారు. ఒక తరం యువత కేవలం పోటీ పరీక్షలకు సిద్ధం కావడమే తప్ప పాల్గొనే అవకాశమే లేకుండా గడిపారు. వున్న ఉద్యోగాల నాణ్యత కూడా దారుణంగా పడిపోయింది. కనీసం సైన్యంలో చేరాలనుకుంటే అక్కడా అగ్నివీర్ పథకం వంటివే తప్ప దీర్ఘకాల నియామకాలు కరువైనాయి. 2020లో ఉద్యోగాలలో చేరే సగటు వయసు మాధ్యమం 32.4 ఏళ్లుగా తేలింది. ఇదే 1970లలో 17.3గా వుండేది. ఇందుకు కారణాలేమిటనే దానిపైనా ప్రజల్లో స్పష్టత వుందని సర్వే నిర్ధారిస్తున్నది. సమాధానాలు ఇచ్చినవారిలో 52 శాతం మోడీ విధానాలు బడా కార్పొరేట్లకు అనుకూలంగా వున్నట్టు చెప్పారు. రైతాంగానికి మేలు చేస్తున్నట్టు కేవలం 9 శాతం మాత్రమే భావించారు. ఇలాంటి స్పష్టత వారిలో వుంది గనకే ఢిల్లీ పొలిమేరలలో రైతుల పొలికేకలు ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే చిన్న వ్యాపారులకు కూడా ఇవి మేలు చేయడం లేదని తెలుసు గనకే కేవలం 11 శాతం మోడీకి అనుకూలంగా జవాబిచ్చారు. బడాబాబులకూ గరీబులకు మధ్య అంతరాలు మరింత పెరుగుతున్నాయని 45 శాతం మంది చెప్పారు.

మొన్నటి శాసనసభ ఎన్నికల్లో అనూహ్య విజయం తర్వాత, బీహార్ యూ టర్న్ మాష్టర్ నితీశ్ కుమార్‌తో మళ్లీ కలిసిన తర్వాత బిజెపి నేతల హడావుడికి అంతే లేకుండా పోతున్నది. తెలుగునాట నితీశ్‌తో పోటీ పడదగిన ఒకే ఒక నాయకుడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వంటివారు వారి పొత్తు కోసం పాకులాడటం దాన్ని మరింత పెంచింది. పార్లమెంటు చివరి సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన కీలక సమస్యలపై సమగ్ర చర్చకు సిద్ధం కాలేకపోయారు గానీ 2024లో మళ్లీ గెలిచి 2028లో అవిశ్వాస తీర్మానం ఎదుర్కొంటానని ప్రధాని మోడీ గొప్పలు పోయారు. ఈలోగా వివిధ మీడియా సంస్థలు ఒపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలు అంటూ మోడీ కీర్తనల్లో మునిగి తేలాయి. మోడీనే మరోసారి రాబోతున్నాడనీ, 'ఇండియా' వేదిక కూలిపోతున్నదనీ వీటి సారాంశంగా వుంది. అయితే మోడీ పాలన పీఠమైన ఢిల్లీ సరిహద్దులలో మాత్రం ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రవాహంలా వచ్చిన రైతులను నిలవేసి వారి దారిలో ముళ్లు వేసి వారిపై బాష్పవాయు గోళాలు ప్రయోగించి నానా నిర్బంధానికి పాల్పడుతున్నారు. ఇవేవీ మోడియా దృష్టిలో పెద్ద విషయాలే కావు.



తెలకపల్లి రవి

సుప్రీం షాకుల సంకేతం

అదే విధంగా అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించడం కూడా పెద్ద విషయం కాలేకపోయింది! అక్రమ ధనంపై పోరాడే అపర విక్రమార్కుడిలా ఆకాశానికెత్తబడిన మోడీ మహాశయుడు ఆ పేరుతో తీసుకొచ్చిన రెండు చర్యలు ఘోరంగా విఫలం కావడం సమస్య కాలేదు. నోట్ల రద్దు ప్రకటించిన పుడు నల్ల డబ్బు నివారణ అన్నారు గాని వాస్తవంలో దొంగ డబ్బు చట్టబద్దమై నోట్ల చలామణి పెరిగి సామాన్య వ్యాపారులే చితికిపోయారు. రాజకీయ పార్టీలకు రహస్య నిధులను అందజేయకుండా నిరోధించే పేరిట తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్వయానా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. పారదర్శకత పెంచుతామంటూ తెచ్చిన ఈ బాండ్లు వాస్తవంలో ఇచ్చేవారెవరో పుచ్చుకునేవారెవరో తెలియకుండా కార్పొరేట్లు కాషాయ దళాలకు నిధులు సమకూర్చే సదుపాయమైందనేది బహిరంగ రహస్యమే. దాన్ని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ నిస్సిగ్గుగా సమర్థించారు. తీర్పు వచ్చాక కూడా ప్రతిపక్షాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్థికవేత్తలు స్వాగతించారు గాని బిజెపి ప్రతినిధి, మాజీ న్యాయమంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటి వారు బాహాటంగా విభేదించారు. రాజ్యాంగ పరంగా అత్యున్నత న్యాయస్థానం గనక తీర్పును గౌరవిస్తాము గాని తమ చట్టం సరైందనన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన మొత్తం నిధులలో 90 శాతం బిజెపికే దక్కాయంటే దాని వెనక వ్యూహమేమిటో తెలుస్తుంది. ఇంత భారీ మొత్తాలు ఇచ్చిన వారు ఊరికే వదిలిపెడతారా? క్విడ్ ప్రోకో తరహాలో పనులు చేయించుకోవడానికే కదా అని సుప్రీంలో ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ప్రశ్నించారు. అయినా సరే, ఈ వైరుధ్యాన్ని మన మీడియాలో ఎక్కడా ప్రముఖంగా చెప్పకుండా మామూలు వార్తగా నివేదించడం విచిత్రమేమీ కాదు. టిడిపి అధ్యక్షుడు అచ్చెంనాయుడు కూడా వైసిపి కోణంలో తప్ప బిజెపి ప్రధానమని అనలేకపోయారు. వాస్తవానికి నోట్ల రద్దుపై కూడా సుప్రీం కోర్టు సాంకేతికంగా ఏమీ చేయలేమన్నది కానీ సమర్థించిందని చెప్పలేము. అవినీతిపై పోరాడే మహాయోధుడుగా కీర్తించబడుతున్న మోడీ వాస్తవంలో రహస్య లావాదేవీలను చట్టబద్ధం చేయడానికే కారకులయ్యారని ఈ రెండు ఉదంతాలు స్పష్టం చేశాయి. రామమందిర ప్రాణప్రతిష్టను శంకరాచార్యులే తిరస్కరించారు. బిజెపి ఎం.పి బ్రిజ్‌భూషణ్ బాక్సింగ్ క్రీడాకారిణుల పట్ల తప్పుగా ప్రవర్తించారంటూ ఇదే సుప్రీంకోర్టు ఆయనపై వేటు వేసింది. బిల్కిస్ బానోపై అమానుషకాండ కేసులో నిందితులను అడ్డగోలుగా విడుదల చేయడాన్ని అభిశంసించింది. కేరళ, తమిళనాడు వేసిన కేసుల విచారణలో గవర్నర్ల పెత్తనాన్ని తప్పు పట్టింది. ఇవన్నీ కూడా కేంద్రానికి అత్యున్నత న్యాయస్థానానికి మధ్య జరిగినవే. అయినా సరే మోడీని గానీ ఆయన పార్టీ బిజెపిని గానీ ఆక్షేపించేందుకు ఇవేవీ అక్కరకు రాలేదు.

ప్రజలు అది కూడా చెప్పారే?

మోడీ సర్కారు విజయాలకు తప్ప విమర్శలకు మన మీడియాలో ఫోకస్ వుండదు. రాష్ట్రాల స్థాయిలోనూ బిజెపికి అనుకూలంగా వుండే వారికే ఇతోధిక ప్రచారం. అయితే నిజాలు పూర్తిగా దాచడం కూడా కుదిరేపని కాదు. ఉదాహరణకు ఎంతో ప్రచారంలో పెట్టిన 'మూడ్' సర్వేలో కూడా బిజెపి పాలన నిజ స్వరూపాన్ని చెప్పే అనేక అంశాలు న్నాయి. విశ్వగురు ప్రపంచమంతా మనకేసి చూడటం వంట 'వన్నీ నిరాధారమైన క్యాప్షన్లు మాత్రమే. ప్రధానిగా మోడీకి అనుకూలంగా సర్వే వచ్చిందన్నారు. కాని అందులోనే తర్వాత ఎవరనే ఓటింగు కూడా తీసుకున్నారు. 25 శాతం అమిత్ షాను, 19 శాతం యోగి ఆదిత్యనాథ్‌ను ఎన్నుకున్నారట, మోడీకి తిరుగులేదంటూనే వారసుడి గురించిన అభిప్రాయ సేకరణ దేనికి చేసినట్టు? మోడీని రాహుల్‌గాంధీని పోటీగా చూపితే సహజంగా మోడీ రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ మోడీ పాలనపై ఏమంటున్నారో తెలుసా! ఉదాహరణకు ఇదే 'మూడ్' సర్వేలో పాల్గొన్నవారిలో 62 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని స్పష్టంగా చెప్పారు. వారిలోనూ 33 శాతం మంది తమ పరిస్థితి 2014 కన్నా (అంటే మోడీ రాకముందు కన్నా) అధ్వాన్నమైందన్నారు. మరో 29 శాతం మంది కటాకటిగా నెట్టుకొస్తున్నామన్నారు. ఈ రెండు రకాల స్పందనలు కలిపి చూస్తే 95 శాతం మంది ధరల దెబ్బతో తల్లడిల్లుతున్నారన్నమాట. ఇంత పెద్ద సంఖ్యలో స్పందన వచ్చిన ప్రశ్న ఈ సర్వేలో మరేదీ లేదు. ప్రస్తుత పరిస్థితి మాత్రమే గాక భవిష్యత్ గురించి కూడా చాలామందిలో పెద్ద అంచనాలు లేవు. ఎందుకంటే 66 శాతం మంది తమ ఆదాయాలు పెరుగుతాయనే ఆశ లేదన్నారు. 30 శాతం మంది ధరల కారణంగా తమ జీవన స్థితి ఇంకా క్షీణిస్తుందని భయపడుతున్నారు. ధరల నియంత్రణలో వైఫల్యమే మోడీ సర్కారు పెద్ద లోపమని 'కోహర్ట్' చేసిన సర్వేలో 26 శాతం మంది చెప్పారట. విశేషమేమంటే రిజర్వుబ్యాంకు వినియోగదారుల విశ్వాస స్థాయిపై ఫిబ్రవరి 8న విడుదల చేసిన సర్వే ఫలితాలలో కూడా 9.2 శాతం పెరుగుదలే కనిపించింది. ఆర్‌బిఐ అధికారి మైఖేల్ దేవవ్రత ఇదే విషయం వివరిస్తూ వినియోగదారులలో భవిష్యత్‌పై అవిశ్వాసమే ఎక్కువగా వుందన్నారు.

భారాల భారతం, కుబేరులకు సమర్పణం

నిరుద్యోగ సమస్య తీవ్ర సవాలుగా వుందని 71 శాతం మంది చెప్పారు. అందులోనూ 54 శాతం మంది చాలా తీవ్రంగా వుందన్నారు. ఈ సమస్య ఎంత తీవ్రంగా వుందంటే అయిదేళ్ల కిందటే 2019 లోనే కేంద్రం నిరుద్యోగం తాలూకూ డేటాను తొలగించేసింది. ఎన్నికల తర్వాతనే ఆ వివరాలు వెల్లడిస్తామన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కేంద్ర గణాంక విభాగం నుంచి ఇద్దరు రాజీనామా చేశారు. అసలు ఉద్యోగాల భర్తీ అనే ప్రక్రియనే నిరవధికంగా నిలిపేశారు. ఒక తరం యువత కేవలం పోటీ పరీక్షలకు సిద్ధం కావడమే తప్ప పాల్గొనే అవకాశమే లేకుండా గడిపారు. వున్న ఉద్యోగాల నాణ్యత కూడా దారుణంగా పడిపోయింది. కనీసం సైన్యంలో చేరాలనుకుంటే అక్కడా అగ్నివీర్ పథకం వంటివే తప్ప దీర్ఘకాల నియామకాలు కరువైనాయి. 2020లో ఉద్యోగాలలో చేరే సగటు వయసు మాధ్యమం 32.4 ఏళ్లుగా తేలింది. ఇదే 1970లలో 17.3గా వుండేది. ఇందుకు కారణాలేమిటనే దానిపైనా ప్రజల్లో స్పష్టత వుందని సర్వే నిర్ధారిస్తున్నది. సమాధానాలు ఇచ్చినవారిలో 52 శాతం మోడీ విధానాలు బడా కార్పొరేట్లకు అనుకూలంగా వున్నట్టు చెప్పారు. రైతాంగానికి మేలు చేస్తున్నట్టు కేవలం 9 శాతం మాత్రమే భావించారు. ఇలాంటి స్పష్టత వారిలో వుంది గనకే ఢిల్లీ పొలిమేరలలో రైతుల పొలికేకలు ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే చిన్న వ్యాపారులకు కూడా ఇవి మేలు చేయడం లేదని తెలుసు గనకే కేవలం 11 శాతం మోడీకి అనుకూలంగా జవాబిచ్చారు. బడాబాబులకూ గరీబులకు మధ్య అంతరాలు మరింత పెరుగుతున్నాయని 45 శాతం మంది చెప్పారు. ఈ మేరకు ఇండియా రేటింగ్స్ రిసెర్చి సంస్థ చేసిన విశ్లేషణను కూడా 'ఇండియా టుడే' ఉటంకించింది. బడా కార్పొరేట్లు అందులోనూ అదానీ గ్రూపు గురించే ఈ కాలమంతా చర్చ జరిగిందని పేర్కొంది. బడా కార్పొరేట్ల మొత్తం లాభాల శాతం 2018-2022 మధ్య కాలంలో 144 శాతం పెరిగినట్టు ఆర్థికవేత్త వివేక్ కౌల్ సిఎంఐఇ నివేదికను ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. ఇదే కాలంలో మధ్య తరగతిపై పన్ను పెంచి కంపెనీలకు రాయితీలివ్వడం వల్ల పన్ను అనంతర లాభాలు 244 శాతం పెరిగాయని లెక్కలు తేల్చారు. కేవలం పెట్రోలు వంటి వాటినే పన్నులకు లక్ష్యంగా చేసుకుని అత్యధిక లాభార్జనాపరులను వదిలేయడం వల్ల సామాన్యులపై పన్ను భారం పెరిగి వినియోగం పెరుగుదల 2023లో అతి తక్కువగా వుండిపోయింది. కరోనా కాలంలో తప్ప ఎప్పుడూ లేనంత తక్కువగా కేవలం 4.4 శాతం మాత్రమే వుంది. ఈ విధంగా ప్రజల వినియోగశక్తి తగ్గడమంటే ఆర్థిక వ్యవస్థ ఉద్యోగాలు దైనందిన కార్యకలాపాలు స్తంభించడమే, ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ 57 శాతం ప్రజల వినియోగంపైనే ఆధారపడి వుంది. కనుక మహత్తర అభివృద్ధి కథ (గ్రోత్ స్టోరీ) వట్టి కల్పన మాత్రమే. ప్రస్తుత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం యుపిఎ హయాంపై శ్వేతపత్రం ప్రకటించడంలో దాగి వున్న వ్యూహమదే. ఈ ప్రభుత్వ హయాంలో దేశం అప్పు కోటిన్నర కోట్లు పెరిగిందనేది తరచూ చెప్పుకుంటున్నదే గాని ధరలు, పన్నులు, నిరుద్యోగం వ్యవసాయ చిరు వ్యాపారాల వెనకబాటుపై కూడా ప్రజల మూడ్ వంటి వివరాలు విదితం చేస్తున్నాయి.

అటు ఇటూ చూడాల్సిందే!

రాజకీయంగా ప్రాంతీయ పార్టీలు అవకాశవాదంతో మోడీతో చేతులు కలపడానికి పాకులాడుతున్న మాట నిజమే. 'చంద్రబాబు నాయుడు ఎందుకో ఈ మధ్య మా వైపు చూడటం లేదని' సిపిఐ నాయకుడు రామకృష్ణ తాజాగా ఒక సభలో అన్నారు. కానీ బాబు బిజెపి కటాక్షం కోసం చూస్తున్నారనే వాస్తవం ఆయన అక్కడ చెప్పకపోయినా తెలియనిది కాదు. కాని పరిశీలకులెవరైనా ప్రత్యామ్నాయ వేదికల ప్రయత్నాలను, పోరాటాలను తక్కువగా చూడటం సరికాదు. సవాలు తీవ్రతను బట్టి ఈ ప్రయత్నాలను మరింత పెంచవలసి వుంటుంది. ఈ ప్రయత్నాలతో పాటు ప్రజల వాస్తవానుభవాలు కూడా అదే దిశలో వున్నాయని 'మూడ్' పరిశీలన చెబుతుంది. అది ఓటింగులో ప్రభావం చూపదని ఎవరు చెప్పగలరు? రామమందిరమే చాలని నమ్మితే మోడీ గాని బిజెపి గాని ఇన్ని తంటాలు పడటమెందుకు? 2028, 400 సీట్లు ఇలా ఎన్ని చెప్పుకున్నా వారి సవాళ్లు వారికి వున్నాయి. కనక నాణేనికి ఒకవైపునే చూడటం, చూపడం తప్పదవుతుంది. ఏ బాబులు ఎటు చూసినా జీవితానుభవాలు రాజకీయ వాస్తవాలే చరిత్రను నడిపిస్తాయి. ★

హిందూత్వ ప్రాతిపదికన జనాభా విధానం!

వ్యాఖ్య

ఉత్తరప్రదేశ్‌లో, కొత్త జనాభా విధానానికి ముందస్తు సూచికను 2021లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. 'జనాభా విధానం 2021-2030' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. దాని ప్రకారం, వివిధ కమ్యూనిటీల మధ్య జనాభా సమతూకం వుండేలా చూసేందుకు హామీ కల్పించేలా ప్రయత్నాలు చేపడతారు. ఒక్కో కుటుంబానికి ఇద్దరు పిల్లలు వుండేలా ఈ డాక్యుమెంట్‌లో కొన్ని రాయితీలు, ప్రోత్సాహకాలతో ప్యాకేజీ ప్రతిపాదించారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లిం లబ్ధిదారుల విషయానికి వస్తే వీటిని ఆదిత్యనాథ్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని భావించవచ్చు. ఇక్కడ హిందూత్వ శక్తుల అసలు బాధ వేగంగా జనాభా పెరగడం గురించి కాదు. చొరబాట్లు, మత మార్పిడులను పరిశీలనలోకి తీసుకుంటే ముస్లిం జనాభా వృద్ధి రేటు అధికంగా వుందని భావించడం. అందువల్లే, హిందూత్వ ప్రాతిపదిక జనాభా విధానాన్ని రూపొందించడానికి కసరత్తు జరుగుతోందని అర్థమవుతోంది. ప్రతి పదేళ్ళకోసారి జరగాల్సిన జనాభా లెక్కల నిర్వహణను మోడీ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేదో దీనివల్ల అర్థమవుతోంది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)



వేగంగా జనాభా పెరగడం వల్ల ఎదురయ్యే సవాళ్ళను, జనాభా మార్పులను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇటువంటి కమిటీ గురించి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించడం ఇక్కడ ఆసక్తి రేకెత్తించే అంశం. జనాభా పెరుగుదలపై అధ్యయనం చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసి దాని ఆధారంగా కొత్త జనాభా విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావించినట్లైతే, దాని గురించి ప్రస్తావన పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి చేసే ప్రసంగంలో వుండాలి.

'వేగంగా జనాభా పెరుగుదల' అన్న అంశమే వివాదాస్పదంగా వున్నందున ఇక ఉన్నత స్థాయి కమిటీ ప్రయోజనం కూడా అస్పష్టంగా వుంది. పైగా, జనగణన నిర్వహించనిదే, కమిటీ పరిశీలించడానికి అవసరమైన డేటా ఎక్కడ నుండి వస్తుంది?

జనాభా నియంత్రణ, విధాన రూపకల్పనకు సంబంధించి ఇటువంటి చర్య తీసుకోవడానికిగల నేపథ్యాన్ని ఇక్కడ పరిశీలించాల్సి వుంది. 2022 అక్టోబరులో విజయదశమి నాడు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగిస్తూ, జనాభా నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పిలుపిచ్చారు. ఇది అందరికీ సమానంగా వర్తింప చేయాలని కూడా కోరారు. 'మతం ప్రాతిపదికన జనాభా అసమానతల' ముప్పుల గురించి ఆయన హెచ్చరించారు. దీనివల్ల తూర్పు తైమూర్, దక్షిణ సూడాన్, కొసావోల్లో జరిగినట్లుగా కొత్త దేశాల ఏర్పాటుకు దారి తీసే అవకాశం వుందన్నారు. "జనాభా నియంత్రణతో పాటుగా మత ప్రాతిపదికన జనాభా సంతులత కూడా కీలకమైన అంశమే, దాన్ని ఎంతమాత్రమూ నిర్లక్ష్యం చేయరాదు." అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. భగవత్ ప్రసంగాన్ని, ఆర్ఎస్ఎస్ తీసుకువచ్చిన ఇతర సాహిత్యాన్ని చూస్తే సరిహద్దుల ఆవల నుండి చొరబాట్ల వల్ల ఏర్పడుతున్న 'మతపరమైన అసమానత'పై, బలవంతపు మత మార్పిడులపై ప్రతీసారీ ఆర్ఎస్ఎస్ ఇదే వాదన చేస్తోంది. 1951 నుండి 2011 మధ్య కాలంలో 'భారతీయ మూలాలకు' చెందిన మతాలు 88 శాతం నుండి 83.8 శాతానికి పడిపోగా ముస్లిం జనాభా మాత్రం 9.8 శాతం నుండి 14.22 శాతానికి పెరిగిందని భగవత్ తన ప్రసంగంలో చెప్పుకొచ్చారు.

మతపరమైన మార్పిడి, చొరబాట్ల కారణంగా మతాల మధ్య అసమానత పెరిగిందని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా వుందని, దేశ ఐక్యత, సమగ్రత, సాంస్కృతిక గుర్తింపునకు ముప్పుగా పరిణమిస్తోందని ఆర్ఎస్ఎస్ తీవ్రమైన వాదనలు చేస్తూనే వుంది.

ఆర్ఎస్ఎస్ వ్యక్తపరుస్తున్న ఈ రకమైన ఆందోళనే...వేగంగా జనాభా పెరుగుదల, జనాభా మార్పులపై అధ్యయనం చేయడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న ప్రకటన వెలువడడానికి దారితీసింది. అందువల్ల ఇదేమీ స్వల్పకాలిక ప్రతిపాదనలా కనిపించడం లేదు. పైగా ఈ ఉన్నత స్థాయి కమిటీలో వుండే సభ్యులెవరో చెప్పలేదు. లోక్‌సభ ఎన్నికలలోగా ఆ కమిటీ నివేదిక అందచేస్తుందని కూడా భావించడం లేదు. కాబట్టి కొత్త జనాభా నియంత్రణ విధానమనేది మోడీ మూడవ దఫా పదవీ కాలంలో అమల్లోకి తీసుకురాబోయే ప్రాజెక్టుగా వుంటుందని భావించాల్సి వుంటుంది.

ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్న మతపరమైన అసమానతలకు, ముస్లిం జనాభా వేగంగా వృద్ధి చెందుతుండడంతో నెలకొన్న భయాందోళనలకు ఎలాంటి శాస్త్రీయమైన డేటా ఆధారం లేదు. 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, హిందూ (ఒక్కో మహిళకు 1.94 మంది పిల్లలు), ముస్లిం మహిళ (ఒక్కో మహిళకు 2.36 మంది పిల్లలు) ల్లో సంతానోత్పత్తి రేటులో తేడా కేవలం ఒక్కో మహిళకు 0.42 శాతంగా మాత్రమే వుంది. ముస్లిం మహిళల్లో సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతోంది. 1990-92లో మొదటిసారిగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చేసినపుడు ఇది 3.39గా వుండేది. ఇప్పుడు 2.36కి పడిపోయింది. గత రెండు దశాబ్దాల్లో కనిపించిన ధోరణిని చూసినట్లైతే, హిందువుల్లో సంతానోత్పత్తి రేటు 30 శాతం మేరకు తగ్గగా, ముస్లింలలో 35 శాతం మేర తగ్గింది. వాస్తవానికి, గత 20 ఏళ్ళలో చూసినట్లైతే హిందువుల్లో కన్నా ముస్లింలలో జనాభా వృద్ధి రేటు బాగా క్షీణించింది. బహుశా 2030కల్లా హిందూ-ముస్లిం మహిళల సంతానోత్పత్తి రేట్లు ఒకే రీతిలో వుండే అవకాశముంది.

జనాభా నియంత్రణపై బిజెపి-ఆర్ఎస్ఎస్ ఆలోచన, కొత్త జనాభా విధానం ఈ రెండూ పరస్పర విరుద్ధమైన ప్రేరణలను కలిగిస్తున్నాయి. ఒకవైపు, హిందూత్వవాదులు జనాభా పెరుగుదలను అరికట్టాలని కోరుకుంటున్నారు. అప్పుడే వర్ధమాన దేశం వనరులు ప్రజల అవసరాలకు సరిపోతాయని భావిస్తున్నారు. నరేంద్ర మోడీ 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేస్తూ 'జనాభా విస్ఫోటనం' తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో, మతపరమైన అసమానతలను అరికట్టేందుకు ముస్లిం జనాభా వృద్ధి రేటును కట్టడి చేయాల్సిన అవసరం వుందంటూ ఆర్ఎస్ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌కు సరిహద్దుల్లో గల అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో జనాభా మార్పుల గురించి ఆర్ఎస్ఎస్ ప్రత్యేకంగా ఆందోళన చెందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో, కొత్త జనాభా విధానానికి ముందస్తు సూచికను 2021లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. 'జనాభా విధానం 2021-2030' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. దాని ప్రకారం, వివిధ కమ్యూనిటీల మధ్య జనాభా సమతూకం వుండేలా చూసేందుకు హామీ కల్పించేలా ప్రయత్నాలు చేపడతారు. ఒక్కో కుటుంబానికి ఇద్దరు పిల్లలు వుండేలా ఈ డాక్యుమెంట్‌లో కొన్ని రాయితీలు, ప్రోత్సాహకాలతో ప్యాకేజీ ప్రతిపాదించారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లిం లబ్ధిదారుల విషయానికి వస్తే వీటిని ఆదిత్యనాథ్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని భావించవచ్చు. ఇక్కడ హిందూత్వ శక్తుల అసలు బాధ వేగంగా జనాభా పెరగడం గురించి కాదు. చొరబాట్లు, మత మార్పిడులను పరిశీలనలోకి తీసుకుంటే ముస్లిం జనాభా వృద్ధి రేటు అధికంగా వుందని భావించడం. అందువల్లే, హిందూత్వ ప్రాతిపదిక జనాభా విధానాన్ని రూపొందించడానికి కసరత్తు జరుగుతోందని అర్థమవుతోంది.

ప్రతి పదేళ్ళకోసారి జరగాల్సిన జనాభా లెక్కల నిర్వహణను మోడీ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేదో దీనివల్ల అర్థమవుతోంది. 2021లోనే జనగణన జరగాల్సి వుంది. కనీసం 2022లో కోవిడ్ తర్వాతనైనా లేదా 2023లోనైనా చేపట్టాల్సి వుంది. పౌరసత్వ హక్కులు సంపాదించుకోకుండా, భూములు కొనుగోలు చేయకుండా చొరబాటుదారులను నిలువరించేందుకు జాతీయ పౌర రిజిస్టర్‌ను రూపొందించాలని ఆర్ఎస్ఎస్-బిజెపి జోడీ భావిస్తోంది. జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఏర్పాటు చేయడం జాతీయ పౌరుల పట్టికను ఏర్పాటు చేసే దిశగా ప్రాథమిక చర్యగా వుంది. పౌరసత్వ (సవరణ) చట్టాన్ని ఆమోదించే సమయంలో జాతీయ పౌరుల రిజిస్టర్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. 2021 జనగణనలో జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఆధునీకరిస్తామని కూడా ప్రకటించింది.

అందువల్ల, తాము చెబుతున్న మతపరమైన అసమానతలను అరికట్టేందుకు కొత్త జనాభా నియంత్రణ విధానం ముసుగులో ముస్లిం జనాభాను వారు లక్ష్యంగా చేసుకుంటారు. జాతీయ జనాభా రిజిస్టర్, జాతీయ పౌరుల నమోదు ఆధారంగా మతపరమైన గుర్తింపుపై ఆధారపడి పౌరసత్వంపై అణచివేతలు అమలు చేస్తారు.

'భారతీయేతర' జనాభాను దిగ్గోయాలనే ఆర్ఎస్ఎస్ పథకం పకడ్బందీగా అమలవుతుంది. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నత స్థాయి కమిటీ ప్రకటన ముసుగులో దాగిన అసలైన ఉద్దేశమిదే.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కవిత్వం



వలస బాట

రెక్కలు ముక్కలు
చేసుకోవాలి
చెమట బిందువులు
పారించాలి
కూలీనాలి దొరకనప్పుడు
పస్తులుండాలి
కుళాయి నీళ్ల కోసం
కొట్టుకు చావాలి
మురికి కూపంతో
సావాసం చేయాలి
పని పాటల కోసం
ఎదురు చూడాలి
దినసరి భత్యం కోసం
దేవుళ్లాడాలి
ఎంత దూరమైన
పని కోసం వెళ్లి తీరాలి
ఎంతటి కష్టమైన
చేసి తీరాలి
మాయదారి
బతుకులంటూ వగచాలి
మా 'నుదిటి రాతలు'
ఇంతేనని సరిపెట్టుకోవాలి
గుప్పెడు మెతుకుల కోసం
వలస బాట పట్టాలి
నేటి పాలకుల 'పుణ్య'మిది.

- గాదిరాజు రంగరాజు
/న్యూ జెర్సీ నుండి/

మీ రచనలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

వందేళ్ల ప్రాజెక్టు.. మూడేళ్లలోనే కుంగింది

- డిజైన్,నాణ్యత లోపం, అవినీతే కారణం
- నీటిపారుదలపై తెలంగాణ అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల


మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వందేళ్ల సేవలందించాల్సిన మేడిగడ్డ ప్రాజెక్టు గత బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కారణంగా మూడేళ్లలోనే కుంగిపోయిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. డిజైన్, నాణ్యత లోపం, అవినీతి వల్లే మేడిగడ్డ దెబ్బతిందని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడా ఇంత అవినీతి జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నీటిపారుదల రంగంపై శ్వేతపత్రాన్ని శనివారం శాసనసభలో మంత్రి ఉత్తమ్ విడుదల చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ ప్రస్తుత పరిస్థితిని తెలియజేసేలా వీడియోను ప్రదర్శిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో రైతులకు ఏవిధంగా న్యాయం చేస్తామనేది ఆలోచించి ముందుకువెళతామని చెప్పారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ)తో మాట్లాడుతున్నామన్నారు. స్వతంత్ర భారతదేశంలో సాగునీటి రంగంలో ఇంత పెద్ద అవినీతి ఎక్కడా జరగలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు టెండర్లు, నిర్మాణం, ఇతర అంశాలను కాగ్ తప్పుబట్టిందని, ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని అన్నారు. రూ.1800 కోట్లతో టెండర్లు పిలిచి రూ.4500 కోట్లకు తీసుకెళ్లారని వివరించారు. ప్రణాళిక, పర్యవేక్షణ లోపం కారణంగానే మేడిగడ్డ దెబ్బతిందని ఎన్‌డిఎస్‌ఎ నివేదికలో స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీక్ మొదలైందని సభ దృష్టికి మంత్రి తీసుకొచ్చారు. ఈ బ్యారేజ్ కూడా కుంగేలా ఉందన్నారు. బ్యారేజీలో నీటిని కొంతమేర ఖాళీ చేయాలన్న ఎన్‌డిఎస్‌ఎ అధికారుల సూచన మేరకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణకు న్యాయపరంగా కృష్ణానది జలాల్లో 68 శాతం వాటా రావాల్సి ఉందని, కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 38 శాతం నీటి వాటాకే అంగీకారం తెలిపిందన్నారు. కెఆర్‌ఎంబికి ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తేలేదని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రాధాన్యతా క్రమంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది కొత్తగా ఏడు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు.

ఢిల్లీ నెహ్రూ స్టేడియంలో ప్రమాదం

- కూలిన తాత్కాలిక నిర్మాణం
- పలువురు కార్మికులకు గాయాలు

న్యూఢిల్లీ : దక్షిణ ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఇక్కడి తాత్కాలిక నిర్మాణం కూలిపోవడంతో పలువురు కార్మికులకు గాయాలయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న కనీసం 11 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన శనివారం ఉదయం 11 గంటలకు జరిగినట్లు పోలీసులు చెప్పారు. ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారి మాట్లాడుతూ.. 'స్టేడియంలో పండల్ (తాత్కాలిక నిర్మాణం) కుప్పకూలినట్టు ఫోన్ వచ్చింది. తొలుత శిథిలాల కింద నుంచి ఇద్దరిని రక్షించాం. అనంతరం మరో తొమ్మిది మందిని బయటకు తీసుకొచ్చాం. గాయపడిన వారిలో ఎక్కువ మంది కార్మికులు ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. "గేట్ నంబర్ 2 సమీపంలో వివాహ కార్యక్రమం కోసం పండల్ నిర్మిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తీసుకెళ్లారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టమూ జరగలేదు" అని చెప్పారు. పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, అంబులెన్స్‌లు సంఘటనా స్థలంలో ఉన్నాయని అధికారి తెలిపారు.

దొంగ నోట్ల ముఠా అరెస్ట్

- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
- రూ.75 వేల నకిలీ కరెన్సీ స్వాధీనం

ప్రజాశక్తి - రామచంద్రపురం (కోనసీమ జిల్లా)

దొంగనోట్లను ముద్రించి చలామణి చేస్తున్న ముఠాను రామచంద్రపురం పోలీసులు శనివారం పట్టుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.75 వేల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను డిఎస్‌పి బి.రామకృష్ణ మీడియాకు వివరించారు. ఆయన కథనం ప్రకారం... వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మొగలి గోపి, బోయి గోవిందరాజు, వాసంశెట్టి వీరభద్ర రమ్యులు, బాదుగుంటి వీర వెంకటరమణ నకిలీ నోట్ల ముద్రణ ప్రారంభించారు. వారి వద్ద నకిలీ నగదుతో పాటు ప్రింటర్, పెన్ డ్రైవ్, ల్యాప్‌టాప్, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న చల్లా నూకారెడ్డి, మీసాల అప్పలరాజు పరారీలో ఉన్నారని, త్వరలోనే వారిని అరెస్ట్ చేస్తామని డిఎస్‌పి తెలిపారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - కోటనందూరు (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం భీమవరపుకోట గ్రామానికి చెందిన ఉపాధి కూలీ పైల అప్పారావు (65) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఉపాధి పనికి వెళ్లిన తోటి కూలీలతో పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్, తోటి కూలీలు ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం తుని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అప్పారావు మృతి చెందారు. ఉపాధి కూలీ గుండెపోటు కారణంగా మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు.

ఎయుతో సంయుక్త ప్రాజెక్టులు నిర్వహించండి

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించాలని అమెరికాకు చెందిన ఈటాన్ రీసర్చ్ ల్యాబ్ సీనియర్ ప్రిన్సిపల్ ఇంజనీర్ డాక్టర్ విజయ్ భావరాజును ఎయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి ఆహ్వానించారు. శనివారం ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన విజయ్‌భావరాజు ప్రసాదరెడ్డితో భేటీ అయ్యారు. క్రిటికల్ టెక్నాలజీస్, ఎయు నిర్వహిస్తున్న స్టార్టప్‌లకు తాను అడ్వైజర్‌గా సేవలు అందిస్తానని సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ, పరిశోధనల్లో సంయుక్త భాగస్వామ్యంతో పనిచేయాలని ఆహ్వానించారు. వర్సిటీ తరఫున డాక్టర్ విజయ్ భావరాజును సత్కరించారు. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యార్థులనుద్దేశించి 'చాలెంజెస్ ఇన్ మోడరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఇన్ ద ఎమర్జింగ్ క్లైమేట్ ఇష్యూస్' అంశంపై ప్రసంగించారు. విభాగ ఆచార్యులతో పరిశోధన రంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జునరావు, బిఒఎస్ చైర్‌పర్సన్ ఆచార్య కె.రామసుధ పాల్గొన్నారు.

గీతంలో విదేశీ విద్యార్థుల సందడి

ప్రజాశక్తి -మధురవాడ (విశాఖపట్నం)

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యాన నిర్వహిస్తున్న అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం "సంయుక్త- 24"లో శనివారం వివిధ విద్యా సంస్థల నుంచి హాజరైన విదేశీ విద్యార్థులు సందడి చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తమ దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేషధారణతో ఇచ్చిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. అంతకు ముందు గీతం హాస్పిటాలిటీ విభాగం ఆధ్వర్యాన విదేశీ విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ దేశాల వంటకాల ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులను ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ఉగాండ దేశపు విద్యా క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ కమిషనర్ డాక్టర్ బి.టైగానుడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.కిషన్, స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ బాలకుమార్ పాల్గొన్నారు.

FIVE STAR Business Finance Limited

ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : కొత్త నం.27, పాత నం.4, టయ్‌లోర్స్ రోడ్డు, కిల్పాక్, చెన్నై-600010.
విజయవాడ శాఖ : డో.నం.40-27-41, అలంకార్ స్వీట్స్ అండ్ బేకరీ ఎదురు, పిన్నమనేని పాలీ క్లీనిక్ రోడ్డు, విజయవాడ.

సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క ఎస్/13(4) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **11.02.2023** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పిలువబడిన క్రింద ఇక్కడ వివరించబడిన రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులు నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న **రూ.47,49,116/- (నలభై ఏడు లక్షల నలభై తొమ్మిది వేల ఒక వందా పదహారు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని తెలపడమైనది.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, **రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు** ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువసంతకందారు అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13 సబ్ సెక్షన్(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని **13 ఫిబ్రవరి, 2024వ** తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్**కు పేర్కొన్న మొత్తం దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

లోన్ నంబర్	రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
LA390056	1. ఏడి దామోదర్, 2. ఏడి సత్యవతి	11-02-2023	13-02-2024	రూ.47,69,116/- 10-02-2023 నాటికి మరియు దానిపై వడ్డీ.

స్థిరాస్తి యొక్క షెడ్యూల్ మరియు వివరణ : కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ సిటీ, విజయవాడ (అర్బన్), కొత్తపేట, ఆంజనేయ వాగు వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం మరియు భవనం బేరింగ్ ప్లాట్ నం.110, పాత డో.నం.9-40-13, కొత్త డో.నం.9-40-13ఎ, పాత ఆర్.ఎస్.నం.40/1ఎ/1ఎ/1ఎ, కొత్త ఆర్.ఎస్.నం.40/1ఎ/1ఎ/1, ఎల్.పి.నం.15/89, రెవెన్యూ వార్డు నం.1, పాత మున్సిపల్ వార్డు నం.4, కొత్త మున్సిపల్ వార్డు నం.9, పాత మూల్యాంకనం నం.2357ఎ/2, కొత్త మూల్యాంకనం నం.26400, స్థలం కొలిచే పరిధి 32 చ.గ.లు. లేదా 26 చ.మీ.లు. లేదా 288 చ.అ.లు. సైట్ మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి దాబా తో గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులతో పాటు అందులో జోడించబడిన అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : ఉత్తరయు** : జి.రాఘవమ్మ ఆస్తి, **దక్షిణం** : ఎ.సీతా మహాలక్ష్మి ఆస్తి, **తూర్పు** : రోడ్డు, **పడమర** : ఎ.నాగేశ్వరరావు ఆస్తి.

పైన పేర్కొన్న ఆస్తి కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా మరియు విజయవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, ఆంధ్రప్రదేశ్ లో ఉంది.

ప్రదేశం: విజయవాడ
తేది: 14.02.2024
సం/- అధీకృత అధికారి,
మెసెర్స్ ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున.

Piramal Capital & Housing Finance

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో డిహెచ్ఎఫ్ఎల్)
జాతీయ కార్యాలయం: పిసిహెచ్ఎఫ్ఎల్, హెచ్‌డిఐఎల్ టవర్స్, బి-వింగ్ 6వ అంతస్తు అనంత్ కనేకర్ మార్గ్, బాంద్ర (తూర్పు), ముంబాయి-400051
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్-1, 2 మరియు 8, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016, తెలంగాణ.

అనుబంధం IV రూల్ 8(1) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న మొత్తాన్ని 60 రోజులలోగా చెల్లించవలెనని రుణగ్రహీత(లు)/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీత తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, సదరు రూల్స్‌లోని 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఆధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు పిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క తనఖాకు లోబడి ఉంటాయని తెలపడమైనది.

క్ర.సం	రుణగ్రహీతలు/హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.	శాఖ పేరు : గుంటూరు APP ID & LOAN CODE:- 01561210&10600001144 అంకరాజు ఉపతల ప్లాట్ నం.75, డో.నం.306, ఎన్ఆర్.గురుకుల్ స్కూల్ శ్రీ భ్రమర ఐకాన్ సిటీ, తాడికొండ గ్రామం, పెద్దపరిమి రోడ్డు వద్ద, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522236. అంకరాజు ఉపతల హౌ.నం.3 383, గంగమెయిన్ కెపిఐఎల్ వీధి, కెలంబక్కం కాంచిపురం, తమిళనాడు, ఇ బి కార్యాలం వద్ద చెన్నై, చెన్నై తమిళనాడు 603103. అంకరాజు ఉపతల ఎరిక్సన్ ఇండియా గ్లోబల్ సర్వీసెస్ లిమిటెడ్., 8వ ఫ్లాట్ బ్లాక్ సి, ఎస్‌పి ఎన్‌ఫో సిటీ 4డి, ఎమ్‌జి సాలాజ్, కందంచావడి, పెరుంగుడి ఎస్ పి ఇన్‌ఫోసిటీ వద్ద, పెరుంగుడి చెన్నై తమిళనాడు-600096. భార్గవి పుషాడపు హౌ.నం.3 383, గంగమెయిన్ కెపిఐఎల్ వీధి, కెలంబక్కం కాంచిపురం, తమిళనాడు, ఇ బి కార్యాలం వద్ద చెన్నై, చెన్నై తమిళనాడు 603103.	ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ ప్లాట్ నం.75, డో.నం.306, ఎన్ఆర్.గురుకుల్ స్కూల్ శ్రీ భ్రమర ఐకాన్ సిటీ, తాడికొండ గ్రామం, పెద్దపరిమి రోడ్డు వద్ద, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522236. ఉత్తరం : ప్లాట్ నం.74, దక్షిణం : ప్లాట్ నం.76, తూర్పు : రోడ్డు, పడమర : ప్లాట్ నం.78.	రూ.10,43,949/- కొరకు 30-జూన్-21	14-ఫిబ్రవరి-2024

ప్రదేశం : గుంటూరు
తేది : 17.02.2024
అధీకృత అధికారి, పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

MOTILAL OSWAL HOME LOANS

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ నంబర్ : U65923MH2013PLC248741
కార్పొరేట్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్డు, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. ఇ మెయిల్ : hfquery@motilaloswal.com
శాఖా కార్యాలయం : అరండల్‌పేట, 15/3, 1వ అంతస్తు, ఆధార్ కార్డ్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ పైన, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్.
సంప్రదించాల్సిన నం.: పివిఆర్ సుబ్రమణ్యం-9372705039

ఇ-వేలం కమ్ విక్రయం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 నియమాలతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తు(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం విక్రయ ప్రకటన.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులు ఏవైతే, మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిని రియలైజేషన్ తేదీ వరకు ఇందు దిగువ పేర్కొన్న బకాయిలు మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలను రికవరీచేయుట కొరకు, ఇందు దిగువ పేర్కొన్న తేదీ మరియు సమయంన **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది ఇందు దిగువ కూడా పేర్కొనబడినవి:

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/లోన్ ఎకౌంట్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ఇఎమ్‌డి మరియు ఇఎమ్‌డి సమర్పణకు చివరి తేది	ఇ-వేలం తేది మరియు సమయం
LAN: LXGUN00317-180052398 శాఖ : గుంటూరు రుణగ్రహీత : వెంకటేష్ దోరడ్ల, సహ రుణగ్రహీత : దోరడ్ల చలపతిరావు	24.05.2019 / రూ.15,08,605/- (పదిహేను లక్షల ఎనిమిది వేల ఆరు వందల ఐదు రూపాయలు మాత్రమే)	డో.నం.361, రెడ్డి పాలెం, గ్రామ పంచాయతీ శివారు, మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001	రిజర్వు ధర: రూ.12,50,000/- (పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి : రూ.1,25,000/- (ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది : 08-03-2024	09-03-2024, సమయం: మ.01.30 గం. నుండి 2.00 గం. (ప్రతిసారి 5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)

ఇ-వేలం షరతులు మరియు నియమాలు :
1. వేలం బిడ్ పత్రం యొక్క తదుపరి నియమాలు మరియు షరతుల ప్రకారం మరియు దానిలో ప్రవేశపెట్టిన విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డరుదారులు బిడ్ పత్రాలు, ఇ-వేలంలో పెట్టబడు సెక్యూర్డ్ అసెట్ వివరాలు మరియు బిడ్‌ఫారం ఏదైతే ఆన్‌లైన్ దాఖలుచేయబడునో దాని కొరకు బిడ్డరుదారులు వెబ్ పోర్టల్ : https://BestAuctionDeal.com ను సందర్శించగలరు. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: M/s. GlobeTech Infosystems Private Limited ద్వారా వెళ్లవచ్చు. ఆసక్తి గల కొనుగోలుదారులు అదే పోర్టల్‌లో వేలం నిబంధనలు మరియు షరతులు మరియు ప్రక్రియ ద్వారా వెళ్లవచ్చు మరియు పివిఆర్ సుబ్రమణ్యం-9372705039 సంప్రదించవచ్చు. పైన పేర్కొన్న వివరాలు వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి మరియు వారి కేంద్ర హెల్ప్ లైన్ డెస్క్ : +91 98100 89933, +91 124 44 70 855, ఇ మెయిల్ ఐడి : Care@BestAuctionDeal.com సంప్రదించవచు.

ప్రదేశం: గుంటూరు
తేది: 18.02.2024
సం/- అధీకృత అధికారి,
(మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)
*అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: చోళాక్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

స్వాధీనతా ప్రకటన (అనుబంధం-4) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించమని రుణగ్రహీతలు (**దిగువ పేర్కొన్న పేర్లు మరియు చిరునామాలకు**) మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదినాటి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13 యొక్క వాప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు .ప్రధానంగా పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి వాంటుంది. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) నియమాలను రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

క్ర.సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరాలు	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెం.లు: HL050DA000011681 అలీ అస్గర్ మహమ్మద్ అబీదా **ఇరువురి నివాసం:** ఇ.నెం.3-156, మసీద్ దగ్గర, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్-521175. మహమ్మద్ అబీదా, ఇ.నెం.3-156, మసీద్ దగ్గర, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్-521175 **మరియు ఇక్కడకూడా:** సర్వేనెం.279/1 & 282, ఇ.నెం.10-340, ప్లాట్ నెం:9, 10& 11(పార్ట్) జగ్గయ్యపేట టౌన్ & మునిసిపాలిటీ లిమిట్స్, కృష్ణా జిల్లా, సత్యనారాయణ పురం, శివాలయం దేవాలయం దగ్గర, జగ్గయ్యపేట-521175	20-11-2023	18.11.2023 నాటికి రూ.26,17,052/- (రూపాయలు ఇరవైఆరు లక్షల పదిహేడువేల యాభైరెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	జగ్గయ్యపేట టౌన్ & మునిసిపాలిటీ లిమిట్స్, కృష్ణా జిల్లా, దగ్గరలోని డోర్ నెం.10-340 వద్దగల 267.31చ.గ.ల పూర్తి సింగిల్ విస్తీర్ణంలో 187.5చ.అలు మరియు 79.81చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నెం.279/1& 282లోని నివాసిత ఇల్లు మరియు దీని వ్యవసాయేతర ఆస్తి. యూనిట్ సరిహద్దులు: తూర్పు: కేత రాజు వెంకట్రామణ రావు స్థలం, దక్షిణం: డి.వెంకటేశ్వర్లు ప్లాట్ నెం.11 పార్ట్, పడమర: 24 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 24 వెడల్పు రోడ్డు.	స్వాధీనతా తేది : 14-02-2024

తేది: 14-02-2024
ప్రదేశం: క్రిష్ణ
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
అధీకృత అధికారి,

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **21.03.2024** తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, తెనాలి బ్రాంచి
ఫోన్స్: 08644-225396, 225386 (G), 7207924434 (BM), 7207924435 (ABM)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) శ్రీమతి దేవిశెట్టి సౌజన్య మరియు **2) శ్రీ దేవిశెట్టి బసవపున్నయ్య, ఇరువురు వ.నెం.(1) మరియు (2) చిరునామా:** మోదుగుల కోటయ్య ఇల్లు, యాదవుల బజారు, మెయిన్‌రోడ్డు, సంగంజాగర్లమూడి గ్రామము, తెనాలి మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. **నిర్మాణాత్మక స్వాధీనత తేది:** 11.10.2023. **బకాయి మొత్తం: TERM LOAN A/c No. 7847001600006501** క్రింద **రూ.23,39,674.22/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) + 05.02.2024 నుండి వడ్డీ** మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా.
ఆస్తి యొక్క వివరము: ఆంధ్రప్రదేశ్-522213, గుంటూరు జిల్లా, తెనాలి మండలం, సంగంజాగర్లమూడి గ్రామము మరియు పంచాయతీ, తెనాలి నుండి గుంటూరు పోవు రోడ్డు దగ్గర, గుంటూరు బస్టాప్ దగ్గర, వార్డు నెం.7, డి.నెంబర్లు.115/2 & 115/3 నందు **శ్రీమతి దేవిశెట్టి సౌజన్య పేరునగల** 387.20 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి మార్గము; **దక్షిణం:** ఎ.వెంకటరావు యొక్క ఆస్తి; **పడమర:** పాలడుగు వెంకటేశ్వర్లు & ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** ఉల్లి పద్మ, భర్త: ముక్కంటి యొక్క ఆస్తి. **అక్షాంశము: 16.24164775 N రేఖాంశము: 80.58164338 E.**

రిజర్వుధర: రూ.23,00,000/- (అక్షరాల ఇరవై మూడు లక్షల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.2,30,000/- (అక్షరాల రెండు లక్షల ముప్పై వేల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 21.03.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు **www.auctionbazaar.com** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 20.03.02024న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.**, 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999 (శ్రావణ్ జి), 9581498999 (హర్షిణి.ఎ), 8370969696 (బి.శివరామకృష్ణ), Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 16.02.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking — సిండికేట్ Syndicate

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-520002
ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **M/s సీ పెరల్స్ ఇండస్ట్రీస్, పార్టనర్లు: శ్రీమతి జగ్గవరపు ప్రగతి, భర్త: జె. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ జగ్గవరపు చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి: పుల్లా రెడ్డి, శ్రీ తక్కెళ్లపాటి వెంకన్న బాబు, తండ్రి: టి. రామమోహన్ రావు, శ్రీమతి దుగ్గి రాధిక, భర్త: కోటిరెడ్డి, శ్రీమతి మండపాటి సుష్మ, భర్త: కిషోర్ రెడ్డి గార్లు** చెల్లించవలసిన బకాయి రూ. **1410.39 లక్షలు + వడ్డీ, ఖర్చులు కలిపి** మొత్తంను రాబట్టుకొనుటకు **కెనరా బ్యాంక్ బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారిచే** లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది 19.03.2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే** ప్రాతిపదికన **విక్రయించబడునని** యావన్మంది ప్రజానీకానికి, ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు

ఇ-వేలం తేది & సమయం: 19-03-2024, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, విజయవాడ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ వారి అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0006682 వారికి తేది: 16.03.2024, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. **1224/2008:** మెస్సర్స్ **పెరల్ ఆక్వా ఇండస్ట్రీస్,** మేనేజింగ్ పార్టనరు: జగ్గవరపు ప్రగతి, భర్త: చంద్రశేఖర్ రెడ్డి పేరునగలదు. కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, సూరంపల్లి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ALEAP ఇండస్ట్రీయల్ ఎస్టేట్, సర్వే నెం. 372, 369/2, 371,369, 368, 369/1,2 371, 369/1, 368, ఫ్లాట్ నెం.87 నందు 953.45 చ॥గ॥ లేదా 800.898 చ॥మీ॥ ఖాళీ స్థలం మరియు అందులోని గ్రౌండ్ మరియు 1వ అంతస్తు, 2వ అంతస్తు కలిగిన ఇండస్ట్రీయల్ బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో. **హద్దులు డీడ్ ప్రకారం**
రిజర్వు ధర రూ. 149.90 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 14.99 లక్షలు

ఆస్తి నెం.2: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. **7639/2007:** మెస్సర్స్ **పెరల్ ఆక్వా ఇండస్ట్రీస్,** పార్టనరుః జగ్గవరపు చంద్రశేఖర్ రెడ్డి. మరియు సి. హెచ్. దుర్గామల్లేష్ పేరునగలదుః రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ ఎస్ఆర్ఒ, ఖుత్బుల్లాపూర్ మండలం, బౌరంపేట గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 34, మొత్తం విస్తీర్ణం 0.07 గుంటలు లేదా 0.07 హెక్టార్లు ఖాళీ భూమి (వ్యవసాయేతర భూమిగా మార్చబడినది). **హద్దులు డీడ్ ప్రకారం**
రిజర్వు ధర రూ.72.00 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 7.20 లక్షలు

ఆస్తి నెం.3: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. **1129/2006** ప్రకారం **శ్రీమతి మండపాటి కిషోర్ రెడ్డి, తండ్రిః రామిరెడ్డి పేరునగలదు.** రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ మరియు గ్రామం, ఫేజ్-VI, కెపిహెచ్‌బి కాలనీ, సర్వే నెం. 1009, ఫ్లాట్ నెంలు. 321, 322 మరియు 323, మొత్తం 1217.1 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు వాటా 40 చ॥గ॥ వాటాతో "జెవికె రెసిడెన్సీ" మూడవ అంతస్తులో 1465 చ॥అ॥ అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నెం. 301. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర రూ. 54.00 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 5.40 లక్షలు

ఆస్తి నెం.4: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. **7575/2008:** మెస్సర్ **పెరల్ ఆక్వా ఇండస్ట్రీస్ పార్టనర్లుః సిహెచ్ సులోచన మరియు ఎమ్. సుష్మ** పేరునగలదుః ఖుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఒ, రంగారెడ్డి జిల్లా, ఖుత్బుల్లాపూర్ మండలం, బౌరంపేట గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 34, మొత్తం 393.25 చ॥గ॥ లేదా 378.75 చ॥మీ॥ విస్తీర్ణం గల బహిరంగ భూమి. **హద్దులు డీడ్ ప్రకారం.**
రిజర్వు ధర రూ. 31.00 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 3.10 లక్షలు

ఆస్తి నెం.5: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.**12566/2010:** మండపాటి కిషోర్ రెడ్డి, తండ్రిః రామిరెడ్డి పేరునగలదుః రంగారెడ్డి జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఖుత్బుల్లాపూర్ సబ్ జిల్లా, ఖుత్బుల్లాపూర్ మండలం, బౌరంపేట గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 34 లోని ఎ.0-10.75 గుంటలు లేదా 1300.75 చ॥గ॥ భూమి (డాక్యుమెంట్ ప్రకారం 1300.75 చ॥గ॥). రోడ్డు కొరకు తీసివేసిన తరువాత 1040.60 చ॥గ॥ వాల్యూషన్ కొరకు ఉద్దేశించినది మొత్తం విస్తీర్ణం 1040.60 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర రూ. 98.00 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 9.80 లక్షలు

ఆస్తి నెం.6: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. **7877/2006:** జగ్గరవపు చంద్రశేఖర్ రెడ్డి తండ్రిః పుల్లారెడ్డి పేరునగలదుః షాద్‌నగర్ ఎస్ఆర్ఒ, మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తూరు మండలం, వీర్లపల్లి గ్రామం, సర్వే నెం. 403/A, మొత్తం విస్తీర్ణం ఎ. 2-00 గుంటలులో మెట్రో సిటీలోనున్న 400 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. 235. **హద్దులు డీడ్ ప్రకారం.**
రిజర్వు ధర రూ. 10.80 లక్షలు — ఇ.ఎం.డి : రూ. 1.08 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 12.03.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695.
✻ బ్యాంకుకు తెలిసిన/తెలియని, బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి & తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

తేది: 16.02.2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ✦ DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా : 40-5-9/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. ఫోన్ : 0866-2474781 / 2481731. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్వాధీనత ప్రకటన
(for immovable property) [(Rule 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి మరియు పూర్తి చెల్లింపు వరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా దిగువ వివరించిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు.
ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరాంచిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

నెం.	ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు	ఆస్తి వివరములు	డిమాండ్ నోటీసు తేది.	బకాయి మొత్తం
1	శ్రీమతి టి. మణి (అప్లికెంట్) మరియు శ్రీ టి. చక్రవర్తి (సహ అప్లికెంట్) మరియు శ్రీ ఎస్. నరేష్ (హామీదారు)	కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, గొల్లపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం. 570/4 మరియు 570/6 వద్ద మొత్తం 477.79 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త వాటా 25 చ॥గ॥లతో పాటు సాయి కృప రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 650 చ॥అ॥లు, కామన్ ఏరియా 80 చ॥అ॥ మరియు 2 వీలర్ పార్కింగ్ ఏరియా 30 చ॥అ॥లతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎఫ్-6కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **పడమర** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఫ్లాట్ నెం. ఎఫ్-5, **ఉత్తరం** : శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు** : కొల్లి కృష్ణ కుమారి గారి ఆస్తి, **దక్షిణం** : పిన్నమనేని పద్మావతి గారి ఆస్తి, **పడమర** : పంచాయితీ బజారు, **ఉత్తరం** : బరతులా సీతారామయ్య గారి ఆస్తి.	01-12-2023	రూ. 13,49,669/- స్వాధీనత నోటీసు తేది 17-02-2024
2	శ్రీమతి చావలి సుభద్రదేవి (అప్లికెంట్) మరియు శ్రీ చావలి ప్రసాద్ (సహ అప్లికెంట్)	ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 569/1, డి.నెం. 4-129 వద్ద మొత్తం 532 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త వాటా 30 చ॥గ॥లతో పాటు సాయి కృష్ణ రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 720 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥ మరియు పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, **పడమర** : శూన్యాకాశము, **దక్షిణం** : శూన్యాకాశము, **ఉత్తరం** : కారిడార్. **స్థలమునకు హద్దులు : తూర్పు** : జాయింట్ పాత్ వే, **పడమర** : బజారు, **దక్షిణం** : కె. పాపారావు గారి ఆస్తి, **ఉత్తరం** : బజారు.	01-12-2023	రూ. 18,53,091/- స్వాధీనత నోటీసు తేది 17-02-2024
3	శ్రీ రమణ పున్నాన (అప్లికెంట్) మరియు శ్రీమతి పున్నాన కల్యాణి (సహ అప్లికెంట్)	కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు, ఆర్.ఎస్.నెం. 79/9 వద్ద మొత్తం 170.4 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త వాటా 18.933 చ॥గ॥లతో పాటు బాల రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 534 చ॥అ॥లు, కామన్ ఏరియా 146 చ॥అ॥ మరియు టు వీలర్ పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్. [illegible]	01-12-2023	రూ. 17,52,660/- స్వాధీనత నోటీసు తేది 17-02-2024

సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేసుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలపై ఋణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది. [illegible]
తేది : 17-02-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లి.



3 నుంచి బాలల సినీ ఉత్సవం

ప్రజాశక్తి-విజయనగరం కోట

విజయనగరంలో తొలిసారి బాలల సినీ ఉత్సవం (చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్) నిర్వహించనున్నట్లు ఎన్‌సిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఉదయం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవం కోసం ఒక కమిటీ వేశారని, కమిటీకి తాను ఛైర్మన్‌గా, మండా రవి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా, నారాయణ నిత్య, దవళ వెంకటరావు కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. మార్చి 3 నుంచి 15వరకు కామెడీస్ ఆఫ్ చార్లీ చాప్లిన్ అనే పేరుతో బాలల సినీ ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవం రోటరీ క్లబ్ ఫోర్ట్, విజయనగరం ఫిలిం సొసైటీ, ఎన్‌సిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండా రవి, రోటరీక్లబ్ ఫోర్ట్ అధ్యక్షులు డాక్టర్ సంతోష్, సెక్రటరీ అభిషేక్, రిక్కీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నా 'నో'...!

- నానో యూరియాపై రైతుల విముఖత
- ఆర్‌బికె, సొసైటీల్లో విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి
- యూరియాకు సరికాదంటున్న రైతులు
- పూర్తిసాంకేతిక అనుమతులు రాకుండా మార్కెట్లోకంటూ విమర్శలు
- ఖరీఫ్‌లో అమ్మకాలకు 2,500 బాటిల్స్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నానో యూరియాను రైతులకు బలవంతంగా అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్‌బికె, సొసైటీల్లో విక్రయాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ఎరువుల బస్తాలు కావాలంటే నానో యూరియా బాటిల్స్ కొనుగోలు చేయాలని నిబంధనలు పెడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. యూరియా ఎరువుకు నానో ప్రత్యామ్నాయం కాదంటూ రైతులు నొక్కి చెబుతున్నారు. పూర్తిస్థాయి సాంకేతిక అనుమతులు లేకుండా నానో యూరియాను మార్కెట్లోకి తెచ్చారన్న విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

వ్యవసాయ రంగంలో యూరియా ఎరువుకు బదులుగా లిక్విడ్ రూపంలోని నానో యూరియా వాడలంటూ కేంద్రం ప్రభుత్వం రైతులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. నానో యూరియా వాడేందుకు రైతులు తీవ్ర విముఖత వ్యక్తం చేస్తున్నా లక్ష్య పెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా రైతాంగంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. జిల్లా రైతులు ఎక్కువగా పలుకులుగా ఉన్న యూరియానే వ్యవసాయంలో వాడతారు. యూరియా ఎరువుకు ఇస్తున్న సబ్సిడీ నుంచి తప్పుకోవాలని మోడీ సర్కార్ ఆలోచనకు దిగింది. లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియాను మార్కెట్లోకి తెచ్చింది. దీనికి పూర్తిస్థాయిలో సాంకేతిక అనుమతులు రాకుండానే మార్కెట్లోకి తెచ్చారనన్న



విమర్శలు సైతం ఉన్నాయి. లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియా అర లీటర్ బాటిల్స్ రూపంలో మార్కెట్లోకి తెచ్చారు. ఎకరాకు ఒక బాటిల్ వాడితే సరిపోతుందని, అవసరమైతే మాత్రమే మరో బాటిల్స్ ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 16 లక్షల ఎకరాల్లో వ్యవసాయ సాగు సాగుతోంది. వరి, పామాయిల్, మామిడి, పొగాకు, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలను రైతులు పండిస్తున్నారు. వ్యవసాయ సాగులో యూరియా ఎరువుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. వరిసాగులో కనీసంగా ఎకరాకు రెండు బస్తాల వరకూ ప్రతి సీజన్‌లో రైతులు వినియోగిస్తారు. ఉద్యానవన పంటల్లో మరింత ఎక్కువగా యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుంది. నానో యూరియా వద్దని రైతులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మార్కెఫెడ్ ద్వారా ఏటా సహకార సంఘాలు (సొసైటీలు), ఆర్‌బికెలకు టార్గెట్లు పెట్టి అప్పగిస్తోంది. దీంతో సొసైటీ సిబ్బందికి ఏం చేయాలో తెలీక రైతులకు అంటగట్టేందుకు అనేక నిబంధనలు తెరపైకి తెస్తున్నారు. సొసైటీలు, ఆర్‌బికెల్లో యూరియాతోపాటు, డిఎపి వంటి ఇతర ఎరువులు కొనుగోలు చేసే రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. గడిచిన ఖరీఫ్‌లో జిల్లాలో 2,500 నానో యూరియా బాటిల్స్‌ను మార్కెఫెడ్ ద్వారా సొసైటీలకు, ఆర్‌బికెలకు ఇచ్చారు. రైతులు నానో యూరియా వాడేందుకు ఇష్టపడకపోవడంతో చాలా చోట్ల నిల్వ ఉండిపోయినట్లు తెలిసింది. రబీలో వాటిని, కొత్తగా మరికొన్ని బాటిల్స్ అంటగట్టాలని చూస్తున్నారు. నానో యూరియా అర లీటర్ బాటిల్ ఖరీదు రూ.200 ఉంది. యూరియా బస్తా ఖరీదు రూ.260 పలుకుతోంది. పలుకుల యూరియా వాడేందుకు మాత్రమే రైతులు మక్కువ చూపుతుండడంతో నానో యూరియా విక్రయాలు సాగడం లేదు. దీంతో రైతులపై ఒత్తిడి తెచ్చి మరీ నానో యూరియా విక్రయించేందుకు తెగ ఆరాటపడుతున్నారు. నానో యూరియాకు సంబంధించి పూర్తిస్థాయిలో అనుమతులు వచ్చాయో లేదో ఇప్పటికీ స్పష్టత లేకుండా పోయింది. ఈ యూరియా వాడకంపై తమపై ఒత్తిడి తీసుకురావొద్దంటూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకుంటుందో లేదో చూడాల్సి ఉంది.

IDBI BANK
CIN: L65190MH2004GOI148838
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీసు, # 9-14-15, పైడా ఛాంబర్స్, 1వ అంతస్తు, వి.ఐ.పి.రోడ్, సిరిపురం, విశాఖపట్నం, పిన్ : 530003, ఆంధ్రప్రదేశ్.

ముందస్తు అమ్మకం - ప్రకటన

ఋణగ్రహీత మరియు తనఖాదారు : 1) శ్రీమతి శ్యామల మాధవి లత, భర్త : రాజశేఖర్ రెడ్డి గుంటక, ఇంటి నెం.3-25, కుందేరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521245. ఋణగ్రహీత : 2. శ్రీ శ్యామల నవీన్ కుమార్ రెడ్డి, జిపిఏ హోల్డర్ ఆఫ్ శ్రీమతి ఎస్. మాధవి లత, తండ్రి : శ్యామల బ్రహ్మానంద రెడ్డి, ఇంటి నెం.3-25, కుందేరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521245. ఋణగ్రహీత : 3. శ్రీ గుంటక రాజశేఖర్ రెడ్డి, 1-9, గూడవల్లి, నిడమనూరు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104.

1) పైన తెలిపిన రుణగ్రహీత మరియు తనఖాదారులు మరియు/లేదా హామీదారులు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఐడిబిఐ బ్యాంకుకు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తికి సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")తో చదవబడు విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("ఐడిబిఐ బ్యాంక్") యొక్క అధీకృత అధికారి (ఎఒ) చర్యలు తీసుకున్నారు.
ఆస్తి యజమాని మరియు తనఖాదారు : శ్రీమతి శ్యామల మాధవి లత
కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, షెడ్యూలు ఎ : ప్లాటు నెం.1 నందు విస్తీర్ణం 470 చ॥గ॥లు. షెడ్యూలు బి : ప్లాటు నెం.2 నందు విస్తీర్ణం 191 చ॥గ॥లు, షెడ్యూలు సి : ప్లాటు నెం.3 నందు విస్తీర్ణం 196 చ॥గ॥లు. షెడ్యూలు డి : ప్లాటు నెం.4 నందు విస్తీర్ణం 201 చ॥గ॥లు. షెడ్యూలు ఇ : ప్లాటు నెం.5 నందు విస్తీర్ణం 206 చ॥గ॥లు. మొత్తం 1264 చ॥గ॥లు లేదా 1056.86 చ॥మీ॥లు ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : బి.బి గూడెం నుండి కొండపావులూరు రోడ్, దక్షిణం: సాదం రామారావు మొ॥వారి భూమి, పడమర : ప్లాటు నెం.6 నందు స్థలం, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
షెడ్యూలు-ఎ : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, ప్లాటు నెం.1 నందు విస్తీర్ణం 470 చ॥గ॥లు. ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : 70-0' వెడల్పు గల రోడ్‌తో కెనాల్స్, దక్షిణం: సాదం రామారావు మరియు ఇతరులు ఆస్తి, పడమర : ప్లాటు నెం.2, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
షెడ్యూలు-బి : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, ప్లాటు నెం.2 నందు విస్తీర్ణం 191 చ॥గ॥లు. ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.1, దక్షిణం: సాదం రామారావు మరియు ఇతరులు ఆస్తి, పడమర : ప్లాటు నెం.3, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
షెడ్యూలు-సి : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, ప్లాటు నెం.3 నందు విస్తీర్ణం 196 చ॥గ॥లు. ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.2, దక్షిణం: సాదం రామారావు మరియు ఇతరులు ఆస్తి, పడమర : ప్లాటు నెం.4, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
షెడ్యూలు-డి : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, ప్లాటు నెం.4 నందు విస్తీర్ణం 201 చ॥గ॥లు. ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.3, దక్షిణం: సాదం రామారావు మరియు ఇతరులు ఆస్తి, పడమర : ప్లాటు నెం.5, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
షెడ్యూలు-ఇ : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ, పురుషోత్తపట్నం శివారు, వెంకట నరసింహపురం గ్రామం, ఆర్ఎస్ నెం.65/4, 65/5, ఎల్.పి నెం.37/2012/VJA, ప్లాటు నెం.5 నందు విస్తీర్ణం 206 చ॥గ॥లు. ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.4, దక్షిణం: సాదం రామారావు మరియు ఇతరులు ఆస్తి, పడమర : ప్లాటు నెం.6, ఉత్తరం : 40.0 అ॥ల వెడల్పు గల రోడ్.
2) దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తిని విక్రయించాలని ప్రతిపాదించినారు మరియు ఆ ప్రకారం రూల్స్ లోని రూల్స్ 8(6) మరియు 9(1) నిబంధన ప్రకారం తేది: 25.01.2024 గల అమ్మకము ప్రకటన రిజిస్టర్ పోస్టు ద్వారా రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు పంపబడింది. అయితే సదరు నోటీసు గ్రహీతలందరికి అందజేయబడలేదు. అందువలన రూల్స్ లోని 8(5)ని అనుసరిస్తూ ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.
3) రూల్స్ లోని రూల్ 8(5)లో పేర్కొన్న ఏవేని విధానాలను అనుసరించడం ద్వారా ఈ నోటీసు తేది నుండి 15 రోజుల తరువాత పైన తెలిపిన స్థిరాస్తి అమ్మబడుతుందని గమనించగలరు.
4) అయితే రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు ఐడిబిఐ బ్యాంక్ నుంచి రుణగ్రహీతచే వినియోగించుకోబడిన రుణముల నిమిత్తం చెల్లించవలసిన బకాయి మొత్తాలు తేది.01.01.2024 నాటికి రూ.64,28,328.98 (అక్షరాల అరవై నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) ఏవేని వ్యయములు ఉంటే వాటితో సహా మరియు చెల్లింపు/వసూలు తేదీ వరకు చక్రవడ్డీతో ఒప్పంద రేట్ల వంతున తేది: 02.01.2024 నుంచి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ చెల్లించి పైన తెలిపిన కాలవ్యవధిలోగా పైన తెలిపిన స్థిరాస్తిని తిరిగి స్వాధీనము చేసుకోవలసిందిగా కోరడమైనది.
5) ఒక వేళ రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు ఈ నోటీసు తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించవలసిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైతే, దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తి అమ్మకముతో ముందుకుసాగి స్వేచ్ఛ కలిగి ఉంటారు.

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 17.02.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

చేనేత సంఘాల సమస్యలు పరిష్కరిస్తాం

- ఆప్కో ఎమ్‌డి పావనమూర్తి

ప్రజాశక్తి- పొందూరు (శ్రీకాకుళం)

చేనేత సంఘాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆప్కో ఎమ్‌డి ఆర్.పావనమూర్తి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలోని సాయిబాబా చేనేత సహకారి సంఘాన్ని, ఎఎఫ్‌కెకె సంఘాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పావనమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల్లో పేరుకుపోయిన సరుకులను కొనుగోలు చేయడంతో పాటు సంఘాలకు బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకొంటామని అన్నారు. గతేడాది డిసెంబరు వరకూ చేనేత సహకార సంఘాలకు ఉన్న బకాయిలను చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు సరిపడ్డ స్కూల్ యూనిఫారాలను ఉత్పత్తి చేయడానికి తగినంత మంది కార్మికులు లేరని, స్కూల్ యూనిఫారాలు తయారు చేసేందుకు సరిపడే నేతకార్మికులు కేవలం కడపలోనే ఉన్నారని అన్నారు. అందుకే ప్రభుత్వం యూనిఫారాల క్లాత్‌ను ఇతర మార్గాల్లో కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. దుప్పట్లు, తువ్వాళ్లు, ఇతర వస్త్రాలను ప్రభుత్వం ఆప్కో నుంచి మాత్రమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొందూరు చేనేత సంఘం ద్వారా గోరు అంచు పంచెలు కొనుగోలుకు ఆప్కో సిద్ధంగా ఉన్నా... ఇక్కడ గోరు అంచు పంచెలు అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఏఎఫ్‌కేకే సంఘాన్ని పరిశీలించి ఖాదీ వస్త్రాల తయారీ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఖాదీ కార్మికులకు మరింత ఎక్కువ పనిని కల్పించగలమని సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు కామేశ్వరప్రసాద్, దండా వెంకటరమణలు పేర్కొన్నారు. ఆప్కో ఎండీతో పాటు చేనేత జౌళ్లశాఖ ఎడి ధర్మారావు, సాయిబాబా చేనేత సంఘం మేనేజర్ వట్టం శ్రీనివాసరావు ఉన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-అమరాపురం

సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని హేమావతి పంచాయతీ కెంపకనహట్టి గ్రామంలో తాగునీటి సమస్యపై శనివారం మహిళలు ఖాళీ బిందెలతో ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. మహిళలు రాధ, లలితమ్మ, రంగమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ మాట్లాడుతూ.. తాగునీటి బోరు చెడిపోవడంతో గ్రామంలో ఆరు నెలల నుంచి సమస్య తీవ్రమైందని, దీంతో బోరు బావులను ఆశ్రయిస్తున్నామని వాపోయారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగామన్నారు. మూడు రోజుల్లోగా బోరు మరమ్మతులు చేయించి తాగునీరు ఇవ్వకపోతే మళ్లీ ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరవధిక ధర్నా చేస్తామని హెచ్చరించారు. స్పందించిన సూపరింటెండెంట్ పంచాయతీ కార్యదర్శి నరేష్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

ఏం సాధించారని 'సిద్ధం' సభ

- సిఎం జగన్‌కు రఘువీరా సూటిప్రశ్న

ప్రజాశక్తి-మడకశిర



ఐదేళ్లలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏం సాధించారని సిఎం జగన్ రాప్తాడులో సిద్ధం సభ నిర్వహిస్తున్నారని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి సూటిగా ప్రశ్నించారు. పట్టణంలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువు జిల్లాలో రైతులు, రైతు కూలీలను ఆదుకోవడానికి గతంలో కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్టు అనంత' పేరుతో రూ. 7,760 కోట్లు మంజూరు చేసిందని, అయితే గత ప్రభుత్వం పూర్తి చేయలేదు మీరు ఆ పని చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. రాయదుర్గం ప్రాంతంలో కుదిరేముఖ్ ఖనిజ పరిశ్రమ, మడకశిర, కళ్యాణదుర్గం, కదిరి ప్రాంతాల్లో ఎపిఐసిసి భూముల్లో పరిశ్రమలు నిర్మించడానికి మీరు సిద్ధమా అన్నారు. ఐదేళ్లలో ఏ ఒక్క కార్యక్రమం చేపట్టని మీరు సిద్ధం సభకు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. ఆయా పనులన్నీ పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సుధాకర్, గౌడప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో సంక్లిష్ట ఆపరేషన్లు విజయవంతం

- డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

స్విమ్స్ హాస్పిటల్‌లో ఇటీవల కాలంలో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ తెలిపారు. స్థానిక డైరెక్టర్ ఛాంబర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సచిన్ కుమార్ ద్వివేది (21) వేదిక్ యూనివర్శిటిలో ఎంఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 6న వేదిక్ యూనివర్శిటిలో అతనికి యాక్సిడెంట్ జరిగింది. అదేరోజు స్విమ్స్ హాస్పిటల్ అత్యవసర విభాగం చేర్పించారని తెలిపారు. తరువాత సిటిస్కాన్ చేయడం వల్ల -ఫ్రంటల్ బోన్ నుదిటి వెనుకల పుర్రె గట్టిగా దెబ్బతినడం వల్ల మెదడులోకి ఎముక బాగా చొచ్చుకపోయింది. దవడ వెనుకాల వుండే ఎముకలు కూడా విరిగాయి. దీనిని గమనించిన న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల వైద్యులు అతనికి సకాలంలో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. స్విమ్స్‌లో ఇలాంటి సంక్లిష్టమైన అపరేషన్లు చేయడం అభినందనీయమని, విజయవంతమైన ఆపరేషన్‌ను నిర్వహించిన న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆనస్థీషియా విభాగాల వైద్యబృందానికి అభినందనలు తెలియజేశారు. న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రమేష్ చంద్రా మాట్లాడుతూ.. మెదడు లోపలకు వెళ్లిన ఎముక ముఖ్యమైన నరాలను ఒత్తడం వలన రక్తస్రావం బాగా ఎక్కువ జరిగే అవకాశం వుందన్నారు. రెండు వేర్వేరు ఆపరేషన్లు చేస్తే రెండుసార్లు మత్తు ఇవ్వాల్సి వస్తుందని, అలా కాకుండా ఒక్కసారి మాత్రమే మత్తు (అనస్థీషియా) ద్వారా న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు నాలుగు గంటల నిర్విరామంగా శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించమన్నారు. ఎస్‌వి వేదిక్ యూనివర్శిటీ ఉప కులపతి రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ రాధా గోవిందా త్రిపాఠి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, ఎడి పిఆర్ వి.రాజశేఖర్ ఎంఎస్.డబ్ల్యూ ప్రసాద్ పాల్గొన్నారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/186/2020 in OA/950/2017

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ కాంపౌండ్, గుంటూరు జిల్లా (ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా) వర్సెస్ మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ & ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.950/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 18.07.2022 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.2,67,15,700/- (అక్షరాల రెండు కోట్ల అరవై ఏడు లక్షల పదిహేను వేల ఏడు వందల రూపాయలు) + తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి. నెం.186/2020 నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s బాలాజీ కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ వణికూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాంబిరెడ్డి, డి. నెం. 4-22-51/3/A, 2వ లేను, గౌతమ్‌నగర్, కొరిటిపాడు, గుంటూరు జిల్లా -522616.
(CD-2) శ్రీ వణికూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాంబిరెడ్డి, డి.నెం.149, ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, రాఘవ టవర్స్, 3వ లేను, పాండురంగానగర్, కొరిటిపాడు, గుంటూరు కార్పొరేషన్, గుంటూరు జిల్లా.
(CD-3) శ్రీమతి. వణికూరి శ్రీలక్ష్మి, భర్త: శ్రీనివాస రెడ్డి, డి.నెం.149, ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, రాఘవ టవర్స్, 3వ లేను, పాండురంగానగర్, కొరిటిపాడు, గుంటూరు కార్పొరేషన్, గుంటూరు జిల్లా.
(3) తేది 11.01.2014 నాటికి బకాయి రూ. 7,40,55,983.24/- (తేది 11.01.2014 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 20.03.2024, సా॥ 4 గం.ల వరకు వేలం తేది: 22.03.2024

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటెం నెం.4	526.92 చ॥గ॥ ఖాళీ స్థలం	రూ. 21,10,000/-	రూ. 2,11,000/-	రూ. 25,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్దతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారంలు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారంలు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 21.03.2024 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు
షెడ్యూల్-బి: ఐటెం నెం.4: చిలకలూరిపేట, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం.18/1 మరియు 18/4, బ్లాక్ నెం.10, డి.నెం: 10-1 నందు 526.92 చ॥గ॥ లేదా 440.50 చ॥మీ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం దిగువ తెలిపిన హద్దులలో 2 ఐటెంలుగా ఉన్నవి: ఎ) ప్లాట్ నెం.5 లోని 243.06 చ॥గ॥కు హద్దులు: తూర్పు: 18 అ॥ వెడల్పు రోడ్డు - 42 అ॥ 9 అంగుళాలు, దక్షిణం: తొనికొండ బాబు యొక్క ఆస్తి - 51 అ॥, పడమర: బిత్ర మంగపతి యొక్క భూమి - 42 అ॥ 9 అంగుళాలు, ఉత్తరం: ప్లాట్ నెం.4 - 51 అ॥. బి) ప్లాట్ నెం.7 లోని 283.86 చ॥గ॥కు హద్దులు: తూర్పు: రోడ్డు - 51 అ॥ 6 అంగుళాలు, దక్షిణం: ప్లాట్ నెం.6 - 50 అ॥, పడమర: 18 అ॥ వెడల్పు రోడ్డు - 51 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం.8 - 49 అ॥ 6 అంగుళాలు.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.02-02-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

ఇండియన్ బ్యాంక్
ALLAHABAD
గాంధీనగర్ బ్రాంచి : విజయవాడ - 520003
సవరణ
ది. 14-02-2024 న ఈ దినపత్రికలో ప్రచురితమైన ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, స్థిరాస్తుల అమ్మకం ప్రకటనలో ఋణగ్రహీత : శ్రీమతి సిద్దినేని వెంకట నాగలక్ష్మి సుజాత, భర్త : సిద్దినేని సురేష్‌బాబు గారికి చెందిన "ఆక్షన్ సేల్ తేదీ : 16-03-2024 కి బదులు 20-03-2024 గా చదువుకోగలరు" మిగతా వివరములలో ఎలాంటి మార్పు లేదు. అధీకృత అధికారి

CHANGE OF NAME
I, Pratapaneni Murali Rao (Old Name), S/o Munaswamy Naidu, Resident of D. No : F-401, KNR Residency, Poranki - Nidamanuru Road, Poranki Krishna Dist, 521137. A.P. I have changed my name as Prathapaneni Murali Rao (New Name), S/o. Munaswamy Naidu, Hereafter my name is known as Prathapaneni Murali rao (New name), S/o.Munaswamy Naidu.

అనారోగ్యంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి- మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా)


సీదరపు అశోక్ (ఫైల్ ఫొటో)

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం ఎర్రసామంతవలస ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సీదరపు అశోక్ (15) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ పుష్పనాదం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అశోక్ గురువారం రాత్రి నుంచి స్వల్ప అస్వస్థతకు గురయ్యాడు. దీంతో, ఆయనను అదే రోజు శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఎనిమియా ఉన్నట్లు నిర్ధారించి ఇంజక్షన్‌తో కూడిన బాటిల్ ఇచ్చి పంపేశారు. శుక్రవారం రాత్రి సుమారు 9.30 గంటల ప్రాంతంలో శ్వాస సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో హాస్టల్ వార్డెన్ చంద్రరావు 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి అశోక్ మృతి చెందాడు. ఆ విద్యార్థి మృతదేహాన్ని శనివారం స్వస్థలమైన పాచిపెంట మండలం కారాడవలసకు తరలించారు.

అనారోగ్యంతో మరో ఇద్దరు విద్యార్థులు

ఎర్రసామంతవలస ఆశ్రమ పాఠశాలలో ప్రస్తుతం మరో ఇద్దరు విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. యు.సంజయ్, జి.సంతోష్ కుమార్ ప్రస్తుతం జ్వరంతో బాధపడుతుండగా, వారికి అన్ని విధాలా ఆరోగ్య సేవలందించినట్లు వార్డెన్ చంద్రరావు తెలిపారు. ప్రస్తుతం హాస్టల్లో 260 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు.

సరైన వైద్యం అందనందునే మృతి

అనారోగ్యంతో అశోక్ మరణించడంపై విచారణ చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి డి.పండు, సాలూరు మండల కార్యదర్శి టి.అఖిల్ డిమాండ్ చేశారు. విద్యార్థి మృతిపై వారు శనివారం పాఠశాలలో విచారణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ సరైన వైద్యం అందనందునే అశోక్‌కు మృతి చెందాడని తెలిపారు. ఈ విద్యా సంస్థ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ముగ్గురు విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టి విద్యార్థుల మృతికి కారణమైన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
అంగలకుదురు బ్రాంచ్, తెనాలి మండలం
సాయి నిలయం, మెయిన్ రోడ్, అంగలకుదురు (పోస్టు), గుంటూరు జిల్లా, ఆంప్ర-522 211

వాహనం వేలం ప్రకటన

ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత బకాయి మొత్తము చెల్లింపులో విఫలమైనందున, బ్యాంక్ వారిచే 'ఋణగ్రహీత చే అమలు చేయబడిన తనఖా ఒప్పందము' క్రింద సంక్రమించిన అధికారారములను వినియోగించుకుంటూ ఈ దిగువ చెప్పిన తిరిగి స్వాధీనము/జప్తు చేసిన వాహనమును "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే' & "అక్కడ ఏమి ఉన్నదో అదే" పద్ధతి పై వేలం వేయబడును.

ఋణగ్రహీత	తనఖాలో ఉన్న వాహనం వివరములు	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల
శ్రీ గొట్టుముక్కల రవిచంద్, ఖాతా నెం. 32910600013450	Vehicle No: AP39MQ6858 Year: 01/2022 Triber RXZ Petrol MT 1.0L (Petrol) Colour:Metal Mustard	రిజర్వు ధర రూ. 5,30,000/- (రిజర్వు ధర మరియు అమ్మకం మొత్తంపై వర్తింపచేయు జిఎస్‌టి)
మొత్తం బకాయి : తేది.10.02.2024 నాటికి రూ.7,40,239.44 పై. + తేది.11.02.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.		ధరావత్తు రూ.53,000/- బిడ్ పెంపుదల రూ.10,000/-

అకౌంట్ పేరు : కొత్త మధ్యవర్తి ఖాతా నెం.32910015181219, IFSC code: BARB0ANGALA (ఐదవ అక్షరం-జీరో), బ్రాంచ్ పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా: అంగలకుదురు బ్రాంచ్.
ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వాహన వేలం https://bob.auctiontiger.net/తేది/రోజు/ఇ-వేలం యొక్క సమయం : 06.03.2024, బుధవారం మ॥12.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు, బిడ్ సమర్పించుటకు చివరి తేది.05.03.2024, మంగళవారం, సా॥ 04.00 గం.ల లోపు, ఉద్దేశించిన కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనాన్ని 02.03.2024న ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.లలోపు తనిఖీ చేయవచ్చు. (శ్రీ స్టార్ పార్కింగ్ సెంటర్, ప్లాటు నెం.28, ఫేజ్ 1 & 2, విశ్వనాథ హోటల్ వెనుక వైపు, ఆటో నగర్, గుంటూరు మరియు ఆన్‌లైన్ వేలం ప్రక్రియ కోసం దయచేసి అధీకృత అధికారిని ఫోన్‌లో సంప్రదించండి. నెం.8977513926.

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :
1. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎటువంటి కారణం తెలుపకనే స్వీకరించిన ఆఫర్(లు) లేదా బిడ్ (లు) ఏదైనా లేదా అన్నింటిని తిరస్కరించే హక్కు ఉంటుంది. 2. బ్యాంక్ ఆఫ్ బరోడా సంబంధిత ఈ-వేలాన్ని ఎటువంటి కారణం తెలియకుండా అంగీకరించే/తిరస్కరించే/వాయిదా వేసే /రద్దు చేసే హక్కు ఉంటుంది. 3. అధీకృత అధికారికి తెలిపిన సమాచారం మేరకు, వాహనంపై ఎటువంటి ఋణభారం లేదు. ఏది ఏమైనప్పటికి ఆసక్తి గల బిడ్డర్లు తమకు తాముగా వాహనం తనిఖీ చేయడం మరియు సంతృప్తి చెందడం గురించి వారి స్వంత/స్వతంత్ర విచారణలు చేసుకోవచ్చు.
(పూర్తి నియమ నిబందనలకు https://bob.auctiontiger.net/ ను చూడగలరు).
తేది : 17-02-2024, ప్రదేశం : అంగలకుదురు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

క్రికెట్‌కు మనోజ్ తివారి గుడ్‌బై



కోల్‌కతా: టీమిండియా క్రికెటర్, పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి మనోజ్ తివారి అన్నిఫార్మాట్‌ల క్రికెట్‌నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో బీహార్‌తో జరుగుతున్న రంజీమ్యాచ్ తనకు చివరిదని శనివారం తెలిపాడు. మనోజ్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని వెల్లడించాడు. గత ఏడాది క్రికెట్‌ను వైదొలుగుతున్నట్లు ప్రకటించి యు-టర్న్ తీసుకున్న మనోజ్ తివారీ ఈసారి నో-యూటర్న్ అంటు ట్విటర్(ఎక్స్)లో తెలిపాడు. 2006లో రంజీల్లో అరంగేట్రం చేసిన తివారీ 2008లో టీమిండియా తరపున ఆడాడు. కేవలం 12వన్డేలు, 3టి20లు మాత్రమే ఆడిన తివారి.. భారత జట్టు తరపున 2015లో జింబాబ్వేపై చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత రంజీలపై దృష్టి సారించాడు. ఈ సీజన్‌లో అతడు పది వేల పరుగుల మైలురాయికి చేరుకున్నాడు. కుడి చేతివాటం బ్యాటర్ అయిన తివారి 141 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 30సెంచరీలు, 45అర్ధ సెంచరీలు కొట్టాడు. ఐపిఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీల తరపున ఆడాడు.



ఎఎఫ్‌ఐ హాకీ ప్రొ లీగ్‌లో భారత్ సంచలనం సృష్టించింది. 3వ ర్యాంక్ జట్టు ఆస్ట్రేలియాను 1-0తో చిత్తుచేసింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున ఏకైక గోల్‌ను 34వ ని.లో నవ్‌నీత్ కౌర్ పెనాల్టీని గోల్‌గా మలిచింది.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
బాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ కార్యాలయం: హౌ.నం.4-3-448 నుండి 460 మరియు 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మజెస్టీ, గోపాల్ బాఫ్, బ్యాంక్ వీధి వద్ద, కోటి, హైదరాబాద్.

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (సర్ఫేసీ యాక్ట్) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడి మరియు రుణగ్రహీత మరియు హామీదారులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు రుణం మొత్తం + వర్తించని వడ్డీ మరియు భవిష్యత్తు వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు దానిపై ఇతర ఛార్జీలు తిరిగిరాబట్టుకొనుటకు 20.03.2024న "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఎక్కడ ఉందో" ఆ విధంగా అమ్మబడును.

క్ర.సం	రుణగ్రహీత మరియు హామీదారుల పేరు	బకాయి మొత్తం
1	1) మెస్సర్స్ నర్రా కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. లిమిటెడ్, ఫ్లాట్ నెం.డి1-202, కాంతి సిఖర అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082. 2) శ్రీ నర్రా శ్రీనివాస్, డైరెక్టర్ మెస్సర్స్ నర్రా కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. లిమిటెడ్, ఫ్లాట్ నెం.డి1-202, కాంతి సిఖర అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082. అదే విధంగా: శ్రీ నర్రా శ్రీనివాస్, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ సిఓపి. హెచ్.ఎస్‌జి. సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. 3) శ్రీమతి నర్రా అనిత, డైరెక్టర్ మెస్సర్స్ నర్రా కన్‌స్ట్రక్షన్స్ ప్రై. ప్రై.లి. లిమిటెడ్, ఫ్లాట్ నం.డి1-202, కాంతి సిఖర అపార్ట్‌మెంట్లు, పంజాగుట్ట, హైదరాబాద్-500082. అదే విధంగా: శ్రీమతి నర్రా అనిత, భర్త: శ్రీ నర్రా శ్రీనివాస్, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ సిఓపి. హెచ్.ఎస్‌జి. సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. 4) శ్రీ నర్రా శ్రీనివాస్, హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ సిఓపి. హెచ్.ఎస్‌జి. సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. 5) శ్రీమతి.నర్రా అనిత, భర్త: శ్రీ నర్రా శ్రీనివాస్, హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ సిఓపి. హెచ్.ఎస్‌జి. సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. 6) శ్రీ యం శ్రీహరి, హామీదారు, ఫ్లాట్ నం.204, పూజా రెసిడెన్సీ, బోలారం రోడ్, చైతన్య కళాశాల దగ్గర, సెరిలింగంపల్లి, మియాపూర్, హైదరాబాద్-500029. 7) శ్రీమతి పెద్ది విజయలక్ష్మి, హామీదారు, భర్త: లేట్ శ్రీ పెద్ది సత్య ప్రసాద్, హెచ్.నెం.1-14, వీరంక లాకులు, గుర్రాల లంక, పమిడిముక్కల, విజయవాడ, కృష్ణా జిల్లా., ఆంధ్రప్రదేశ్-521250.	రూ.6,45,93,181/- (ఆరు కోట్ల నలభై ఐదు లక్షల తొంభై మూడు వేల నూట ఎనభై ఒక్క రూపాలయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర వసూలు

స్థిరాస్తి వివరణ : 1. కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ శ్రీ అవెన్యూ అపార్టుమెంట్లు నాలుగవ అంతస్తు ఫ్లాట్ నం.సి/504, 1458 చ.అ.లు. మరియు శ్రీమతి. నర్రా అనిత, భర్త. శ్రీ నర్రా శ్రీనివాస్ ద్వారా యజమాని మరియు హద్దులు : ఉత్తరం : బాల్కానీ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.సి-503, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై మరియు బ్లాక్ నం.డి-501.
రిజర్వు ధర : రూ.55,83,000/- బయానా మొత్తం (ఇఎమ్‌డి) : రూ.5,58,300/-
స్థిరాస్తి వివరణ : 2. విజయవాడ, మొగల్‌రాజపురం, సర్వే నం.21/8, మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ శ్రేయ టవర్స్ నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నం.పి-2(డి) ఏరియా 942 చ.అ.లు. డో.నం.32-14-11 శ్రీ.ఎన్.శ్రీనివాస్ ద్వారా యజమాని మరియు హద్దులు : ఉత్తరం : లిఫ్ట్ మరియు మెట్లకేస్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.50,95,000/- బయానా మొత్తం (ఇఎమ్‌డి) : రూ.5,09,500/-
విక్రయం యొక్క వివరణాత్మక నియమాలు మరియు షరతుల కొరకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్ http://www.bankofMaharashtra.in చూడండి
ప్రదేశం: హైదరాబాద్, తేది: 17.02.2024 సం/- అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

'కనీస మద్దతు ధర'కు కేంద్రం కొర్రీలు

• రూ.17 లక్షల కోట్ల భారమంటూ తప్పుడు ప్రచారం • అన్నదాతకు కేంద్రం బడ్జెటరీ మద్దతు కరువు



న్యూఢిల్లీ : కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టపరమైన గ్యారంటీ ఇవ్వాలంటూ రైతులు గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. 'ఢిల్లీ చలో' కార్యక్రమం ఐదోరోజూ కొనసాగింది. కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్న మోడీ సర్కారు ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తే ప్రభుత్వానికి ఆర్థికంగా భారం పడుతోందంటూ తప్పుడు వాదనలను ముందుకు తెస్తోంది. తనకు అనుకూలంగా ఉన్న మీడియాకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ ప్రజలను గందరగోళంలో పడేసే ప్రయత్నం చేస్తోంది. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, ఎంఎస్‌పికి చట్టపరమైన గ్యారంటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతన్నలు గతంలో దేశ రాజధానిలో సుదీర్ఘ ఆందోళన సాగించిన విషయం తెలిసిందే. రైతుల నిరసనకు తలవంచిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దు చేసినప్పటికీ కనీస మద్దతు ధర అమలు చేయడం లేదు.

ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి తెస్తే...

రెండు రకాలుగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించవచ్చునని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. అందులో మొదటిది... పంట ఉత్పత్తులకు ఎంఎస్‌పి చెల్లించాలని ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి తేవడం. ఈ పద్ధతిలో ఎంఎస్‌పి కంటే తక్కువ ధరకు ఏ పంటనూ కొనుగోలు చేయకూడదు. మార్కెట్లలో జరిగే వేలంలో కూడా ఎంఎస్‌పియే ప్రారంభ ధరగా ఉంటుంది. ప్రైవేటు కొనుగోలుదారులు ఎంఎస్‌పి చెల్లించడానికి ఓ పద్ధతి ఉంది. చెరకు పంటకు సంబంధించి కేంద్రం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే చక్కెర మిల్లులు పెంపకందారులకు ధరను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి చట్టబద్ధత ఉంది. ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలు కేంద్రం సూచించిన ధర కంటే ఎక్కువ ధరనే నిర్ణయిస్తున్నాయి. సరఫరా చేసిన 14 రోజుల్లో సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. మరే ఇతర పంటలోనూ ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పి ప్రైవేటు వ్యాపారులు చెల్లించాలన్న నిబంధన లేదు.

ప్రభుత్వమే కొనుగోలు చేస్తే...

ఇక రెండో మార్గం... రైతులు పండించిన పంట మొత్తాన్ని ప్రభుత్వమే ఎంఎస్‌పికి కొనుగోలు చేయడం. దీనివల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. 2019-20లో ఎఫ్‌సిఐ, భారత జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి ప్రభుత్వ సంస్థలు 77.34 మిలియన్ టన్నుల ధాన్యాన్ని, 38.99 మిలియన్ టన్నుల గోధుమలను సేకరించాయి. ధాన్యం సేకరణ కోసం రూ.140,834 కోట్లు, గోధుమల సేకరణ కోసం రూ.75,060 కోట్లు చెల్లించాయి. దీంతో పాటు రూ.28,202 కోట్లతో 105.23 పత్తి బేళ్లను కూడా కొనుగోలు చేశాయి. రూ.10,238 కోట్ల ఎంఎస్‌పితో 2.1 మిలియన్ టన్నుల శనగలు, రూ.4,176 కోట్లతో 0.7 మిలియన్ టన్నుల బఠానీలు, రూ.3,614 కోట్లతో వేరుశనగ, రూ.3,540 కోట్లతో 0.8 మిలియన్ టన్నుల మినుములు, రూ.987 కోట్ల ఖర్చుతో 0.1 మిలియన్ టన్నుల పెసలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసింది.

వాస్తవానికి దూరంగా...

ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తే ప్రభుత్వ ఖజానాపై రూ.17 లక్షల కోట్ల భారం పడుతుందని మోడీ సర్కారు చెబుతోంది. ఈ వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదు. లక్షిత పథకం లేదా ధరల స్థిరీకరణ నిధిలో భాగంగా ఎంఎస్‌పి చెల్లింపుల కోసం ప్రభుత్వంపై పడే భారం రూ.50 వేల కోట్లకు మించదని నిపుణులు స్పష్టం చేశారు. ఎంఎస్‌పి వర్తించే 23 పంటల మొత్తం ఉత్పత్తి విలువ 2019-20లో రూ.10.78 లక్షల కోట్లు. పైగా ఈ ఉత్పత్తులన్నింటినీ మార్కెట్ చేయరు. వీటిలో కొంత భాగాన్ని రైతులు సొంత అవసరాల కోసం భద్రపరచుకుంటారు. తదుపరి పంట కోసం విత్తనాలుగా వినియోగిస్తారు. పశువుల దాణాకు కూడా ఉపయోగిస్తారు.

ఇదంతా పోను మార్కెట్‌కు చేరే పంట విలువ రూ.8 లక్షల కోట్లు ఉంటుంది. ప్రభుత్వం ఇప్పటికే ధాన్యం, గోధుమలు, పత్తి, పప్పులు, చమురు గింజలను ఎంఎస్‌పికి కొనుగోలు చేస్తోంది. చెరకును చక్కెర మిల్లులే కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వంపై పడే అదనపు భారం పెద్దగా ఉండదు.

అడుగడుగునా వివక్షే

రైతుల విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతోంది. రైతులకు బడ్జెటరీ మద్దతు ఉండడం లేదు. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాల కోసం బడ్జెటరీ కేటాయింపులు తగ్గిపోతున్నాయి. 2022-23లో వాస్తవ వ్యయంతో పోలిస్తే ఈ కేటాయింపులు 22.3% తగ్గాయి. 2023-24 సవరించిన బడ్జెట్‌లో సైతం 6% తగ్గాయి. మోడీ ప్రభుత్వం వరుసగా పదోసారి రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇటీవల ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) విమర్శించింది. రైతులు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న ఎంఎస్‌పికి బడ్జెట్‌లో కేటాయింపులే లేవని గుర్తు చేసింది.

కోతల బడ్జెట్...

2022-23లో వ్యవసాయ సబ్సిడీకి అయిన వాస్తవ ఖర్చుతో పోలిస్తే 2024-25లో రూ.87,339 కోట్లు తక్కువ కేటాయించారు. ఆహార సబ్సిడీ కేటాయింపులో కూడా రూ.67,552 కోట్ల కోత పడింది. గ్రామీణాభివృద్ధి పథకాలు, ప్రధానమంత్రి కిసాన్ సంచాయి యోజన, సహకారం, ఆహార నిల్వ-గిడ్డంగులు, ప్లాంటేషన్, వరద నివారణ-డ్రైనేజీ, భూసంస్కరణలు, ఎరువుల సబ్సిడీ, ఆహార సబ్సిడీ, పాడి పరిశ్రమ అభివృద్ధి, నేల-నీటి పరిరక్షణ, నీటిపారుదల, పౌష్టికాహారం, గ్రామీణ రోడ్లు, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య రంగాలకు కూడా బడ్జెట్‌లో కోత విధించారు.

రైతులు, గ్రామీణ ప్రాంతాలకు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రభుత్వం తన ద్రవ్య విధానంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తోంది. రైతుల సంక్షేమాన్ని, ఆర్థిక బాగోగులను ఫణంగా పెట్టి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది.

మోడీ రాజీనామా చేయాలి : కిసాన్ సభ

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్లను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. అవినీతిపై పోరాడుతున్నానంటూ మోడీ చేస్తున్న ప్రచారం బూటకమని సుప్రీం కోర్టు తీర్పు రుజువు చేసిందని పేర్కొంది. అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయిన మోడీ రాజీనామా చేయాలని కిసాన్ సభ అఖిల భారత అధ్యక్షుడు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ అవినీతికి చట్టపరమైన రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని తెలిపారు. 16,000 కోట్లకు పైగా బాండ్లలో బిజెపికి సింహభాగం దక్కిందన్నారు. ప్రత్యర్థి పార్టీ నేతలపై దాడులు చేస్తున్న ఇడి, సిబిఐ ఇప్పుడు బిజెపి కార్యాలయాలపై దాడులు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ చట్టాలు, లేబర్ కోడ్‌లు, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు, ప్రయివేటు బీమా కంపెనీలకు రూ.57,000 కోట్ల మేర లబ్ధి చేకూర్చిన ఫసల్ బీమా యోజన, ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించడం వంటివన్నీ కార్పొరేట్‌లకు లబ్ధి చేకూర్చేందుకు తీసుకొచ్చినవేనని విమర్శించారు. బిజెపికి బాండ్ల ద్వారా విరాళాలు ఇచ్చిన వారి పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

తమిళనాడులో పీచు మిఠాయిపై నిషేధం

చెన్నై : తమిళనాడు వ్యాప్తంగా పీచు మిఠాయి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ ప్రకటించారు. పీచు మిఠాయి తయారీకి ఉపయోగించే వాటిలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని, అందుకే దీన్ని నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. పీచు మిఠాయి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

పీచు మిఠాయిలో రోడమైన్ - బి కెమికల్

పీచు మిఠాయిలో రోడమైన్-బి అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీన్ని పీచు మిఠాయిల్లో వినియోగిస్తున్నట్లు తేలింది. ఈ రోడమైన్ బిని ఇండస్ట్రియల్ డైగా పిలుస్తారు. దీన్ని ఎక్కువగా దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీన్ని ఉపయోగించడం వల్ల దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. రోడమైన్-బి కెమికల్ శరీరంలోకి వెళ్తే.. కిడ్నీ, లివర్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. అల్సర్ వంటి సమస్యలతోపాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

పాకిస్తాన్‌లో 4.7 తీవ్రతతో భూకంపం

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో శనివారం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.7 తీవ్రతగా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సిఎస్) తెలిపింది. శుక్రవారం అర్ధరాత్రి 12.57 గంటల సమయంలో పాకిస్తాన్‌లో భూకంపం సంభవించింది. వెడల్పు : 35.67, పొడవు : 71.90, 190 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని ఎన్‌సిఎస్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. శనివారం ఉదయం మయన్మార్‌లోనూ భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 4.4గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సిఎస్) ఎక్స్‌లో పోస్టు చేసింది.

వర్చువల్‌గా కోర్టుకు హాజరైన కేజ్రీవాల్

• తదుపరి విచారణ మార్చి 16కు వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తాను జారీ చేసిన సమన్లను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో కేజ్రీవాల్ వర్చువల్‌గా న్యాయస్థానంలో హాజరయ్యారు. సభలో విశ్వాస పరీక్ష జరుగుతోందని, వచ్చే నెలలో శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని, ఇవన్నీ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా కోర్టుకు హాజరవుతానని కేజ్రీవాల్ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రాకు విన్నవించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది. ఇడి ఫిర్యాదు మేరకు శనివారం కోర్టుకు హాజరు కావాలని అంతకుముందు కేజ్రీవాల్‌ను అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశించారు. ఐపిసి సెక్షన్ 174 కింద కేజ్రీవాల్‌పై నేరారోపణ చేశారని, సిఆర్‌పిసిలోని సెక్షన్ 204 ప్రకారం ఆయనపై విచారణ జరపడానికి తగిన కారణాలు ఉన్నాయని న్యాయమూర్తి తన ఆదేశాలలో పేర్కొన్నారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ జరిపేందుకు వీలుగా సాక్ష్యం చెప్పేందుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ కేజ్రీవాల్‌కు గత సంవత్సరం అక్టోబర్ 30, నవంబర్ 2, డిసెంబర్ 18, డిసెంబర్ 22 తేదీల్లో ఇడి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే వీటిపై కేజ్రీవాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇవి చట్టప్రకారం చెల్లుబాటు కావని తెలిపారు.

గర్భిణిపై సామూహిక లైంగిక దాడి

• సజీవ దహనానికి యత్నం • మధ్యప్రదేశ్‌లో దారుణం

భోపాల్: మధ్యప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. గర్భిణిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మరో మహిళతో కలిసి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80 శాతం కాలిన గాయాలైన బాధితురాలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృత్యువుతో పోరాడుతోంది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాలో ఈ దారుణ ఘటన జరిగింది. 34 ఏళ్ల మహిళ గర్భవతి. బాధితురాలి భర్తపై చాంద్ కాపురా గ్రామానికి చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

లైంగిక దాడికి పాల్పడినట్టు ఆరోపించింది. దీంతో గర్భిణి మహిళ భర్తను అరెస్ట్ చేయగా.. అతడు ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. భర్తపై లైంగికదాడి కేసు పెట్టిన మహిళతో రాజీ కోసం గర్భిణి ప్రయత్నించింది. కేసు పెట్టిన మహిళ గ్రామానికి బాధితురాలు వెళ్లింది. ఆ ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆ మహిళతోపాటు ఆ ముగ్గురు కలిసి గర్భిణిపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80శాతం కాలిన గాయాలైన ఆమెను గ్వాలియర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మేజిస్ట్రేట్ సమక్షంలో ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్టు పోలీసులు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

బెంగాల్‌లో హక్కుల యాత్ర ప్రారంభం



కొల్‌కతా : ప్రజల హక్కుల సాధనకు సిపిఎం ఆధ్వర్యాన పశ్చిమ బెంగాల్‌లో భారీ ఎత్తున హక్కుల యాత్ర శనివారం ప్రారంభమైంది. శనివారం కొచ్చిహార్‌లో ప్రారంభమైన ఈ యాత్ర మార్చి 16 వరకూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మీదుగా సాగుతుంది. మార్చి 14న కొల్‌కతా చేరుకుంటుంది. ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, పంటలకు కనీస మద్దతు ధర అమలు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, అవినీతి టిఎంసిని, మతోన్మాద బిజెపిని ఓడించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ యాత్రలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేరళ పాఠశాలల్లో 20 నుంచి వాటర్ బ్రేక్

తిరువనంతపురం : రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కేరళ ప్రభుత్వం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల్లో విద్యార్థులకు లంచ్ బ్రేక్ ఇచ్చినట్లుగా వాటర్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించింది. వేసవిలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురవకుండా ఉండడానికి, తగినంత నీరు తాగేలా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలల్లో "వాటర్-బెల్" విధానాన్ని అమలుచేయాలని యోచిస్తోంది. 2019లో దేశంలో మొదటిసారి ఈ విధానాన్ని కేరళలోని కొన్ని బడుల్లో ప్రారంభించామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిత్వ కార్యాలయం తెలిపింది. అనంతరం ఈ విధానాన్ని కర్నాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు సైతం అమలుచేశాయని పేర్కొంది. దీనిని పరిగణలోకి తీసుకొని ఈనెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో అమలుచేస్తామని వివరించింది. ఇందులోభాగంగా పాఠశాలల్లో ఉదయం 10.30, మధ్యాహ్నం 2.30 గంటలకు ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు నీరు తాగడానికి విరామం ఇవ్వనున్నారని పేర్కొంది. ఇది పిల్లల్లో డీహైడ్రేషన్, ఇతర అనారోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుందని వివరించింది.

రిగ్గింగ్‌కు నిరసనగా ప్రతిపక్షంలో కూర్చోవాలని పిటిఐ నిర్ణయం

ఇస్లామాబాద్: ఇటీవల జరిగిన పాకిస్తాన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించినా పార్లమెంట్‌లో ప్రతిపక్షం స్థానంలో కూర్చోవాలని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో జరిగిన రిగ్గింగ్‌కు నిరసనగా పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆ పార్టీ నాయకులు అలీ సయిఫ్ రాత్రి ప్రకటించారు. "ఒకవేళ ఓట్లు, సీట్లను తారుమారు చేయకుంటే మా పార్టీకి కనీసం 180 స్థానాలు వచ్చి ఉండేవి. మమ్మల్ని మోసం చేశారు.

అందుకే ప్రతిపక్షంలో కూర్చోవాలని నిర్ణయించాం" అని తెలిపారు. ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ పిటిఐ దేశవ్యాప్త నిరసనలు కూడా ప్రారంభించింది.

పంజాబ్ ముఖ్యమంత్రిగా నవాజ్ షరీఫ్ కుమార్తె ?

మరోవైపు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పరచడానికి చేతులు కలిపిన పిఎంఎల్-ఎన్, పిపి మధ్య శుక్రవారం జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈ రెండు పార్టీలు కలిసి నవాజ్ షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తన సోదరుడు షెహబాజ్ కోసం ప్రధానమంత్రి పదవిని రికార్డు స్థాయిలో నాలుగోసారి త్యాగం చేసినందుకు నవాజ్ షరీఫ్‌కు పాకిస్తాన్ సైన్యం రెండు ఆఫర్లు ఇచ్చింది. మంత్రివర్గంలో ముఖ్యమైన పదవిని తీసుకోవాలని లేదా నవాజ్ షరీఫ్ కుమార్తె మర్యాం నవాజ్‌కు పంజాబ్ ముఖ్యమంత్రి పదవి తీసుకోవాలని ఆఫర్ ఇచ్చింది. ఇదే జరిగితే పాకిస్తాన్‌లో తొలి మహిళా ముఖ్యమంత్రిగా మర్యాం నవాజ్ రికార్డు సృష్టిస్తారు.

రెండు దేశాలే పరిష్కారం

• ఇజ్రాయిల్ సమస్యపై మ్యూనిచ్ భద్రతా సదస్సులో జైశంకర్
• అమెరికా, కెనడా మంత్రులతో భేటీ
• షేక్ హసీనాతో కూడా..



అమెరికా, జర్మనీ మంత్రులు బ్లింకెన్, అన్నాలెనాతో కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్

మ్యూనిచ్ : ఇజ్రాయిల్-పాలస్తీనా సమస్యకు రెండు దేశాల ఏర్పాటే పరిష్కారమని భారత్ బలంగా నమ్ముతున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. జర్మనీలోని మ్యూనిచ్ పట్టణంలో జరుగుతున్న మ్యూనిచ్ భద్రతా సదస్సులో మాట్లాడుతూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ నెల 16న ప్రారంభమైన సదుస్సు 18వ తేదీ వరకూ జరగనుంది. ఈ సదస్సు సందర్భంగా శనివారం అమెరికా రక్షణ మంత్రి అంటోని బ్లింకెన్‌తోనూ, కెనడా విదేశాంగ మంత్రి మిలైన్ జోలోతోనూ జైశంకర్ భేటీ అయ్యారు. బ్లింకెన్‌తో జరిగిన భేటీలో ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు, భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు వంటి అంశాలపై జైశంకర్ చర్చించారు. కెనడా పౌరుడు నిజ్జార్ హత్యలో భారత ప్రభుత్వ హస్తం ఉందని కెనడా ఆరోపణల నేపథ్యంలో జైశంకర్- జోలో మధ్య భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ హత్య తరువాత ఇరుదేశాల మంత్రులు సమావేశం కావడం ఇది రెండోసారి మాత్రమే. ఇంతకు ముందు సెప్టెంబరులో ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ వివాదాస్పద ఆరోపణలు వచ్చిన కొన్ని రోజుల వ్యవధిలోనే ఇద్దరు మంత్రులు వాషింగ్టన్‌లో సమావేశం జరిపారు. మళ్లీ నాలుగు నెలలు తరువాత మ్యూనిచ్‌లో భేటీ అయ్యారు. 'శనివారం సమావేశంలో మా ద్వైపాక్షిక సంబంధాల ప్రస్తుత పరిస్థితిపైనే దృష్టి పెట్టాం. అలాగే ప్రస్తుత ప్రపంచ పరిస్థితులపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి కూడా ఈ సమావేశం ఉపయోగపడింది' అని సమావేశం తరువాత జైశంకర్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

సెప్టెంబరు 19న కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంట్ (హౌస్ ఆఫ్ కామన్స్)లో మాట్లాడుతూ హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని 'విశ్వసనీయమైన ఆరోపణలు' ఉన్నాయని ప్రకటించారు. ఈ తరువాత భారత్-కెనడాల మధ్య 'దౌత్య ఉద్రిక్తతలు' నెలకొన్నాయి. దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించుకున్నాయి. జి-20 సమావేశాల్లోనూ ట్రూడో భారత్‌పై బహిరంగంగా ఆరోపణలు చేశారు. ఈ అంశంలో అమెరికా చేసిన ఆరోపణలపై దర్యాప్తునకు భారత్ ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చేసిన విచారణ ఫలితాలను ఇప్పటి వరకూ ప్రకటించలేదు. కాగా ఒకవైపు కెనడా, భారత్ మధ్య రాజకీయ సంబంధాలు ఉద్రిక్తతగా మారినా. ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మాత్రం యథావిధిగా కొనసాగుతుండటం విశేషం.

షేక్ హసీనాతోనూ

మ్యూనిచ్ భద్రతా సదస్సుకు హాజరైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనాతోనూ శనివారం జైశంకర్ సమావేశమయ్యారు. భారత్-బంగ్లాదేశ్ మైత్రీ బంధాన్ని ముందుకు తీసుకుని వెళ్లడంపై ఈ సమావేశంలో ఇద్దరూ చర్చించారు. బంగ్లాదేశ్‌లో రికార్డు స్థాయిలో ఐదోసారి అధికారంలోకి వచ్చిన తరువాత షేక్ హసీనాతో సమావేశం కావడం జైశంకర్‌కు ఇదే మొదటిసారి. జనవరిలో బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి.


కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను నిలదీస్తున్న స్థానిక మత్స్యకారులు

కేంద్ర మంత్రికి నిరసన సెగ

• పదేళ్లుగా మీకు ఓటేశాం.. మాకేం చేశారు?
• నిలదీసిన కర్ణాటక మత్స్యకారులు

బెంగళూరు : కేంద్ర మంత్రి, కర్ణాటక బిజెపి ఎంపీ శోభా కరంద్లాజే స్థానిక మత్స్యకారుల నుంచి నిరసన సెగ ఎదుర్కొన్నారు. తమ కోసం ఏం చేశారంటూ ఆమెను నిలదీశారు. గురువారం ఉడిపిలో జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శోభాతో మత్స్యకారుల సంఘం నాయకుడు కిషోర్ సువర్ణ, మరికొందరు మాట్లాడారు. మాల్పే నుంచి ఉడిపి వరకు హైవే నిర్మాణంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పదేళ్లుగా మీకు ఓటేస్తూనే ఉన్నాం.. మాకేం చేశారు. ఈ ప్రాంత ప్రజలను పిలిచి మీటింగ్ పెట్టారా? ఆ పనీ ఎందుకు చేయలేదు. మీరు మా ప్రజాప్రతినిధి కాదా? మీకు బాధ్యత లేదా? ఆ రహదారికి సంబంధించి ఎందుకు చర్యలు తీసుకోలేదు?' అని ఆమెను ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఫోన్‌లో మాట్లాడానని శోభా అన్నారు. దీనిపైనా మత్స్యకార నేతలు ఆమెను నిలదీశారు. 'కేంద్ర మంత్రి గడ్కరీ అబద్ధాలు చెబుతున్నారని రాత పూర్వకంగా ఇవ్వండి. మేం మిమ్మల్ని మళ్లీ అడగం' అని మరొకరు అన్నారు. గోతులమయంగా మారిన మూడున్నర కిలోమీటర్ల రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మోసం కేసులో ట్రంప్‌కు రూ.3వేల కోట్ల జరిమానా

న్యూయార్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులను మోసం చేసిన కేసులో 364 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.3వేల కోట్లకు పైమాటే) పెనాల్టీ విధించింది. ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువ కంటే అధికంగా చూపి బ్యాంకులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేయగా.. దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిపింది. ఇందులో ట్రంప్‌పై అభియోగాలు రుజువవడంతో 365 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. మూడేళ్ల పాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసు కావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.

అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌పై ఇప్పటికే పలు కేసుల్లో నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ (80)కు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.692.4 కోట్లు) అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు ఐదు మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక, 2022లో పన్ను చెల్లింపులకు సంబంధించిన మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.

పంజాబ్‌లో బిజెపి నేతల ఇళ్ల ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఇంటర్నెట్, మెసేజ్‌ల నిలిపివేత కొనసాగుతోంది.

పెల్లెట్ గన్స్‌తో చూపు కోల్పోయిన నలుగురు రైతులు

కంటి చూపు కోల్పోయే విధంగా డ్రోన్‌ల ద్వారా టియర్ గ్యాస్‌ను హర్యానా పోలీసులు ఉపయోగించారని పలువురు రైతులు చెప్పారు. పెల్లెట్ గన్స్ వల్ల నలుగురు రైతులు చూపు కోల్పోయారు. పాటియాలాలోని ఘనౌర్‌కు చెందిన రైతు దవీందర్ సింగ్ భంగు షేఖుపురియా (22)తో పాటు మరో ముగ్గురు చూపు కోల్పోయారు. చండీగఢ్‌లోని సెక్టార్ 32లోని ప్రభుత్వ ఆస్పత్రిలో షేఖుపురియా కంటిలో పెల్లెట్ గుళికల తొలగింపు కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన తన ఎడమ కన్ను చూపు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు.

శత్రుదేశాన్ని తలపించేలా దాడి చేశారు : రైతుల ఆగ్రహం

బిజెపి పాలిత హర్యానాలోని పోలీసులు శంభు సరిహద్దుల్లో తమపై దాడి చేశారని 'ఢిల్లీ చలో' మార్చ్‌లో పాల్గొన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శంభు సరిహద్దు భారత్ పాకిస్థాన్ సరిహద్దా? అని శరీరమంతా గాయాలైన 24 ఏళ్ల రైతు రంజిత్ సింగ్ ప్రశ్నించారు. దేశంలోనే తొలిసారిగా డ్రోన్‌తో టియర్ గ్యాస్ ప్రయోగించారని, రబ్బరు బుల్లెట్లు, పెల్లెట్లతో విరుచుకుపడ్డారని చెప్పారు. కాలుకు బలమైన గాయం కావడంతో 71 ఏళ్ల జస్పాల్ సింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. . హర్యానా పోలీసులు దాదాపు 4500 టియర్‌గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారని అంచనా. రైతు మన్మీందర్ సింగ్‌కు టియర్ గ్యాస్ షెల్ తో కాలికి గాయమై 15 కుట్లు పడ్డాయి. గాయపడిన అరవై మంది రైతులు ఒక్క రాజ్‌పురా ఆసుపత్రిలో చేరారు. తలకు, కంటికి బలమైన గాయాలైన వారిని పాటియాలా ఆస్పత్రికి తరలించారు. ఖనౌరీ సరిహద్దు నుంచి 20 మందికి పైగా రైతులను పాటియాలా ఆస్పత్రికి తీసుకొచ్చారు. లోతైన గాయాలు కావడంతోపాటు పలువురికి చేతులు విరిగిపోయాయి. సరిహద్దులో డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా పంజాబ్ ప్రభుత్వం హర్యానాకు లేఖ రాసింది. కాశ్మీర్‌లో, నిరసనకారులపై ఉపయోగించిన చాలా వివాదాస్పదమైన పెల్లెట్లను రైతులపై ప్రయోగించారు. నిరసనలను అణిచివేసేందుకు పెల్లెట్లను ఉపయోగించవద్దని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పదేపదే హెచ్చరించినా, కేంద్రంలో, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిలో ఎటువంటి మార్పు ఉండటం లేదు.

ఎంఎస్‌సి కోసం చట్టపరమైన హామీకై ఆర్డినెన్స్ తేవాలి : రైతు నేత పంధర్

ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ ఇచ్చేందుకు కేంద్రం ఆర్డినెన్స్ తీసుకురావాలని రైతు నేత శర్వన్ సింగ్ పంధేర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన శంభు సరిహద్దు వద్ద మీడియాతో మాట్లాడారు.

నేడు చర్చలు

ఎంఎస్‌పి, రుణమాఫీ, పంటల బీమా వంటి డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్ర మంత్రులు ఆదివారం చర్చలు జరపనున్నారు. మూడు సార్లు చర్చలు జరిపిన కేంద్ర మంత్రులు స్పష్టమైన హామీ ఇవ్వలేదు. రోజురోజుకూ ఆందోళన ఉధృతం కావటంతో నాలుగో సారి చర్చలకు ప్రభుత్వం సిద్ధమైంది.

70 యూట్యూబ్ ఛానళ్లపై నిషేధం

ఐదు రోజులుగా కొనసాగుతున్న రైతుల ఉద్యమాన్ని సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్న 70 యూట్యూబ్ చానళ్లపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. రైతు ఉద్యమంపై దుష్ప్రచారం చేసే యూట్యూబ్ చానళ్ల జోలికి మాత్రం మోడీ ప్రభుత్వం వెళ్లకపోవటం గమనార్హం.

గంజాయా.. బంగారమా.?

(మొదటి పేజీ తరువాయి)


ముసుగులో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదన్నారు. రాజకీయాల్లో రౌడీయిజం చెల్లదని తెలిపారు. చిల్లర రాజకీయాలు వద్దని, గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని జగన్‌కు హితవు పలికారు. మద్యపాన నిషేధం, జాబ్ కేలండర్‌పై ఎందుకు బటన్ నొక్కలేదని ప్రశ్నించారు. జగన్ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటుందని విమర్శించారు. ఇలాంటి దోపిడీ ఎప్పుడూ చూడలేదన్నారు. పర్చూరు నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారులపై వైసిపి నేతలు కేసులు పెట్టించి వేధించారని విమర్శించారు. గొట్టిపాటి రవికుమార్‌కు రూ.మూడు వేల కోట్ల జరిమానా విధించారన్నారు. నేను, పవన్ కల్యాణ్ కూడా వైసిపి బాధితులమేనని వివరించారు. అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చెప్పి ఆ తర్వాత మాటమార్చి మూడు రాజధానులని ప్రకటించారని, ఇప్పుడు నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారని దుయ్యబట్టారు. రాజధాని అమరావతి నిర్మాణం ఆపి రాష్ట్రంలో ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. అభ్యర్థులు దొరక్క జగన్‌కు సందిగ్ధంలో పడ్డారని, వై నాట్ పులివెందుల అనేదే తమ నినాదమని అన్నారు. ప్రజలకు సేవ చేసే వలంటీర్లను తాము అభినందిస్తామన్నారు. వైసిపికి సేవ చేసే వలంటీర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభకు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, బాలవీరాంజనేయస్వామి, అలగాని సత్యప్రసాద్, ఉండవల్లి శ్రీదేవి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎంపి శ్రీరామ్ మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

తెలుసు! తెలుసు!



పూలలో మకరందము
తాగుటే తుమ్మెదలకు
తెలుసు! తెలుసు!
పూల తోటలో పూలు
కోయుట మా పాపలకు
తెలుసు! తెలుసు!
పూలన్నీ దండలుగ
కూర్చుట మా అక్కకు
తెలుసు! తెలుసు!
సిగలో దండలు ముడుచుట
ముచ్చటగా మా అమ్మకు
తెలుసు! తెలుసు!
వేళకు బడికి వెళ్ళుట
మా చిన్నారులందరికి
తెలుసు! తెలుసు!
బడిలోని చదువుల
విలువలు బాలలకు
తెలుసు! తెలుసు!

- బెహరా ఉమామహేశ్వరరావు,
92900 61336.



దారి చెప్పండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న బాతు పిల్లలు కొలను దగ్గరకు చేరుకోవాలి. దారి చూపించరూ..



నేను గీసిన బొమ్మ



కె.రాహుల్ సాయి,
8వ తరగతి, జెడ్‌పిహెచ్ స్కూలు,
ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వేసవికి సిద్ధం అవుతున్నారా?



రాత్రి వేళ చలిగాలులు వీస్తున్నా పగటి వేళ అప్పడే రానున్న వేసవి ప్రభావం కనిపిస్తోంది. ఇక క్రమేణా రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఇప్పటికే గత వారంరోజులుగా ఉదయం 10 గంటలు దాటిన తర్వాత మండే సూర్యుడు... కారిపోతున్న చెమటలు... ఉక్కపోత... కాలు బయట పెట్టాలంటేనే భయం. ఇలాంటి సందర్భాల్లో ఎండ నుంచి తట్టుకునేందుకు కాటన్ దుస్తులు ఎంతో అనువైనవి. ఈ వేసవిలో అమ్మకాలకు ఇప్పుడు మార్కెట్లోకి చేనేత దుస్తులు వచ్చేశాయి.

వేసవిలో పెరిగే వేడి నుంచి శరీరానికి కాస్తంత ఊరటనిచ్చే దుస్తులు ధరించడానికి అందరూ ఇష్టపడతారు. ఒకప్పుడు ఏ సీజన్‌లోనైనా నేత దుస్తులే వాడేవారు. ఇప్పుడు సీజన్‌కు దగ్గట్టుగా వస్త్రధారణ మారింది. వేసవి రానుండడంతో షాపుల్లో కాటన్ దుస్తుల లేబుళ్ల గుట్టలు గుట్టలుగా దిగుతున్నాయి. అన్ని వయస్సుల వారి అభిరుచులకు తగ్గట్టుగానూ, వారి ఆలోచనలకు అనుగుణమైన మోడళ్లు చూడ ముచ్చటగా ఉంటూ మార్కెట్లోకి అందుబాటులో కొచ్చేస్తున్నాయి. ప్రస్తుతం కాటన్ దుస్తుల సందడి నెలకొంది. సమ్మర్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు కాటన్‌కు సంబంధించిన రక రకాల వస్త్రాలను అమ్ముతున్నారు. చీరల దగ్గర నుంచి నైటీలు, కాటన్ షర్టులు, చిన్న పిల్లల దుస్తులు, బాబ్‌సూట్స్ వంటివి విక్రయిస్తున్నారు.



సరికొత్త మోడళ్లలో ఆకట్టుకునేలా ...

మగవారికి, ఆడవాళ్లు ధరించేలా అనేక రకాల కాటన్ దుస్తులు అందుబాటు ధరల్లో ఉన్నాయి. బాతిక్ కాటన్, క్యాన్‌వాస్ కాటన్, క్రేప్‌కాటన్, డెనిమ్ కాటన్, టెర్రీకాటన్, గాజీ కాటన్, జిన్‌గమ్ కాటన్, జర్సీ కాటన్, మద్రాస్ కాటన్, లెనిన్ కాటన్ తదితర రకాల కాటన్ మెటీరియల్‌ను పురుషులు, చిన్నపిల్లల దుస్తులకు వాడుతుంటారు. బెంగాలీ కాటన్, జామ్‌దాని కాటన్, ఖాదీ కాటన్, స్పన్‌కాటన్, పోచంపల్లి, గద్వాల్ కాటన్, బెనారస్ కాటన్, బాతిక్ కాటన్, టెర్రీకాటన్, క్రేప్‌కాటన్ వంటివి మహిళలు ఉపయోగిస్తుంటారు.

చెమట నుంచి కాపాడేందుకు...

వేడిమి వాతావరణం నుంచి ఎంతో కొంత ఉపశమనం ఇవ్వటానికి కాటన్ దుస్తులు ఉపయోగపడతాయి. ఎండా కాలం వల్ల మన శరీరంలోంచి వెలువడే చెమటను కాటన్ క్లాత్ పీల్చుకుంటుంది. అప్పుడు అది గాలి తాకిడికి వెంటనే బయటకు వచ్చేస్తుంది. అన్ని వాతావరణాల్లోనూ మన శరీరాన్ని రక్షించే సత్తా కాటన్ వస్త్రాలకు ఉంది. వేసవిలో సింథటిక్, పాలిస్టర్ వంటి దుస్తులు మానేయటం మంచిది. ఈ కాలంలో అవి ధరిస్తే చర్మం దురదగా ఉంటుంది. కాటన్ చెమటను పీల్చి బయటకు పంపేయటం వల్ల చర్మం దురద లేదా చర్మ వ్యాధులు రావు.

స్పెషల్ ఫ్యాబ్రిక్ కాటన్ : ఇవి ఎండాకాలంలో చెమటను పీల్చుకుని శరీరానికి గాలి తగిలేలా చేస్తాయి. శరీరానికి దుస్తులు సౌకర్యంగా ఉంటాయి.

ఫ్యూర్ కాటన్ : ఇవి ఒంటికి చెమటను పీల్చి, చల్లదనాన్ని అందిస్తాయి. కాటన్ మిక్సర్ వస్త్రాల్లో ఈ సౌకర్యం ఉండదు.

ఈ జాగ్రత్తలు తీసుకొండి ...

- ఎండ బాగా ఎక్కువగా ఉంటే కాటన్ దుస్తులు ధరించటంతోపాటు గొడుగుతో వెళ్లటం మంచిది
- కూలింగ్ గ్లాసెస్ (కళ్లజోడు) వాడాలి
- వదులుగా ఉండే దుస్తుల ఎంపిక మంచిది
- వేసవిలో సన్నగా ఉండే జీన్స్, లెగ్గింగ్స్, టైట్ ప్యాంట్లు అసౌకర్యం కలిగిస్తాయి. చెమట వల్ల చర్మ సంబంధ సమస్యలూ రావొచ్చు.
- మహిళలు ధరించేందుకు వీలుగా అన్ని రకాల వస్త్రాల్లోనూ చేనేతవి లభిస్తున్నాయి. వాటిని ఎంచుకోవడం మేలు. సింథటిక్, పాలిస్టరు వస్త్రాలను పూర్తిగా దూరం పెట్టటం మంచిది.
- మంచినీళ్లు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు అన్నిటి ద్వారా ఒక 30 శాతం వేసవి ఇబ్బందులను తగ్గించుకోవొచ్చు.

నకిలీలతో జాగ్రత్త

ప్రస్తుత పోటీ ప్రపంచంలో నకిలీ దుస్తులు కూడా మార్కెట్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఏది అసలో, ఏది నకిలీయో తెలియని పరిస్థితులు ఉన్నాయి. అలాంటప్పుడు ఏదో ఒకటిలే.. కాటనే కదా అని కొనేస్తే తర్వాత వాటిని ధరించేటప్పుడు ఇబ్బందులు ఉంటాయి. అందువల్ల దుస్తుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవటం మంచిది.

మజ్జిగతో ఎంతో మేలు..

రోజు మొత్తం మీద ఒక గ్లాసు చల్లని మజ్జిగను తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు. వేసవిలో ఎదురయ్యే ఎన్నో సమస్యలకు మజ్జిగ చక్కని పరిష్కారం.



- మజ్జిగలో పొటాషియం, క్యాల్షియం, విటమిన్ బి అధికంగా ఉండి శరీరానికి పోషకాలు లభిస్తాయి.
- మజ్జిగలో ప్రోబయోటిక్ వంటి ఉపయోగకరమైన బ్యాక్టీరియా జీర్ణక్రియను పెంచి, మలబద్ధక సమస్యను తగ్గిస్తుంది.
- రోజూ ఉదయం మజ్జిగ తాగడం వల్ల కడుపులో మంట, అసిడిటి సమస్యలు తగ్గుతాయి.
- మజ్జిగలో కరివేపాకు, జీలకర్ర, మిరియాలపొడి వంటి పదార్థాలను చేర్చి తాగడం వల్ల అనేక ఔషధ గుణాలను పొందవచ్చు.
- పొట్ట ఉబ్బరంగా ఉన్నప్పుడు గ్లాసు మజ్జిగలో అల్లం లేదా జీలకర్ర పొడి కలిపి తాగితే త్వరగా ఉపశమనం కలుగుతుంది.
- డీహైడ్రేషన్‌కి గురైనప్పుడు ఒక గ్లాసు మజ్జిగలో కొన్ని మసాలా దినుసులు, ఉప్పు కలిపి తీసుకుంటే మంచిది.
- మజ్జిగ వల్ల శరీరంలోని కొవ్వు శాతం కంట్రోల్ అయ్యి రక్త ప్రసరణ (బి.పి) తగ్గుతుంది.
- మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ ప్రోటీన్, యాంటీ క్యాన్సర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది.



బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'పుష్ప'

బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌కి దక్కడం తెలిసిందే. ఈ సందర్భంగా అర్జున్ ఇటీవల బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీ వెళ్లారు. తాజాగా ఆ ఫెస్టివల్‌లో అల్లు అర్జున్ నటించిన 'పుష్ప ది రైజ్' చిత్రాన్ని నిర్వాహకులు స్పెషల్ స్క్రీనింగ్ చేశారు. అంతర్జాతీయ స్థాయిలో తమ అభిమాన నటుడికి దక్కిన ఈ గౌరవంతో ఆయన అభిమానులు ఖుషీ అవుతున్నారు.

'గామి' టీజర్ విడుదల



విశ్వక్ సేన్, విద్యాధర్ కాగిత కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'గామి'. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వి సెల్యులాయిడ్ సంస్థ సమర్పిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు. తాజాగా చిత్ర టీజర్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. ఈ చిత్రం మార్చి 8న విడుదల కానుంది.

'అమరన్'గా శివ కార్తికేయన్



కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతోన్న కొత్త ప్రాజెక్టుకు 'అమరన్' టైటిల్ ఫిక్స్ చేశారు. కమల్ హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఆర్ మహేంద్రన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వకీల్ ఖాన్ గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో, రాహుల్ సింగ్, శివ్ అరూర్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ సిరీస్‌లోని ఒక అధ్యాయం ఆధారంగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో శివ కార్తికేయన్‌కి జంటగా సాయి పల్లవి నటిస్తోంది.

మేము కలిసే ఉన్నాం : శుభలేఖ సుధాకర్



తాను, తన భార్య ఎస్‌పి శైలజ కలిసే ఉన్నామని సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్ చెప్పారు. శైలజ ప్రముఖ గాయనిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. సుధాకర్ నటుడిగానే కాకుండా డబ్బింగ్‌తోనూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. తాజాగా యాత్ర -2 సినిమాలో నటించారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో 'సుధాకర్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని చిరంజీవి, 'శైలజతో విడాకులు తీసుకున్న సుధాకర్' వంటి కథనాలు రావటంతో ఆయన స్పందించారు. శైలజ తాను ఎంతో అన్యోన్యంగా ఉంటున్నామని అన్నారు. కావాలనే కొందరు తమపై అసత్య కథనాలు సృష్టిస్తూ మనోవేదనకు గురిచేస్తున్నారని అన్నారు.



దంగల్ నటి కన్నుమూత

బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్ నటించిన 'దంగల్' సినిమాలో బబితకుమారిగా నటించిన బాలనటి సుహానీ భట్నాగర్ (19) కన్నుమూశారు. 'బల్లే ట్రూప్' అనే మరో చిత్రంలో కూడా ఆమె నటించారు. ఇటీవల ఆమెకు ప్రమాదం జరగ్గా కాలు విరిగింది. చికిత్స తీసుకునే సమయంలో ఆమె ఉపయోగించిన మెడిసిన్ వల్ల సైడ్ ఎఫెక్ట్ వచ్చాయని, ఈ క్రమంలోనే ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా సమాచారం. సుహానీ భట్నాగర్ మృతికి పలువురు నటీనటులు తీవ్ర సంతాపం తెలిపారు.

'శ్రీరంగ నీతులు' ఫస్ట్ సింగిల్ 'వినరా వినరా...'



సుహాస్, కార్తీక్‌రత్నం, రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. ఈ సినిమాకు ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేశారు. తాజాగా ఫస్ట్ సింగిల్ 'వినరా వినరా చెబుతా వినరా ఈ కాలం శ్రీరంగ నీతులు' అనే పాటను చిత్రబృందం విడుదలచేసింది. శ్రీమణి సాహిత్యం అందించిన ఈ పాటకు అజయ్ అరసాడ సంగీతాన్ని అందించారు.

పట్టు బిగిస్తున్న టీమిండియా

- జైస్వాల్ సెంచరీ
- ఇంగ్లండ్ 319ఆలౌట్
- 322పరుగుల ఆధిక్యతలో భారత్



సిరాజ్ (4 వికెట్లు)



జైస్వాల్ (104)


రాజ్‌కోట్: మూడో టెస్టులో టీమిండియా పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 319పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో మూడోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. దీంతో భారతజట్టుకు ఇప్పటికే 322పరుగుల ఆధిక్యత లభించింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(104; 133 బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సర్లు) సెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్(65 బ్యాటింగ్) అర్ధ సెంచరీలతో రాణించారు. వైజాగ్ టెస్టులో డబుల్ సెంచరీతో చెలరేగిన యశస్వీ.. రాజ్‌కోట్‌లోనూ వీరంగం సృష్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో సిక్సర్లతో విరుచుకు పడిన యంగ్‌స్టర్ ఈ సిరీస్‌లో రెండో సెంచరీ కొట్టాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో బౌండరీతో శతకం పూర్తి చేసుకున్నాడు. 122 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో సుదీర్ఘ ఫార్మాట్‌లో మూడో శతకం ఖతాలో వేసుకున్నాడు. రోహిత్ శర్మ(30) ఔటయ్యాక కొంతసేపు నిదానంగా ఆడిన యశస్వీ ఆ తర్వాత వేగంగా ఆడాడు. అండర్సన్ బౌలింగ్‌లో వరుసగా 6, 4, 4 బాదిన యశస్వీ.. ఆతర్వాత హర్ట్లేను ఉతికారేస్తూ రెండు సిక్సర్లు కొట్టాడు. దాంతో, స్కోర్ బోర్డు ఒక్కసారిగా పరుగులు పెట్టింది. ఆట కాసేపట్లో ముగుస్తుందనగా యశస్వీ రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత వచ్చిన రజత్ పాటిదార్(0) డకౌట్ కాగా.. నైట్ వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(3 నాటౌట్) జాగ్రత్తగా వికెట్ కాపాడుకున్నాడు. ఓవర్‌నైట్ స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 207పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌ను హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. కుల్దీప్, జడేజా కూడా స్పిన్‌లో చెలరేగడంతో ఇంగ్లండ్ 319 పరుగులకే ఆలౌటయ్యింది. ఓపెనర్ బెన్ డకెట్(153) ఔటయ్యాక.. కెప్టెన్ బెన్ స్టోక్స్(41) ఫర్వాలేదనిపించాడు. లంచ్ తర్వాత పేసర్ సిరాజ్, జడేజా విజృంభించడంతో 20 పరుగుల వ్యవధిలో ఇంగ్లండ్ నాలుగు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌కు నాలుగు, జడేజా, కుల్దీప్‌కు రెండేసి, అశ్విన్, బుమ్రాకు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా తొలి ఇన్నింగ్స్: 445ఆలౌట్

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 319ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (రిటైర్డ్ హర్ట్) 104, రోహిత్ శర్మ (ఎల్‌బి)రూట్ 19, శుభ్‌మన్ (బ్యాటింగ్) 68, రజత్ పటీధర్ (సి)రెహాన్ అహ్మద్ (బి)హార్ట్లీ 0, కుల్దీప్ (బ్యాటింగ్) 3, అదనం 5. (51ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 196పరుగులు. వికెట్ల పతనం: 1/30, 2/191 బౌలింగ్: ఆండర్సన్ 6-1-32-0, రూట్ 14-2-48-1, హార్ట్లీ 15-2-42-1, మార్క్ వుడ్ 8-0-38-0, రెహాన్ అహ్మద్ 8-0-31-0



అన్మోల్



అస్మిత

అన్మోల్, అస్మిత సంచలనం

జపాన్‌పై 3-2తో గెలుపు ● ఫైనల్లో థాయ్‌లాండ్‌తో ఢీ

కౌలాలంపూర్: మలేషియాలో జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళా షట్లర్లు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. క్వార్టర్ ఫైనల్లో హాంకాంగ్‌ను చిత్తు చేసిన షట్లర్లు సెమీఫైనల్లోనూ అదే ప్రదర్శనను కొనసాగించారు. దాంతో తొలిసారి ఈ టోర్నీలో భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టి చరిత్ర సృష్టించారు. శనివారం జరిగిన సెమీస్ తొలి సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పివి సింధు 13-21, 20-22తో అయా ఒహోరి(జపాన్) చేతిలో వరుససెట్లలో ఓడింది. ఆ తర్వాత మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రీసా జోలీ 21-17, 16-21, 22-20తో 73నిమిషాల్లో 6వ ర్యాంకర్ మత్సుయామా-చిహారి షిడాలను చిత్తుచేయడంతో స్కోర్ 1-1తో సమమైంది. ఆ తర్వాత సింగిల్స్‌లో అస్మిత ఛాలిహా పెను సంచలనం నమోదు చేసింది. మాజీ ప్రపంచ ఛాంపియన్, 20వ ర్యాంకర్ నజోమి ఒకుహారాపై 21-17, 21-14తో నెగ్గడంతో భారత్ 2-1 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో మహిళల రెండో డబుల్స్‌లో తానీషా క్రాస్టో గాయపడడంతో అశ్విని పొన్నప్పతో జతకట్టిన సింధు ఆ మ్యాచ్‌ను 14-21, 13-2తో కేవలం 43నిమిషాల్లోనే చేజార్చుకున్నారు. దీంతో స్కోర్ 2-2తో సమమైంది. చివరి సింగిల్స్‌లో యువ షట్లర్ 17ఏళ్ల అన్మోల్ కర్బ్ పెను సంచలనాన్ని నమోదు చేసింది. ఏకంగా 29వ ర్యాంకర్ నట్సుకి నిడైర్‌ను 21-18, 21-18తో కేవలం 52నివిషాల్లో చిత్తుచేసి భారత్‌ను తొలిసారి ఫైనల్లోకి చేర్చింది. దాంతో, ఈసారి కనీసం రజత పతకం ఖాయం కానుంది. ఆదివారం జరిగే ఫైనల్లో థాయ్‌లాండ్‌తో తలపడనుంది. ఈ టోర్నీలో భారత పురుషుల జట్టు 2016, 2020లలో కాంస్య పతకాలను మాత్రమే చేజిక్కించుకుంది.

జ్యోతి యర్రాజి జాతీయ రికార్డు



టెహ్రాన్: ఇక్కడ జరుగుతున్న ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజి 60మీ. హర్డిల్స్‌లో జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. శనివారం జరిగిన మహిళల 60మీ. హర్డిల్స్ ఫైనల్లో యర్రాజి 8.12సెకన్లలో గమ్యానికి చేరింది. ఇంతకుముందు ఈ రికార్డు 8.22సెకన్లుగా జ్యోతి పేరుమీదే ఉంది. ఈ పోటీల్లో జ్యోతికి స్వర్ణం దక్కగా.. అసుక తెరడా(జపాన్-8.21సెకన్లు), లూ-లి-యు(హాంకాంగ్) 8.26సెకన్లు రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు.

కేరళ 258/3

విశాఖపట్నం: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 272పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 260పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్రప్రదేశ్ జట్టు మరో 12 పరుగులు జతచేసి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 81ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 258పరుగులు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68